ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
శనివారం 24, జనవరి 2026 16 పేజీలు



## అవినీతిని వెలికి తీయడంలో వార్త పత్రిక అగ్రగామి

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్

వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన సీనియర్ ఐపీఎస్ అధికారి

2వ పేజీలో...



2వ పేజీలో...




# ఎట్టకేలకు ఆ ప్రభుత్వ భూమి కబ్జా పాలయ్యింది

ఇది ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టారు

దొంగ పట్టా జారీ చేసి కబ్జా చేయించారు

హైకోర్టు ఆదేశాలు అంటూ.. 5 1/2 ఎకరాలు అప్పనంగా అప్పగించారు

ప్రభుత్వ భూమి పై రెవెన్యూ చర్యలు ఏమయ్యాయి

ఒక్క బోర్డు తో ఎంత దోచారు...

పినపాక నియోజకవర్గ ప్రతినిధి, ప్రభాతవార్త, జనవరి,23

ఎంత మంది మొత్తుకున్నా.. ఎన్ని ఆరోపణలు వచ్చినా... తాము చేయాలనుకున్న అవినీతి వారు చేసేశారు... ఐదున్నర ఎకరాల ప్రభుత్వ భూమి ఎట్టకేలకు పరాయి పాలయ్యింది. లక్షల రూపాయల ప్రజాధనం ఉపయోగించి కంచె వేసి కాపాడిన భూమిని.. అధికారులు కబ్జాదారులకు సహకరించి అప్పగించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,మణుగూరు మండలం లో చోటు చేసుకున్న ఈ భారీ భూ కుంభకోణం లో అధికారులే పాత్రధారులు, సూత్రధారులు గా వ్యవహరించడం విశేషం.

మండల పరిధిలోని సమితిసింగారం రెవిన్యూ గ్రామంలో సర్వే నంబర్ 314 లో ఐదున్నర ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రభుత్వ అవసరాలకు గుర్తించిన రెవిన్యూ యంత్రాంగం అందుకు సంభందించి పక్క మ్యాపు తో భూమి పంచనామా నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చేశారు. రెవిన్యూ శాఖలో ఉన్న లొసుగులు

2వ పేజీలో...



# అయోధ్యకు ధీటుగా.. భద్రాద్రి రామాలయం!

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాద్రి రామాలయం అభివృద్ధి పనులు ఇకపై శరవేగంతో సాగనున్నాయి. అయోధ్య శ్రీరామాలయానికి ఏమాత్రం తీసిపోకుండా భద్రాచల రామాలయాన్ని ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ ప్రాజెక్టును పర్యవేక్షిస్తుండటంతో అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో కదలికలోకి వచ్చింది.

శరవేగంతో దూసుకుపోనున్న అభివృద్ధి పనులు

150 కోట్ల నిధులతో శ్రీరామ నవమి నాడు సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన

భద్రాచలం పై సీఎం ప్రత్యేక దృష్టి అభివృద్ధి పనులపై ప్రత్యేక ప్రణాళిక తయారు చేస్తున్న ప్రభుత్వ యంత్రాంగం

గోదావరి పుష్కరాలు లోగా పనులు పూర్తి

మూడు దశల్లో భద్రాద్రి అభివృద్ధి ప్రణాళిక

### శ్రీరామ నవమి నాడు శంకుస్థాపన

వచ్చే శ్రీరామ నవమి పర్వదినాన రూ.150 కోట్ల వ్యయంతో చేపట్టే మొదటి దశ విస్తరణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.




2వ పేజీలో...

# ఖమ్మం ఏఎంసీలో.. సిండికేట్ దందా

ఒక్కరోజు వ్యవధిలోని క్వింటాల్ రూ ..1000 తగ్గుదల

ఒక్కరిద్దరి రైతులకు జెండా పాట ధర

అమాంతంగా ధరలు తగ్గించడంతో రైతుల ఆందోళన

మూడు గంటల పాటు నిలిచిపోయిన క్రయ విక్రయాలు

ప్రభాత వార్త ప్రతినిధి, ఖమ్మం : మిర్చి సీజన్ ప్రారంభమైందో లేదో ఖమ్మం నగర వ్యవసాయ మార్కెట్లో మిర్చి ఖరీద్ దార్ల సిండికేట్ దందా ఉదాంతం ఒక్కసారిగా వెలుగులోకి వచ్చింది .సాక్షాత్తు పంటలు తీసుకువచ్చిన రైతులు మిర్చి ట్రేడర్ల వైఖరి నివసిస్తూ మార్కెట్ లో తమ ఆందోళన వ్యక్తం చేయడమే ఇందుకు తార్కాణం ..గడిచిన వారం రోజుల నుంచి ఖమ్మం నగర వ్యవసాయ మార్కెట్ కు జిల్లా రైతులతో పాటు ఇతర జిల్లాల రైతులు మిర్చి పంటను తీసుకురావడం ప్రారంభించారు .మొదటి తీత పంట కావడంతో అటు కోల్డ్ స్టోరేజ్ లోను ,ఇటు ఇళ్లలోను నిల్వ చేసుకునేందుకు వీలు ఉండకపోవడంతో పంటచేల్లో నుంచి పంటను తీసిన వెంటనేమార్కెట్‌కు తీసుకువస్తున్నారు. అందులో భాగంగానే శుక్రవారం జెండా పాట సమయానికి సుమారు 20 వేల మిర్చి బస్తాలు ఆయా జిల్లాల రైతులు తీసుకొని రావడం జరిగింది.

## ఖమ్మం ఏఎంసిలో సిండికేట్ దందా

(మొదటి పేజీ తరువాయి..)

రోజువారిగానే ఉదయం ఏడు గంటల 30 నిమిషాలకు మిర్చి యార్డ్ లో జెండా పాట ప్రారంభమైంది .అనంతరం క్వింటాల్ రూ 20 వేల ఒక వంద గరిష్ట మద్దతు ధర ఖరారు అయింది .గురువారం ఇదే మార్కెట్లో జరిగిన జెండా పాటలో క్వింటా రు 21150 పలికింది .అయితే ఒక్క రోజులోనే క్వింటాకు రూ వెయ్యి ధర తగ్గడంతో అప్పటికే పంటను తీసుకువచ్చిన రైతుల్లో అసంతృప్తి వ్యక్తం అయింది. అనంతరం కొద్దిసేపటికి ఖరీద్ దార్లు మిర్చి పంటను కొనుగోలు చేసేందుకు రైతుల వద్దకు వెళ్లారు. జెండా పాట పోను మిగిలిన రైతుల పంటను క్వింటాల్ ఒక్కరికి 15వేల నుంచి 17వేల వరకు మాత్రమే కొనుగోలు చేస్తుండటంతో ఒక్కసారిగా రైతులలో ఆగ్ర ఆవేశాలు వ్యక్తం అయ్యాయి .కావాలని మిర్చి వ్యాపారులు సీజన్ కు ముందుగా ధర పెంచి తీరా రైతులు పంటను తీసుకువచ్చే సమయానికి ధర తగ్గించుకోనడంపై వ్యాపారుల తీరును నిరసిస్తూ ఆందోళనకు దిగారు. ప్రస్తుత మిర్చి యార్డ్ ప్రధాన గేటు వద్ద వందలాది మంది రైతులు చేరుకొని గేటు ముందు బైఠాయించి మార్కెట్ వ్యాపారులు ,అధికారుల పేర్లు చెప్తూ వారి తీరును నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. మరికొందరు రైతులు మార్కెట్ కార్యాలయం ముందు చేరుకున్నారు.విషయం తెలుసుకున్న ఖమ్మం మార్కెట్ చైర్మన్ హనుమంతరావు ,వైస్ చైర్మన్ తల్లాడ రమేష్ ,మార్కెట్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్ ,పోలీసుల సాయంతో రైతుల దగ్గరికి వెళ్లి చర్చలు జరిపే ప్రయత్నం చేశారు .దీనితో రైతులు ససేమిరా అనడంతో కొనుగోలు ప్రక్రియకు తీవ్ర విఘాతం కలిగింది .ప్రతి రైతుకు పంటకు అనుగుణంగా ధర కల్పిస్తామని రైతులు తమలాట్ల వద్దనే ఉండాలని మైకుల ద్వారా అనౌన్స్మెంట్ చేయించిన మార్కెట్ చైర్మన్ కొద్దిసేపటికి ప్రారంభించారు .అయితే తిరిగి మళ్లీ వ్యాపారులు అదే ధరలు కొనుగోలు చేయడంతో మరోసారి రైతులు ఆందోళనకు దిగారు .అప్పటికే పంటను కొనుగోలు చేసిన వ్యాపారులు తమ పంటను మార్కెట్ నుంచి తీసుకపోయే ప్రయత్నం చేయడంతో ఆ వాహనాలను రైతులు అడ్డుకున్నారు .పరిస్థితి విషమించే ప్రయత్నం కావడంతో భారీగా పోలీసులు మార్కెట్ కు చేరుకొని చక్కదిద్ద ప్రయత్నం చేశారు .పేజీల పేరుతో వ్యాపారులు ఇబ్బందులు పెడుతున్నారని చైర్మన్ దృష్టికి రైతులు తీసుకురావడంతో పేచిలుపెట్టే వ్యాపారుల పై చర్యలు తీసుకుంటామని రైతులు సహకరించాలని పదేపదే మార్కెట్ చైర్మన్ వైస్ చైర్మన్ సెక్రటరీ రైతులకు విజ్ఞప్తి చేశారు .అప్పటికే మధ్యాహ్నం వేళా కావడంతో రైతుల కొంత సంయమనం పాటించడంతో తిరిగి కొనుగోలుకు ప్రక్రియ ప్రారంభమైంది .కాంటాల ప్రక్రియ ఆలస్యం కావడంతో సాయంత్రం వరకు మిర్చి యాడ్ లో క్రయవిక్రయాల ప్రక్రియ కొనసాగింది.

### మిర్చి ధర పెంచడంలోనే కుట్రలు

ప్రతి సంవత్సరం పంట సీజన్ ఆరంభంలో మిర్చి ధరలు పెంచడం అనంతరం ధరలు తగ్గించడం ఖమ్మం మార్కెట్ ఖరిదార్లకు పరిపాటిగా మారింది .ఈ సంవత్సరం సైతం సదర్ వ్యాపారులు అదే పాచిక పన్నినట్లు మార్కెట్ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతుంది .మిర్చి ధరలు పెంచడం ద్వారా రైతులు తక్షణం మార్కెట్ కు పంటకు తీసుకొస్తారని దీంతో తమ అడిగిన ధరకు ఇచ్చి తీరుతారని ధీమాతోనే వ్యాపారులు ఇలాంటి వైఖరి ప్రదర్శిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి .జెండా పాట రికార్డు స్థాయిలో పెంచడం మిగిలిన రైతులకు పొంతలు లేని ధరలు కల్పించడం తోనే రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుంది .దీనికి తోడు ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ఉన్న కోల్డ్ స్టోరేజీలలో మెజారిటీ శాతం మిర్చి ఖరీదారుల పంట నిల్వ ఉంది .భారీగా ధరలు పెంచడం ద్వారా తాము నిల్వ పెట్టుకున్న పంటకు సైతం రెక్కలు వస్తాయని తద్వారా సొమ్ము చేసుకోవచ్చని కొందరు వ్యాపారులు ఇలాంటి ఎత్తుగడ వేసి ఉంటారని మార్కెట్ వర్గాల్లో చర్చ జరుగుతుంది .అందులో భాగంగానే ఏ వ్యాపారి, ఏ అధికారి ,ఏ రైతు ఊహించని విధంగా పంట భారీగా లేని సమయంలో గురువారం రికార్డ్ స్థాయి ధర పెట్టారని ఇది రాష్ట్రవ్యాప్తంగా కొందరు ఖరీదార్లు సృష్టించిన కృత్రిమ మద్దతు ధరగా వార్తలు వినపడుతున్నాయి .ఇప్పటికైనా మార్కెట్ కు పంటలు తీసుకువచ్చిన రైతుల పంటను ఇష్టంగా పరిశీలించి అందుకు అనుగుణంగా ధర నిర్ణయించి మిగిలిన రైతులకు సైతం ఇంచుమించు అదే ధర పొందే విధంగా అధికారులు చూడాల్సి న బాధ్యత ఉంది.

## అయోధ్యకు దీటుగా భద్రాద్రి రామాలయం!

### మూడు దశల్లో విస్తరణ పనులు

భద్రాద్రి రామాలయ అభివృద్ధిని మూడు దశలుగా చేపట్టనున్నారు. ఆలయ విస్తరణ, భక్తుల సౌకర్యాలు, పరిసర ప్రాంతాల అభివృద్ధి వంటి అంశాలను ఒక సమగ్ర ప్రణాళికతో అమలు చేయనున్నారు.

### గోదావరి పుష్కరాలకు ముందే పూర్తి లక్ష్యం

వచ్చే ఏడాది జులైలో జరగనున్న గోదావరి పుష్కరాల నాటికి అన్ని అభివృద్ధి పనులను పూర్తిచేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. పుష్కరాలకు లక్షలాది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు.

### సీఎం ప్రత్యేక దృష్టి

భద్రాచల రామాలయ అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా దృష్టి సారించడం ఈ ప్రాజెక్టుకు మరింత బలాన్నిచ్చింది. తరచూ సమీక్షలు నిర్వహిస్తూ, నిధులు, అనుమతుల్లో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

### ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా భద్రాచలం

అభివృద్ధి పనులు పూర్తయితే భద్రాచలం దేశంలోనే కాదు.. ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అవతరించనుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఆలయ పరిసరాల్లో సౌందర్యీకరణ, పార్కింగ్, క్యూలైన్లు, వసతి సౌకర్యాలు విస్తృతంగా ఏర్పాటు చేయనున్నారు.భద్రాద్రి రామాలయ అభివృద్ధి వార్తలతో భక్తుల్లో అపూర్వ ఆనందం వ్యక్తమవుతోంది. సోషల్ మీడియాలోనూ “భద్రాచలం మరో అయోధ్య అవుతుంది” అంటూ భక్తులు నుండి అభినందనలు వెల్లువెత్తితున్నాయి

## అవినీతిని వెలికి తీయడంలో వార్త పత్రిక అగ్రగామి

ఖమ్మం క్రైం, ప్రభాతవార్త

ప్రస్తుత సమాజంలో అనేక వ్యవస్థలలో వెళ్లునుకొని ఉన్న అవినీతిని, అక్రమాలను ఎండగట్టడంలో, వెలికితీయడంలో వార్తా దినపత్రిక అగ్రగా మిగా ఉందని ఈ పత్రికలో అనుభవం ఉన్న జర్నలిస్టులు నిబద్ధతతో పని చేస్తున్నారని వారందరికీ ప్రత్యేక అభినందనలు అని హైడ్రా కమిషనర్ సీనియర్ ఐపీఎస్ అధికారి ఏవి రంగనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాదు నగరంలోని హైడ్రా కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన వార్త జాతీయ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెం డర్ను కమిషనర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలు విషయా లను వార్త సిబ్బందితో పంచుకున్నారు. తాను ఖమ్మంలో పనిచేసిన సమ యంలో అనేక విషయాలను జర్నలిస్టులతో పంచుకున్నారని తెలిపారు. కొన్ని సందర్భాలలో సమాజంలో జరుగుతున్న అక్రమాలను తన దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టులు ముందు వరుసలో ఉన్నారని తెలిపారు. ఖమ్మం జర్నలిస్టులు చైతన్యవంతంగా ఆలోచిస్తారని ప్రగతిశీల భావాలు కలిగిన వారు ఎక్కువ సంఖ్యలో ఉండటం వలన సమాజానికి మేలు జరు గుతుందన్నారు. స్వార్థపూరితమైన ఆలోచనలకు జర్నలిస్టులు దూరంగా ఉండాలని సూచించారు. అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటే వారి సమ స్యలు ఏమిటో జర్నలిస్టులకే ముందు తెలుస్తుందని వాటిని వెలికితీ యడంలో, అక్రమార్కుల భరతం పట్టడంలో అధికారులకు తోడ్పాటును అందించిన వారు అవుతారని రంగనాథ్ పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న అన్ని విషయాల పట్ల జర్నలిస్టుల అవగాహన పెంచుకోవాలని సూచించారు. సమాజ హితం కోరే జర్నలిస్టులకు అన్ని వర్గాల మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్త దినపత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఇంచార్జ్ శ్రీనివాస్ శీలం ఖమ్మం జిల్లా సీనియర్ జర్నలిస్ట్ లు నల్లి శ్యాం ప్రసాద్ తీగల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు ఆ ప్రభుత్వ భూమి కబ్జా పాలయ్యింది

(మొదటి పేజీ తరువాయి..)

ఈ కాగితాలను చిత్తు కాగితాల కంటే హీనంగా చేసి బినామీ పట్టాకు దారులు వేశాయి. ఎవరివో సర్వే నంబర్లు...వేరెవరికోకట్టబెట్టి కబ్జాకు ప్రణాళిక చేసిన అధికారులు తాము నిర్ధారించిన నివేదికకు తామే విలువ కట్టుకొని తమ వలువలు వీడి అప్పనంగా ఐదున్నర ఎకరాల భూమి 4 ఎకరాల పట్టా నంబర్లు చూపించి కబ్జా దారుల పాల్జేశారు. లక్షలు చేతు లు మారిన ఈ భూ కబ్జాలో హైకోర్టు ను తప్పు దారి పట్టించే నివేదికలు ఇచ్చిన ఓ అధికారి భారీ గా ముడుపుల అందుకున్నట్లు ఆరోపణలు వినిపి స్తున్నాయి. రూ 1.50 లక్షల ఖర్చు చూపించి కంచె వేసిన అధికారి బోర్డు పెట్టినప్పుడు చేసిన హడావుడి అంతాఇంతా కాదని స్థానికులు ఆశ్చర్యపోతున్నారు.ప్రభుత్వ ఆక్రమణ కు గురౌతుంది అని...తాను తప్ప ప్రభుత్వ భూమి కాపాడే నాథుడే లేడని అక్రమంగా భూమిలోకి ప్రవేశించారంటూ కంది చల్లేందుకు వచ్చిన ట్రాక్టర్ ను అడ్డుకున్న అధికారి ఆరోజు తోనే తన అధికారాన్ని అమ్మేసుకుని చల్లగా పక్కకు తప్పుకున్నట్లు సమాచారం.కంది మొలిచింది ప్రభుత్వ భూమి అన్న బోర్డు తొలిగింది. కంది ఎదిగింది, పూసింది, కాసింది..నేడు కబ్జా దారులు కోత కూడా కొస్తున్నారు అయిన రెవిన్యూ శాఖ కళ్ళున్న కబోధిలా చోద్యం చూస్తోంది తప్ప భూమి కాపాడేందుకు ఇప్పటి వరకు కబ్జాదారుల కు ఒక్క నోటీసు కూడా జారీ చేయటానికి సాహసించడం లేదు.ముత్యాలమ్మ నగర్ పంచాయితీ వేదిక గా జరుగుతున్న ఈ కబ్జా భాగోతం గురించి ఎప్పుడు ప్రశ్నించినా అధికారుల వద్ద నుంచి వస్తున్న సమాధానం హాస్యాస్పదంగా ఉండటం విశేషం. భూమి మాది అని కోర్టు కు వెళ్లిన వ్యక్తులకు జారీ చేసిన పట్టా సరైనది కాదని చెపుతూనే అసలు పట్టాదారులను ఏడాది కాలంగా మభ్య పెడుతూ వస్తున్న రెవిన్యూ అధికారులు తమ నంబర్ల తో కబ్జా జరిగిన భూమి గురించి చేస్తున్న పోరాటానికి ఇప్పటి వరకు సరైన సమాధానం ఇవ్వలేదు సరికదా...జరుగుతున్న మోసాన్ని కనీసం అడ్డుకునే ప్రయత్నం చేయటం లేదు. సర్వే నంబర్ 314/140,314/141 లలో ఉన్న విస్తీర్ణం 4 ఎకరాల 6 గుంటలు కాగ ఈ రెండు నంబర్లు అడ్డుపెట్టుకొని ఐదున్నర ఎకరాల కబ్జా జరిగితే అధికారులు ఎందుకు పట్టించుకోవటం లేదు అన్నది ఎవరికి అంతు పట్టడం లేదు.ఏది ఏమయినా పిల్లి గుడ్డిది అని నమ్మితే ఎలుక ఎదో చూపించింది అన్న రీతిన రెవిన్యూ గుడ్డితనం కబ్జా దారులకు కొత్త దారులు చూపించినట్లయ్యి దర్జాగా ఐదున్నర ఎకరాల ప్రభుత్వ భూమి రియల్ అమ్మకాలకు బలైపోతుంది. ప్రజల్ని ,ప్రభుత్వాన్ని నమ్మిస్తూ బోర్డులు పెట్టి సాక్షాత్తు రెవిన్యూ శాఖే కబ్జా కు పాల్పడుతున్నట్లు గా సాగుతున్న దర్జా కబ్జా లపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి.

# రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకరించాలి

**ఖమ్మం 53వ డివిజన్ లో సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

ప్రభాత వార్త ప్రతినిది, ఖమ్మం

నగరంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు ప్రజలు సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. మంత్రి శుక్రవారం ఖమ్మం 53వ డివిజన్ లో 3 కోట్ల 98 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 33 మంది దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూరాబోయే తరాలకు ఉపయోగపడే విధంగా నగరంలో రహదారుల విస్తరణ పనులు ప్రజలు ఒప్పుకుంటే చేపడతామని అన్నారు. ప్రస్తుతం చేస్తున్న అభివృద్ధి పనులు పది కాలాల పాటు ప్రజలకు ఉపయోగపడేలా నాణ్యతతో నిర్మించాలని అన్నారు. నగరంలో ప్రజలు ప్లాస్టిక్ వాడటం తగ్గించాలని అన్నారు. మురికి కాల్వలో చెత్త వేయడం ద్వారా నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారి దోమలు పెరిగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. నగరం పరిశుభ్రంగా ఉంటే మన ఆరోగ్యాలు బాగుంటాయని, మన సంపద పెరుగుతుందని అన్నారు.దేశ రాజధాని ఢిల్లీలో నేడు గాలి సరిగాలేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఆ పరిస్థితి మనకు రావద్దని మంత్రి తెలిపారు. ఖమ్మం జిల్లాకు అవసరమైన విద్య, వైద్యం, జాతీయ రహదారులు, నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించిన అభివృద్ధి పనులను తమ ప్రభుత్వం పూర్తి చేస్తుందని మంత్రి అన్నారు. నగరంలోని డివిజన్ లలో ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పన పనులు నిర్మించడంతో పాటు వాటిని సరిగ్గా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం అవసరమైన కార్యక్రమాలను జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేయాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఖమ్మం మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ.. 2 కోట్ల 43 లక్షలతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ను నేడు ఉదయం మంత్రివర్యులు ప్రారంభించారని, దీని వల్ల 7 డివిజన్ల వరకు ప్రజలకు వైద్య సేవలు అందుతాయని అన్నారు. మనం చేస్తున్న అభివృద్ధి పనులకు విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. రోడ్డు విస్తరణ, లింక్ రోడ్ల నిర్మాణ పనులపై మంత్రివర్యులు ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. గాంధీ చౌక్ వద్ద మరో హెల్త్ సెంటర్ నిర్మాణం పూర్తి చేశామని, దీనిని త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ గా ఖమ్మం నగరం అభివృద్ధి చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. 155 కోట్లతో మార్కెట్ యార్డు అభివృద్ధి చేస్తున్నామని,



నగరంలో తీగల వంతెన, ఖమ్మం ఖిల్లాకు రోప్ వే నిర్మాణం వంటి పనులు చేపట్టినట్లు తెలిపారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరానికి అవసరమైన అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ మంత్రివర్యులు మంజూరు చేస్తున్నారని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ నుంచి అధికారులు విశేష కృషితో అభివృద్ధి పనులను ప్రణాళికా ప్రకారంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ విజేత, ఆర్డీఓ నరసింహా రావు, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిఆర్ఎస్ ఎన్నికల సన్నాహక సమావేశం

*అశ్వారావుపేట రూరల్, జనవరి 23 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నేడు బిఆర్ఎస్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు టౌన్ అద్యక్షులు సత్యవరపు సంపూర్ణ తెలిపారు. స్థానిక సత్యసాయి కల్యాణ మండపంలో జరుగు సమావేశానికి జిల్లా బిఆరఎస్ అద్యక్షులు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు హాజరౌతున్నట్లు తెలిపారు. కావున బిఆరఎస్ నాయకులు, వార్డు కౌన్సిలర్గా పోటీ చేసే అభ్యర్థులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

## తహశీల్దార్‌ను సన్మానించిన నూతన సర్పంచ్‌లు

*తల్లాడ, జనవరి 23, ప్రభాతవార్త*

తల్లాడ తహశీల్దార్ టి.కరుణాకర్‌రెడ్డిను ఇటీవల గెలిచిన సర్పంచ్‌లు పలువురు సన్మానించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయానికి



వచ్చిన సర్పంచ్‌లు ఎనికా కృష్ణవేణి, పోట్రు స్వప్న, దీవెల వెంకటేశ్వరరావు, తోట రామారావు, ఉప సర్పంచ్‌లు, మండల కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి కిషోర్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న సమస్యలను తహశీల్దార్‌కు వివరించారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యలు తన పరిధిలో ఉంటే పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోట్రు శరత్‌బాబు, సర్పంచ్‌లు అమర్లపూడి శ్రీను, నునావత్ వెంకటేశ్వర్లు, రుద్రాక్ష రామకృష్ణాచారి తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ల పంపిణి

*తల్లాడ, జనవరి 23, ప్రభాతవార్త*



రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా పోలీస్ సిబ్బందికి వైరా ఏసిపి వసుంధరా యాదవ్ హెల్మెట్లు పంపిణీ చేశారు. ముందుగా పోలీస్‌లు హెల్మెట్లు ధరించి వాహనాలపై ప్రయాణించినప్పుడే ప్రజల్లో గుర్తింపు లభిస్తుందని, ప్రతి ఒక్కరు హెల్మెట్లు ధరించాలని కోరారు.

## కెప్టెన్ బంజర అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం

**ఐసిడిఎస్ సేవలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి**

**సర్పంచ్ అరెం అచ్చమ్మ**

*క్మామేపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర2 అంగన్వాడీ కేంద్రంలో వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.సిగ్గం రత్నరాజు స్వర్ణలత కుమార్తె తేజశ్రీ కి అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అట్టి కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ అరెం,ఐసిడిఎస్ సూపర్వైజర్ పారుపల్లి లక్షి ్మసాంప్రదాయబద్ధంగా ప్రారంభించారు. ఐసిడిఎస్ సేవలను వివరించారు.లబ్ధి దారులు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జక్కంపూడి కృష్ణారావు, రఫీ, అంగన్వాడీ టీచర్ మీరంబి, పిల్లలువారి తల్లిదండ్రులు,గ్రామస్తులు పాల్గొన్నా రు.





## మరోసారి గంజాయిపై ఉక్కుపాదం...

**67 లక్షల విలువైన 132.5 కేజీల గంజాయి పట్టివేత...**

**సంయుక్తంగా అడ్డుకున్న సీసీఎస్, టూ టౌన్ పోలీసులు వివరాలు**

**వెల్లడించిన కొత్తగూడెం డీఎస్పీ**

*కొత్తగూడెం క్రైమ్, జనవరి 23 ప్రభాతవార్త:*

గుట్టుచప్పుడు కాకుండా అక్రమంగా తరలిస్తున్న సుమారు 67 లక్షల విలువ గల నిషేధిత గంజాయిని కొత్తగూడెం 2 టౌన్ పోలీసులు, సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా పట్టుకున్నారు. శుక్రవారం కొత్తగూడెం 2 టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ మాట్లాడుతూ... గురువారం మధ్యాహ్నం విశ్వసనీయ సమాచారం మేరకు సీసీఎస్ పోలీసులు, కొత్తగూడెం టూటౌన్




ఎస్ఐ మనీషా తన సిబ్బందితో కలిసి ఎస్పీబీ నగర్ లో వాహన తనిఖీలు చేపట్టారు. ఒడిస్సా రాష్ట్రం నుండి తమిళనాడు రాష్ట్రానికి చెందిన వ్యక్తులు ఐచర్ వాహనంలో గంజాయితో వస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సీసీఎస్ పోలీసులు, ఎస్ఐ మనీషా వాహన తనిఖీలు చేస్తుండగా సుమారు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో టీఎన్ 99 జే 7130 అను నంబరు గల ఐచర్ వాహనం తమిళనాడు కు చెందిన గల దానిని ఆపి తనిఖీ చేయగా అందులో 132.5 కేజీల నిషేదిత గంజాయిని గుర్తించడం జరిగింది. అట్టి వాహనంలో ఉన్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని వారిని విచారించారు. పట్టుబడిన ఇద్దరు నిందితులల్లో తమిళనాడుకు చెందిన కొమురాజు, రాజగోపాల్ ఉన్నారు. అదే విదంగా వీరికి సహకరిస్తున్న తమిళనాడుకు చెందిన మారిముత్తు, ఒరిస్సా కు చెందిన దేవా !! దేవారెడ్డి, దారా బాబు పరారీలో ఉన్నారు. ఇరువురు నిందితుల వద్ద నుండి 66,25,000 రూపాయల విలువ గల నిషేధిత గంజాయిని, ఒక సెలఫోను, 3000 రూపాయల నగదు, ఐచర్ వాహనం ను ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. పట్టుబడిన ఇరువురు నిందితులను ఈ రోజు జ్యూడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టునకు తరలించడం జరుగుతుంది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గారి ఆదేశాల మేరకు ప్రభుత్వ నిషేదిత గంజాయి అక్రమ రవాణా చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇట్టి వాహన తనిఖీలలో చాకచక్యంగా ప్రభుత్వ నిషేధిత గంజాయి రవాణాను అడ్డుకున్న సీసీఎస్ సీఐ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు మరియు కొత్తగూడెం 2 టౌన్ సీఐ ప్రతాప్, ఎస్సై మనీషా, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## 42 కేజీల గంజాయి పట్టివేత వివరాలు వెల్లడించిన డిఎస్పీ సతీష్ కుమార్

*పాల్వంచ క్రైమ్, జనవరి 23 ప్రభాతవార్త:*

విశ్వసనీయమైన సమాచారం మేరకు గురువారం సాయంత్రం 06:30 గంటల సమయం లో పాల్వంచ బస్టాండ్ లో చేతి లో బ్యాగులు పట్టుకుని ఉన్నఐదుగురు అనుమానితులను సోదా చేయగా వారి వద్ద సుమారు 42 కేజీల గంజాయి దొరికింది. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ వివరాలు వెల్లడించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా వారందరూ చెన్నై నుండి భద్రాచలంకి వచ్చి ఇక్కడ శ్రీను అనే వ్యక్తి నుండి గంజాయి కొనుక్కుని వెళ్తూ మద్యలో పాల్వంచలో దిగి, జంగారెడ్డిగూడెం వెళ్ళే బస్ కోసం వేచి చూస్తుండగా పాల్వంచ పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగింది. వీరందరూ భద్రాచలం లో తక్కువ ధర కి గంజాయి కొనుక్కుని వెళ్లి, చెన్నై లోని నరేందర్ అయ్యప్పన్ అనే వ్యక్తికీ ఎక్కువ ధరకి అమ్ముతుంటారు. వీరి వద్ద నుండి గంజాయి, 5 సెల్ ఫోన్లు స్వాధీన పరుచుకోవడం జరిగింది. తమిళనాడుకు చెందిన ఝాన్సీ అయ్యప్పన్, ధనలక్షి ్మ సురేష్ , వనిత గణేష్, వలియమ్మ శన్ముగంమ్, శ్రీనివాసన్ మనికండన్ లు పట్టుబడిన వారిలో ఉన్నారు. తమిళనాడుకు చెందిన నరేందర్, విజయవాడకు చెందిన శ్రీను పరారీలో ఉన్నట్లు తెలిపారు.







## బంగారం చోరీ కేసులో ముగ్గురు మహిళలు అరెస్ట్..

### రిమాండ్ కు తరలింపు

*మధిర జనవరి 23 ప్రభాతవా*

బంగారు షాప్ లో చోరీకి పాల్పడిన ముగ్గురు మహిళలను చాకచక్యంగా అదుపులోకి తీసుకొని మధిర పట్టణ పోలీసులు శుక్రవారం రిమాండ్ కు తరలించారు. ఇందుకు సంబంధించి సీఐ దోమల రమేష్ వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం మధ్యాహ్నం సమయంలో



అంబేద్కర్ సెంటర్లో ఉన్న వెంకటరమణ జ్యూవెల్లర్ షాపులో ముగ్గురు ఆడవారు వచ్చి చెవికి జుంకాలు చూపించమని అడిగారు. సదరు జువెలర్స్ యజమానిని మాటల్లో పెట్టి రెండు చెవి జుంకాలు మోసపూరితంగా దొంగతనం చేసినారు. చోరీ చేసిన ముగ్గురు మహిళలు వాటిని అమ్మేందుకు శుక్రవారం మధిర కు వచ్చారు. పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న చేస్తున్న ఎస్సై నవిత సిబ్బంది అనుమానితంగా వ్యవహరిస్తున్న వారిని పిలిచి ప్రశ్నించి వారిని తనిఖీ చేయగా వారి వద్ద బంగారు చెవి జుంకాలు గుర్తించడం జరిగిందని, వీటి విషయమై ప్రశ్నించగా తాము స్థానికంగా ఉన్న జువెలరీ షాప్ లో చోరీ చేశామని నేరాన్ని అంగీకరించిన జరిగినట్లు సీఐ తెలిపారు. ముగ్గురు మహిళలపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి మధిర జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఎదుట హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు టౌన్ ఎస్ హెచ్ ఓ దోమల రమేష్ వెల్లడించారు. బంగారు షాపుల యజమానులు వారి వారి దుకాణాలలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో కిషోర్ కుమార్, నవిత సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే పై ఘోర రోడ్డు ప్రమాదం..

**రోడ్ సైడ్ రైలింగ్ ను ఢీ కొట్టిన బైక్**

**.బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి**

*కల్లూరు, జనవరి 23, ప్రభాతవా*



కల్లూరు మండలం లింగాల గ్రామ సమీపంలో గ్రీన్ ఫీల్డ్ హైవే పై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వివరాలిలా వున్నాయి.. రోడ్ సైడ్ రైలింగ్ ను ఢీ కొట్టిన బైక్.బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు ఆంధ్రప్రదేశ్ చింతలపూడి నుండి ఖమ్మం టూవీలర్ బైక్,ఏపీ40 హెచ్ టీ 1365 వాహనం అత్యధిక వేగంతో వెళుతుండగా నియంత్రించలేక రోడ్డు సైడ్ భాగమున రోలింగ్ ను తగిలి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది మృతుని పేరు కొమ్ము సాయి తండ్రి రామారావు వయస్సు 35 సం, కులము మాల నివాస స్థలం కమ్మరకుంట చింతలపూడి మండలం, గట్టు రాంబాబు తండ్రి దేవేందర్, వయసు 32 సం, కులం మాల నివాస స్థలం కే ఎస్ రామవరం, కమ్మరకుంట మండలం చింతలపూడి పోస్టుమార్టం పోస్ట్ మాస్టర్ నిమిత్తం పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని కల్లూరు, ఎస్సై జి హరిత తెలియజేశారు.

## దేశానికి ఉపయోగపడేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాము

**- వనవాసీ దక్షణ మధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి తాడేపల్లి శివరామకృష్ణ**



**చర్ల, జనవరి 23 ( ప్రభాతవార్త):** సమాజ హితం కొరకు వనవాసి కళ్యాణ పరిషత్ పనిచేస్తోందని సంస్థ దక్షణ మధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి తాడేపల్లి శివరామకృష్ణ అన్నారు. సత్యనారాయణపురం గ్రామానికి చెందిన తిరుమల మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ యజమాని బొగ్గవరపు శ్రీనివాసరావు సీత మహాలక్ష్మి ్మ దంపతుల కుమారుడు వెంకటచరణ్ జన్మదినం పురస్కరించుకొని కొమరం భీమ్ విద్యార్థి నిలయానికి 15 వేల విలువ చేసే ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ తో పాటు క్వింటా బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా కొమరం భీం విద్యార్థి నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవలం దేశంలోని గిరిజన విద్యార్థులకు విద్యా బుద్ధులను నేర్పించేందుకు 1952 సంవత్సరంలో నేటి ఛత్తీస్‌ఘఢ్ లోని జంషెడ్‌పూర్ లో నలుగురు విద్యార్థులతో ప్రారంభమైన వనవాసి కళ్యాణ పరిషత్ నేడు దేశవ్యాప్తంగా 245 విద్యార్థి నిలయాలను నిర్వహిస్తోందన్నారు. ఈ విద్యార్థి నిలయాల్లో 8 వేల మందికి పైగా విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పిస్తున్నామని వెల్లడించారు. విద్యార్థులలో దేశభక్తి భావన, చదువుతో పాటు సంస్కారం, నియమపాలన, పెద్దలు చెప్పే మాటలను వినడం, తల్లిదండ్రులను పట్ల ప్రేమాభిమానాలను కలిగి ఉండేలా వనవాసి కృషి చేస్తోందని పేర్కొన్నారు. వనవాసీలో చదివిన వారు దేశవ్యాప్తంగా లక్షలాదిమంది పూర్వ విద్యార్థులు ఉన్నారని ఇందులో అనేకమంది ఉన్నత హోదాలలో స్థిరపడ్డారని అన్నారు. ఛత్తీస్‌ఘఢ్ రాజధాని రాయపూర్ లోని శబరి బాలిక విద్యార్థి నిలయంలో మూడవ తరగతి నుండి డిగ్రీ వరకు విద్యను అభ్యసించే వారు ఉన్నారని వీరిలో ఎక్కువ మంది ఈశాన్య రాష్ట్రాలకు చెందిన వారే అని తెలిపారు. మారుమూల గ్రామాలకు చెందిన వీరంతా నేడు వివిధ హోదాల్లో స్థిరపడి దేశ హితానికి తమ వంతు సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడి మహిళలు చూపే ప్రతిభ సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తుందన్నారు. ఏడు వేల గ్రామాలలో ఆరోగ్య కార్యకర్తలు గిరిజనుల ఆరోగ్య సేవలో నిమగ్నమైఉన్నట్లు తెలిపారు. 3 వేలకు పైగా క్రీడా కేంద్రాలను ఏర్పాటు చేసి ఆదివాసీలకు క్రీడలలో తర్ఫీదిస్తున్నట్లు వెల్లడించారు. ఇది నిరంతరంగా కొనసాగే ప్రక్రియ అని తెలిపారు. మనమంతా భారత వాసులమని కలిసి మెలిసి అడుగులు వేయడం ద్వారా దేశ సౌభాగ్యానికి వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. చర్ల లోని విద్యార్థి నిలయానికి అవసరమైన వితరణ అందించిన శ్రీనివాసరావు దంపతులను ఆయన అభినందించారు. సమాజ కార్యంలో భాగస్వామ్యం కావడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనవాసి ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ జిల్లా సంఘటన కార్యదర్శి కోరెం రామారావు జిల్లా మహిళా ప్రముఖ్ సోయం నాగమణి నిలయ కమిటీ ఉపాధ్యక్షులు గోగికార్ రామ్ లక్ష్మణ్ సహకోశాధికారి వేములపల్లి ప్రవీణ్ బావు ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్ బాబు సభ్యులు పోలిన రమాదేవి లవన్ కుమార్ రెడ్డి నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి శ్రీనివాసరావు మహాలక్ష్మి ్మల కుమార్తె యశస్విని తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకులంలో ఐదో తరగతి ప్రవేశాలకు ఆహ్వానం

**- గోడ పత్రిక ఆవిష్కర ప్రిన్సిపల్ వెంకట గీతా జ్యోతి**



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో 202627 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ పి వెంకట గీత జ్యోతి తెలిపారు. మండల కేంద్రంలోని పెద్ద మసీదులో శుక్రవారం పెద్ద మసీద్ అధ్యక్షులు ఎస్కె యాకూబ్ జాని చేతులమీదుగా ప్రవేశాల ఆహ్వాన గోడపత్రికను ఆవిష్కరించారు. ఐదవ తరగతిలో 40 సీట్లకు గాను , 30 మైనారిటీలకు , 5 బీసీ లకు, 2 ఎస్సీ లకు, 2 ఎస్టీ లకు, 1 ఓసీ సీట్లు కలవని, ప్రవేశాల కోసం విద్యార్థులు నేరుగా పాఠశాలలో దరఖాస్తు చేసుకోవచ్చని, పూర్తి వివరాల కోసం 9553745430 (ప్రిన్సిపాల్),7995057880(పాఠశాల) ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## ఫుడ్ ఇన్స్పెక్టర్ నంటూ బెదిరింపు కాల్స్

**- ఫుడ్ లైసెన్స్ కోసం డబ్బులు చెల్లించాలంటూ బేకరీ స్వీట్ షాప్ యజమానులకు బెదిరింపులు**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** ఫుడ్ లైసెన్స్ కోసం తక్షణమే డబ్బులు ఫోన్ పే ద్వారా చెల్లించాలంటూ మండల పరిధిలోని లక్ష్మీ ్మనగరం గ్రామంలో ఉన్న స్వీట్ షాప్ బేకరీ యజమానులకు శుక్రవారం బెదిరింపు కాల్స్ వచ్చాయి 8886397761 నెంబర్ నుండి విక్రమ్ నాయుడు అని ట్రూ కాలర్ లో పేరు ద్వారా ఈ బెదిరింపు కాల్స్ వచ్చాయి ఫుడ్ లైసెన్స్ కోసం తక్షణమే 9500 రూపాయలు చెల్లించాలంటూ ఒక స్వీట్ యజమానికి పదివేల రూపాయలు చెల్లించాలంటూ ఒక బేకరీ యజమానికి డబ్బులు తక్షణమే చెల్లించకపోతే షాపులు సీజ్ చేస్తామంటూ బెదిరింపుకు పాల్పడ్డాడు కొంత సమయం ఇమ్మని యజమానులు కోరగా వారు తిరస్కరించారు దీంతో చేసేదేమీ లేక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కార్యాలయాన్ని ఫోన్ ద్వారా వారు సంప్రదించగా అటువంటి పేరున ఫుడ్ ఇన్స్పెక్టర్ ఎవరు లేరని ఫేక్ కాల్ ను నమ్మి డబ్బులు పోగొట్టుకోవద్దని సిబ్బంది యజమానులకు తెలిపారు దీంతో తమకు ఫుడ్ ఇన్స్పెక్టర్ అంటూ వచ్చిన కాల్స్ ఫేక్ అని వారు గ్రహించారు ఎటువంటి డబ్బులు చెల్లించలేదు.

**- ఫేక్ కాల్ పట్ల దుకాణదారులు అప్రమత్తంగా ఉండాలి...**

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి శరత్**

ఫుడ్ లైసెన్స్ కోసం డబ్బులు చెల్లించాలంటూ కొంతమంది మోసగాళ్లు ఫేక్ కాల్ చేస్తూ దుకాణదారులను బేకరీ స్వీట్ షాప్ యజమానులను బెదిరిస్తున్నట్లు అటువంటి కాల్స్ ను నమ్మి ఎవరు మోసపోవద్దని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఎనుకొండ శరత్ విజ్ఞప్తి చేశారు జిల్లాలోని దుకాణదారులు ఫుడ్ సేఫ్టీ లైసెన్సు పొందాలంటే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న ఫుడ్ సేఫ్టీ అధికారిని సంప్రదించాలని తద్వారా ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ ని పొందవచ్చు అని ఆయన విజ్ఞప్తి చేశారు తొందరపడి ఫేక్ కాల్స్ నమ్మి డబ్బులు పోగొట్టుకోవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## విద్యను అభ్యసిస్తేనే ఉన్నత స్థానాలకు

**- చిన్న అరుణాచల క్షేత్రం ద్వారా విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ**





**దుమ్ముగూడెం. ప్రభాతవార్త:** క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని తద్వారా ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని విద్య అనేది ఒక ఆయుధం లాంటిదని చిన్న అరుణాచల క్షేత్ర వ్యవస్థాపకుడు శివనాగ స్వామి అన్నారు వసంత పంచమిని పురస్కరించుకొని దుమ్ముగూడెం మండలంలోని పలు పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు స్టేషనరీని ఆయన అందించారు మండల పరిధిలోని చిన్న నల్లబెల్లి గడ్డారిగట్టు వైట్ నగరం తదితర గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సుమారు 100 మంది విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు ఆయన అందించారు కష్టపడి ఉన్నత విద్యను అభ్యసించి విద్యార్థులు తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆయన అన్నారు విద్యార్థులు విద్యనభ్యసించేందుకు చిన్న అరుణాచలం ట్రస్టు అన్నివేళలా అండగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో అరుణాచల క్షేత్ర ప్రతినిధులు పలువురు గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా భక్త రామదాసు జయంతి ఉత్సవాలు

**భద్రాచలం కల్చరల్,ప్రభాతవార్త:**



దక్షిణ అయోధ్యగా విరాజుల్లుతున్న భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో ప్రముఖ వాగ్గేయ కారుడు అయిన భక్త రామదాసు 393 వ జయంతి ఉత్సవాలను ఘనంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో దేవస్థానంలో ప్రారంభించారు. రామదాసు చిత్ర పటంతో నవరత్న కీర్తనలు ఆలపిస్తూ భక్తులు ఆలయం చుట్టూ గిరిప్రదక్షిణ చేశారు సంప్రదాయం నృత్యాలు కోలాటాలతో భక్తిపారవస్యం వెల్లి విరిసింది అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు వివిధ ప్రాంతాల నుండి ప్రముఖ సంగీత వాయిద్య కారులతో భద్రాచల ప్రాంగణం అంతా కోలాహలంగా మారింది. శ్రీ భక్త రామదాసు రచించి ఆలపించిన నవరత్న కీర్తనల ను వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సంగీత కళాకారులు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మరియు ఆలయ వైదిక సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారి భద్రత మనందరి బాధ్యత

**- రహదారి భద్రత నియమాలు పాటించండి**

**- ప్రమాదాలు జరగకుండా సహకరించండి**

**- డి.ఎస్.పి సతీష్ కుమార్**

**సారపాక, ప్రభాతవార్త:** రహదారి భద్రత మనందరి బాధ్యత అని డిఎస్పి సతీష్ కుమార్ తెలిపారు. జాతీయ రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా సారపాక లో శుక్రవారం స్థానిక ఎస్సై మెడ ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి భద్రత వారోత్సవాలు జనవరి 1 నుండి 31 వరకు జరుగుతాయని తెలిపారు. ఈ వారోత్సవాల లేదా మాసోత్సవాల ప్రధాన ఉద్దేశ్యం రహదారి ప్రమాదాలను తగ్గించడం , రహదారి భద్రత గురించి అవగాహన కల్పించడంవాహనాలు నడిపే ప్రతి డ్రైవరు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా సహకరించాలని కోరారు. వాహనాలు నడిపే సమయంలో రహదారి నియమాలు పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని అన్నారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని పేర్కొన్నారు. ఫిట్నెస్ ఉన్న వాహనాలను మాత్రమే రహదారిపై నడపాలని ఫిట్నెస్ లేని వాహనాలను రహదారిపై నడిపే ప్రయత్నం చేయొద్దని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు వాహనం నాయుడుపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారు డ్రైవింగ్ చేసేవారు తప్పనిసరిగా సీట్ బెల్టు పెట్టుకోవాలని సూచించారు. అతివేగంగా వాహనాలు నడపడం మనతోపాటు ఎదుటి వాహనాలకు ప్రమాదాన్ని కలిగించిన వారు అవుతామని అది గ్రహించాలని కోరారు. భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకట పుల్లయ్య మాట్లాడుతూ ప్రమాదం జరిగిన వెంటనే 108 కి 100 కి డయల్ చేయాలని అవసరమైతే సిపిఆర్ చేయాలని అవగాహన కల్పించారు. వాహనాలు నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని ఇన్సూరెన్స్ ఇన్సూరెన్స్ నిర్దేశించిన కాలంలో రెన్యువల్ చేయించుకోవాలని వాహనాలు నడిపే వారికి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కిషోర్ నాయక్, ఉప సర్పంచ్ కన్నదారి రమేష్, సారపాక ఈవో మహేష్, అదనపు ఎస్ఐ నాగబిక్షం, వాహనదారులు, తదితరులు పాల్గొన్నారు.



# అన్ని స్కూల్స్ డెవలప్మెంట్‌పైనే ప్రత్యేక దృష్టి

## - ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చదువుకునేలా అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలి

## - పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 23:

అన్ని రకాల ప్రభుత్వ స్కూల్స్ అభివృద్ధిపైనే ప్రత్యేక దృష్టి పెట్టాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ లో పినపాక నియోజకవర్గ నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాలకు చెందిన మండల విద్యాధికారులు, జడ్పీ హై స్కూల్‌ల ప్రధానోపాధ్యాయులు, కస్పాండెంట్లు, పంచాయతీ రాజ్ డీఈ, ఏఈ లు ,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులతో విస్తృతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలంటే మౌలిక వసతులు అత్యంత కీలకం. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో చదువుకునేలా అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలి అని అన్నారు.స్కూల్ డెవలప్మెంట్ ఆఫీసర్లు ప్రతి పాఠశాల అవసరాలపై డిటైల్డ్ రిపోర్ట్ సిద్ధం చేసి సమర్పించాలని, అత్యవసర పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భవిష్యత్తులో పినపాక నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను మోడల్ స్కూల్‌లుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. తొలుత ఎమ్మెల్యే పాయం ప్రతి మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో ప్రస్తుతం ఉన్న పరిస్థితులు, విద్యార్థుల సంఖ్య, తరగతి గదుల లభ్యత, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా, టాయిలెట్లు, ఫ్యాన్లు, లైట్లు, ఫర్నిచర్, కాంపౌండ్ వాల్, భద్రత వంటి మౌలిక వసతుల అవసరాలను ఒక్కొక్కటిగా అడిగి తెలుసుకుని పాఠశాలల అభివృద్ధికి సంబంధించి ఉన్న సమస్యలను అధికారులు స్పష్టంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా తాగునీటి సమస్య ఉన్న స్కూళ్లలో ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ద్వారా వెంటనే చర్యలు తీసుకోవాలని, విద్యుత్ సమస్యలు ఉన్న పాఠశాలల్లో ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ సమన్వయంతో తక్షణమే పరిష్కారం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, స్కూల్ డెవలప్మెంట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# సింగరేణి హైస్కూల్‌లో డైనింగ్ హాల్ ప్రారంభించిన జీఎం దుర్గం రామచందర్



**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 23:** మణుగూరు ఏరియా పి.వి.కాలనీ సింగరేణి హైస్కూల్లో రూ.13 లక్షల వ్యయంతో ఆధునీకరించిన డైనింగ్ హాల్ ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం బి. శ్రీనివాస చారి గారు, డిజిఎం (పర్సనల్) ఎస్. రమేష్ , డిజిఎం (సివిల్) శివ ప్రసాద్, గుర్తింపు సంఘాల బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్ , ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణం రాజు. క్వాలిటీ విభాగం హెచ్ ఓడి నాగరమేష్ , ఏరియా సర్వే అధికారి ఎల్. దయాకర్ సీనియర్ ఎస్టేట్స్ అధికారి స్వప్న , ఫైనాన్స్ మేనేజర్ పి. రమేశ్ , డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ డి.వి.ఎస్.ఎన్. ప్రవీణ్, సింగరేణి పాఠశాల జీఎం ఆర్. కల్యాణి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, ఇతర సింగరేణి అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వార్తా కథనంపై స్పందించిన తాసిల్దార్

## - అధికారులను సైతం బెదిరించిన రాబందులు...

## - సర్వే చేసి బోర్డు పెట్టాలని అధికారులను ఆదేశించిన తాసిల్దార్ సంధ్యారాణి








**చంద్రుగొండ ప్రభాతవార్త:** చంద్రుగొండ మండలంలో శుక్రవారం వార్తాపత్రికలో వెలువడిన రా.. బంధువు అనే శీర్షిక మండలంలో హల్ చల్ చేసింది కలెక్టర్ కన్ను ఎర్ర చేసి చంద్రుగొండ మండలంలో వార్త పత్రికలో వచ్చిన కథనంపై వెంటనే నివేదిక అందించాలని అధికారులను ఆదేశించినట్లు సమాచారం. దీంతో స్పందించిన అధికారులు శుక్రవారం ఉదయమే స్థానిక తాసిల్దార్ సంధ్యారాణి తమ సిబ్బందితో తుంగారం చేరుకొని ప్రభుత్వ భూమిలో ఇల్లు నిర్మిస్తున్న యజమానులతో మాట్లాడారు ఇది ప్రభుత్వ భూమి దీన్ని అమ్మడానికి కానీ కొనడానికి కానీ లేదు త్వరలో గ్రామపంచాయతీకి అంగన్ వాడి కేంద్రంతో పాటు మరో రెండు నూతన బిల్డింగ్స్ గ్రామ పంచాయతీకి మంజూరైనట్లు తెలుస్తుంది. ప్రభుత్వ భూములను అమ్మిన వారిపై అదేవిధంగా కొన్నవారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అంటూ ఆగ్రహం వ్యక్తం చేసినారు.వెంటనే నిర్మాణాలు నిలిపివేయాలనిఅలానే సంబంధిత అధికారులను ఈ ప్రభుత్వ భూమిని సర్వే చేసి భూమి ఎక్కడ వరకు ఉన్నది అని హద్దులు వేసి ఇది ప్రభుత్వ భూమి అని బోర్డు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించినారు.దీంతో రా బంధువులు తన అధికార పార్టీని అడ్డం పెట్టుకొని కార్యాలయానికి వెళ్లి అధికారులను బెదిరించినట్లు సమాచారం వారికి ....దీటుగా తాసిల్దార్ కూడా సమాధానం ఇస్తూ ప్రభుత్వ భూమిని మీరు ఎలా అమ్మకాలు చేస్తారు మీ పై క్రిమినల్ కేసులు పెట్టిస్తాం అంటూ తాసిల్దారు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది.

ఇకపోతే వార్తా పత్రికలో వచ్చిన కథనం మండలంలో హల్ చల్ కావడంతో.... రా బంధువుల తో పాటు మరికొందరి అక్రమాలు పై ఒక్కొక్కటిగా ప్రభాతవార్త దృష్టికి సమాచారం ఇస్తున్నారు. ఇతగాడు చిట్టా ఇప్పితే భయంకరమైన నిజాలు బయటికి రానున్నాయి అందులో కొన్ని ఉదాహరణ కి గతంలో మండలంలో కొందరు నుండి పట్టాదారు పాస్ పుస్తకాలు చేయిస్తామని గట్టిగానే వసూలు చేసినట్లు సమాచారం అందులో భాగంగానే రేపల్లెవాడ గ్రామానికి చెందిన కొందరికి పాస్ పుస్తకాలు చేయిస్తానని వారి వద్ద నుండి ఎనిమిది లక్షలకి పైగా కాజేసినట్లు తెలుస్తుందిఅవి ఇంతవరకు వారికి ఇవ్వకపోవడంతో త్వరలో వారు కూడా బయటికి వచ్చి మీడియాని కలవనున్నట్లు గుసగుసలు వినబడుచున్నాయి.ఇలాంటి వారి తో అధికార పార్టీకి చెడ్డ పేరు రానుంది వారి పై మండలం నుండి కొందరు నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణకి కూడా కొందరు ఫిర్యాదు చేయనున్నట్లు తెలుస్తుంది.

**వీరి అక్రమాలు.. త్వరలో పూర్తి ఆధారాలతో మీ ముందుకి..**

# నరసాపురం పిహెచ్‌సిలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ తనిఖీలు



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** మండల పరిధిలోని నరసాపురం పి హెచ్ సి ని డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీధర్ శుక్రవారం సందర్శించి తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించారు అనంతరం దంతనం గ్రామంలో జరుగుతున్న ఫ్రైడే కార్యక్రమాన్ని ఆశ సమగ్ర సర్వేను ఆయన పరిశీలించారు అనంతరం ఇటీవల సికిల్ సెల్ అనే మియాతో బాధపడుతున్న ఒక పేషంటును సందర్శించి తగు సూచనలు సలహాలను అందించారు ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వాకబు చేశారు ఈ కార్యక్రమంలో నరసాపురం వైద్యాధికారి డాక్టర్ సుభాష్ పలువురు వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులోకి మీసేవ కేంద్రం

## - మణుగూరులో ప్రభుత్వ మీసేవ కేంద్రంకు మరమ్మతులు పూర్తి: జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 23:



మణుగూరు పట్టణంలో ఉన్న ప్రభుత్వ మీసేవ కేంద్రం భవనం సమగ్ర మరమ్మతులు పూర్తి చేసుకుని నూతన హంగులతో ప్రజలకు అందుబాటులోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత కొంతకాలంగా భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో మీసేవ కేంద్రంలో సేవలు పొందేందుకు వచ్చే ప్రజలు, అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు.మరమ్మతులకు ముందు మీసేవ కేంద్ర భవనంలో గోడలపై తీవ్రమైన తేమ, పైకప్పు స్లాబ్ ఊడిపోవడం, ఇనుప రాడ్లు బయటకు కనిపించడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. వర్షాకాలంలో పైకప్పు నుంచి నీరు లీక్ కావడంతో కొన్ని గదుల్లో తాత్కాలిక ఏర్పాట్లతోనే సేవలు కొనసాగించాల్సి వచ్చిందని, దీనివల్ల ప్రజలకు అసౌకర్యం కలిగిందని జిల్లా కలెక్టర్ వివరించారు.ఈ పరిస్థితిని గమనించిన జిల్లా యంత్రాంగం, తక్షణమే స్పందించి ప్రభుత్వ మీసేవ కేంద్రం పునరుద్ధరణకు చర్యలు చేపట్టిందని తెలిపారు. మరమ్మతులలో భాగంగా దెబ్బతిన్న పైకప్పులు, గోడలను పూర్తిగా సరిచేయడంతో పాటు నీటి లీకేజీ సమస్యలను శాశ్వతంగా నివారించినట్లు చెప్పారు. అదేవిధంగా భవనం అంతటా నూతనంగా పెయింటింగ్ చేపట్టి, అవసరమైన నిర్మాణ పనులు పూర్తి చేసి భవనాన్ని మరింత సురక్షితంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు.పునరుద్ధరణ అనంతరం ప్రభుత్వ మీసేవ కేంద్రం పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణంలో ప్రజలకు వివిధ ప్రభుత్వ సేవలను అందిస్తోందన్నారు.ప్రభుత్వ మీసేవ కేంద్రం పునరుద్ధరణకు సకాలంలో చర్యలు తీసుకున్న సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు.

# హామీ అమలు.. అభివృద్ధి బాటలో రామాపురం కాలనీ..

## - సర్పంచ్ ఊకె ఆదిలక్ష్మి చేతుల మీదుగా గ్రావెల్ రోడ్డు పనుల ప్రారంభం

ములకలపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:



ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని కార్యరూపంలోకి తీసుకొస్తూ వీకే రామవరం పంచాయతీ సర్పంచ్ ఊకె ఆదిలక్ష్మి అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నారు. రామాపురం కాలనీ ప్రజల చిరకాల సమస్యైన రోడ్డు సమస్యకు పరిష్కారంగా కాలనీలో గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.కాలనీ పర్యటన సందర్భంగా రోడ్డు సౌకర్యం కల్పిస్తానని గ్రామస్తులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, నిధుల సమీకరణ అనంతరం ఈ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రావెల్ రోడ్డు నిర్మాణంతో కాలనీ వాసుల రవాణా ఇబ్బందులు తొలగనున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఊకె ఆదిలక్ష్మి మాట్లాడుతూ, పంచాయతీ పరిధిలోని ప్రతి కాలనీ అభివృద్ధే తమ ధ్యేయమని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ కోర్స కవిత, బీఆర్ఎస్ పార్టీ పంచాయతీ అధ్యక్షులు తాటి రవి, సోడే శ్రీనివాస్, ఊకె అశోక్, సడియం శ్రీను, బొర్రా విశ్వనాధం, బొర్రా సుధాకర్, ఊకె నాగేశ్వరావు, కోర్స దుర్గారావు, సడియం అశోక్, సోడే సింగయ్య, ఇర్ప కృష్ణ, కోర్స బోడయ్య, మడకం మల్లేస్ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ బిడ్డ గర్జన..

## - దావోస్ వేదికపై సరికొత్త చరిత్ర

## - ప్రపంచ ఆర్థిక సదస్సులో రూ.2,200 కోట్ల పెట్టుబడి ఒప్పందాలు



**పాల్వంచ టౌన్,జనవరి 23(ప్రభాతవార్త):**



తెలంగాణలోని మారుమూల ప్రాంతమైన పాల్వంచ నుంచి ప్రపంచ వేదిక దాకా సాగిన ఒక అసాధారణ ప్రయాణం నేడు దేశానికే గర్వకారణంగా మారింది.ఒకప్పుడు సాధారణ ఉపాధ్యాయుడిగా, విద్యావేత్తగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన వ్యక్తి,వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వేదికపై భారతదేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేశారు.విలిన్ బయో మెడ్ లిమిటెడ్ (వీలైన్ బయో మెడ్ లిమిటెడ్) మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ యడమకంటి మధుసూదన్ రెడ్డి,దావోస్‌లో జరుగుతున్న 56వ ప్రపంచ ఆర్థిక సదస్సులో దాదాపు రూ.2,200 కోట్ల పెట్టుబడులకు సంబంధించిన చారిత్రాత్మక ఒప్పందాలు కుదుర్చుకుని అంతర్జాతీయ స్థాయిలో అందరి దృష్టిని ఆకర్షించారు.కేఎల్ఆర్ సంస్థల నుంచి దావోస్ వరకు..డాక్టర్ మధుసూదన్ రెడ్డి ప్రస్థానం పాల్వంచలోని ప్రసిద్ధ కే ఎల్ ఆర్ విద్యా సంస్థలు నుంచే ప్రారంభమైంది.తన మామ,దివంగత డాక్టర్ కె.లక్ష్మారెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ,కేఎల్ఆర్ సంస్థల సెక్రటరీగా వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేశారు.పాల్వంచ గడ్డపై నేర్చుకున్న క్రమశిక్షణ, కార్యదక్షతే తనను ఈ స్థాయికి తీసుకువచ్చిందని ఆయన స్పష్టం చేశారు.పాల్వంచలో కేఎల్ఆర్ సంస్థలలో నేర్చుకున్న విలువలే,నేడు దావోస్‌లో గ్లోబల్ నిర్ణయాలు తీసుకునే ధైర్యాన్ని నాకు ఇచ్చాయి" అని డాక్టర్ రెడ్డి తెలిపారు.మహారాష్ట్రలో రూ.2,100 కోట్ల ఫార్మా సిటీస్విట్జర్లాండ్‌కు చెందిన స్కాః గ్రూపులో ఎ జి ద్వారా మహారాష్ట్ర ప్రభుత్వంతో డాక్టర్ రెడ్డి కీలక ఒప్పందం కుదుర్చుకున్నారు.

### - నాసిక్‌లో ఇంటిగ్రేటెడ్ ఫార్మా సిటీ:

రూ.2,100 కోట్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడితో (ఎఫ్ డి ఐ) భారీ ఫార్మా హబ్ ఏర్పాటు.

**ఉపాధి అవకాశాలు:** సుమారు 4,850 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు. ప్రధాన భాగస్వామ్యం:విలిన్ బయో మెడ్ లిమిటెడ్ కీలక పాత్రకేరళలో రూ.100 కోట్ల మెడికల్ హబ్‌మెడికల్ డివైజ్ తయారీ రంగంలో కేరళ ప్రభుత్వంతో రూ.100 కోట్ల పెట్టుబడి ఒప్పందం కుదిరింది.ఈ ఒప్పందం కేరళ పరిశ్రమల శాఖ మంత్రి పి.రాజీవ్ సమక్షంలో జరిగింది.దీని ద్వారా మరో 200 మందికి ఉపాధి కలగనుంది.ఖతార్ పెట్టుబడిదారులతో చర్చలువిలిన్ బయో మెడ్ సంస్థను అంతర్జాతీయ స్థాయికి విస్తరించే దిశగా ఖతార్ దేశానికి చెందిన పెట్టుబడిదారులతో కూడా డాక్టర్ రెడ్డి చర్చలు జరిపారు.

### - తెలుగు జాతికి స్ఫూర్తి:

పాల్వంచ అనే చిన్న పట్టణం నుంచి ప్రపంచ ఆర్థిక వేదిక వరకు ఎదిగి,మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ వంటి అగ్రనేతల సమక్షంలో భారీ ఒప్పందాలు కుదుర్చుకున్న డాక్టర్ మధుసూదన్ రెడ్డి ప్రస్థానం తెలుగు వారందరికీ,ముఖ్యంగా యువతకు ఒక గొప్ప స్ఫూర్తి కథగా నిలుస్తోంది.




# పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి..

## - డిఎమ్హెచ్ఓ తుకారాం రాథోడ్

**పాల్వంచ టౌన్, జనవరి 23 ప్రభాతవార్త:**



జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ జగన్నాధపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని నారాయణరావుపేట, సంగం , నాగారం సబ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది. ఫ్రైడే డ్రై డే కార్యక్రమమును పటిష్టంగా నిర్వహించాలని తెలియజేయడం జరిగినది. గ్రామప్రజలతో గ్రామంలోని ఆరోగ్య సమస్యలపై మాట్లాడారు. గ్రామాలలో దోమల ద్వారా వచ్చే వ్యాధులను నుంచి ప్రజలు తమను తాము రక్షి ంచుకోవాలని సూచించడం జరిగినది. రికార్డులను పరిశీలించటం జరిగినది. గృహ సందర్శన కూడా చేసి ఫ్రైడే ఫ్రైడే వలన ఉపయోగాలను చేయకపోతే కలిగే నష్టాల గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డి పి ఎం ఓ మోహన్ సూపర్వైజర్లు, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.



# 44వ డివిజన్లో బలపడుతున్న బీజేపి

## - పానిశెట్టి సమక్షంలో బీజేపీలో చేరికలు...

**పాల్వంచ టౌన్, జనవరి 23 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 44వ డివిజన్లో బీజేపీ బలపడుతోంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు కొత్తపల్లి శ్రీనివాసరావు శుక్రవారం అధికారికంగా భారతీయ జనతా పార్టీలో చేరారు. 44వ డివిజన్ బీజేపీ తరపున కార్పొరేటర్‌గా పోటీ పడుతున్న బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు సమక్షంలో ఆయనకు పార్టీ కండువా కప్పి, బీజేపీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ... దేశాభివృద్ధి, రాష్ట్ర సంక్షేమం కోసం బీజేపీ చేపడుతున్న విధానాలు, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం తనను ఆకర్షించాయని తెలిపారు. రాబోయే రోజుల్లో 44వ డివిజన్ అభివృద్ధికి బీజేపీ విజయం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ బీజేపీ నాయకులు లింగగిరి వెంకటరామయ్య, కిన్నెర శ్రీను, బొల్లెపోగు నాగేశ్వరావు, ఆగారెడ్డి వెంకట్ రెడ్డి, కొత్తపల్లి విజయ్, చింతలచెర్వు శేఖర్, బానోత్ బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మగుడిలో ఘనంగా సరస్వతి పూజలు, అక్షరాభ్యాసం

**పాల్వంచ టౌన్,జనవరి 23(ప్రభాత వార్త):**



పాల్వంచ మండలం కేశవాపురం-జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో పంచమిని పురస్కరించుకొని శుక్రవారం ఘనంగా సరస్వతి పూజలు,అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు.దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆదేశాల మేరకు ఉదయం దేవాలయ ఆవరణలోని సరస్వతి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయానికి విచ్చేసిన సుమారు 50 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమానికి పాల్వంచ వాస్తవ్యులు అవుకు జేయప్రకాశ్ రావు-లక్ష్మీ ్మ దంపతులు,వారి కుమార్తె చందన సహకారం అందించి చిన్నారులకు పలకలు,బలపాలు, పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేశారు. అదేవిధంగా శుక్రవారం కావడంతో అమ్మవారికి పంచామృతాలతో వైభవంగా అభిషేకం నిర్వహించారు.ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలంలోని అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు,హారతి సమర్పించారు.అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం చేసి పంచ హారతులు, నివేదన, నీరాజన,మంత్రపుష్పం తదితర పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన పాలకమండలి ధర్మకర్తలు చెవుగాని పాపారావు, పెండ్లి రామి రెడ్డి,బూకయ్య గిరి ప్రసాద్,శనిగారపు శ్రీనివాసరావు, దేవస్థాన సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా దేవస్థానంలో కొనసాగిస్తామని దేవస్థాన కార్యనిర్వహణాధికారి, పాలకమండలి సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

# నూతన సర్పంచ్‌లు శిక్షణ పూర్తి

## - ఎంపీడీవోకు ఘనంగా సన్మానం

**పాల్వంచ టౌన్,జనవరి 23 ప్రభాత వార్త:**



ఇటీవల ఎన్నికైన నూతన సర్పంచ్‌లు తమకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని,అనంతరం ఎంపీడీవో కార్యాలయం లో ఎంపీడీవోను బసవతారక కాలనీ సర్పంచ జరపుల కాషామ్మా ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, పాలనలో పారదర్శకత,ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు శిక్షణ ఎంతో ఉపయోగపడిందని తెలిపారు.గ్రామ పంచాయతీల నిర్వహణ,ప్రభుత్వ పథకాల అమలు, ప్రజాసమస్యల పరిష్కారంపై స్పష్టమైన అవగాహన కలిగిందని పేర్కొన్నారు.సర్పంచ్‌లకు అందించిన శిక్షణ కార్యక్రమం ద్వారా గ్రామాల అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఎంపీడీవో అభిప్రాయపడ్డారు.ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే గ్రామాలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు,మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వారసులు త్వరగా ఉద్యోగంలో చేరే విధంగా ఏర్పాటు చేయాలి...

## – ఏరియా జీఎంను కోరిన ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్

**రుద్రంపూర్, జనవరి 23 ప్రభాతవార్త:**



సింగరేణి సంస్థలొ మెడికల్ ఇన్వాల్డ్ అయిన ఉద్యోగుల పిల్లలకు త్వరగా ఉద్యోగంలో చేరే విధంగా ఏర్పాటు చేయాలని ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఏరియా జిఎంకు మెమరాండం ఇవ్వడం జరిగింది. శుక్రవారం జిఎం ఆఫీస్ లో జీఎం ను కలిసి సింగరేణి సంస్థలొ మెడికల్ ఇన్వాల్డ్ అయిన 200 మంది పైచిలుకు ఉద్యోగుల పిల్లలు ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నారని, అందులో కొత్తగూడెం ఏరియాలో సుమారు 30 మంది ఉద్యోగులు మెడికల్ ఇన్వాల్డ్ అయి ఉన్నారన్నారు. వీరికి త్వరగా ఉద్యోగం వచ్చే విధంగా చూడాలని జీ.ఎం కు మెమోరాండం ఇవ్వడం జరిగింది, ఈ సమస్యను సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందని, వీరికి త్వరగా ఉద్యోగం లో చేరే విధంగా ఏర్పాటు చేయాలని, అదేవిధంగా సింగరేణి సంస్థలో పని చేసి రిటైర్డ్ అయిన కొంతమంది మాజీ ఉద్యోగులకు లాభాల బాట అలాగే పిఎల్ఆర్ బోనస్ త్వరగా ఇచ్చే విధంగా చూడాలని వారు ఎన్నో సంవత్సరాలు సింగరేణి సంస్థలో పనిచేసే వారి రక్తాన్ని చెమటగా మార్చి ఎన్నో ఒడిదులుకులు ఎదుర్కొని సింగరేణి సంస్థ మనుగడకు కోసం ఉత్పత్తి, ఉత్పాదకతలో వారి తోడ్పాటు ఎంతో ఉందన్నారు. అందుకు జి.ఎం సానుకూలంగా స్పందించి సింగరేణి సంస్థలో ఇన్వాల్వ్ అయిన కార్మికుల పిల్లలకు పై అధికారులతో మాట్లాడి ఉద్యోగాలు త్వరగా వచ్చే విధంగా చూస్తానని తెలియజేయడం జరిగింది.

## పింఛన్దారులు బెనిఫిట్స్ అందక ఇబ్బందులు పడుతున్నారు

**- పిఆర్‌పిఏ రాష్ట్ర అధ్యక్షుడు మోత్కూరి మధు**



**బోనకల్, ప్రభాతవార్త :** ఉద్యోగులు రిటైర్డ్ అయిన తర్వాత వారికి రావలసిన బకాయిలు ఏళ్ల తరబడి అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ప్రోగ్రెసివ్ రికగ్నైజ్ పెన్షనర్స్ అసోసియేషన్( పి ఆర్ పి ఏ ) రాష్ట్ర అధ్యక్షుడు మోత్కూరి మధు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని రామినూతల గ్రామంలో శుక్రవారం జరిగిన ఆ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు 30 సంవత్సరాల సర్వీస్ లో దాచుకున్న డబ్బులను కూడా రిటైర్ అయిన తరువాత అందించకపోతే వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు? ఉద్యోగం పైనే ఆధారపడి పని చేసేవాళ్లు తమ పిల్లల భవిష్యత్తు, ఆరోగ్య భద్రత కోసం ఎంతో ఆశతో ప్రతి నెల డబ్బులు దాచుకోగా, ఉద్యోగ విరమణ తర్వాత వాటిని ఇవ్వనందున ఎక్కువ మంది ఉద్యోగులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. కోర్టుకు వెళ్లిన వారికి మాత్రం బెనిఫిట్స్ అందుతున్నాయని తెలిపారు. రిటైర్మెంట్ అయిన వారికి సకాలంలో బెనిఫిట్స్ అందించేలా తమ సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించి సగటు ఉద్యోగి బాధలను అర్థం చేసుకొని రిటైర్మెంట్ అయిన తర్వాత వారికి ఇచ్చే బెనిఫిట్స్ ను వెంటనే అందించేలా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పిఆర్పిఏ రాష్ట్ర కార్యదర్శి వెంకటనర్సయ్య, జిల్లా అధ్యక్షుడు ఎనమద్ది వెంకటేశ్వర్లు, దాసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి

మధిర జనవరి 23 ప్రభాతవార్త:



పట్టణంలోనిభరత్ విద్యానికేతన్ స్కూల్ నందు శుక్రవారంఘనంగా మ్యాథ్స్ డే వేడుకలు నిర్వహించారు. భారతదేశానికి చెందిన గొప్ప గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డైరెక్టర్ విద్యాలత వెంకటరెడ్డి మాట్లాడుతూ శ్రీనివాస్ రామానుజన్ ప్రపంచానికి గణితంలో అపూర్వమైన కృషి చేశారని ఆయన పరిశోధనలు సిద్ధాంతం ,అనంత శ్రేణులు ,గణిత విశ్లేషణ వంటి రంగాలలో గణనీయమైనవని అన్నారు. తన అసాధారణ ప్రతిభ ప్రపంచ గణిత శాస్త్రవేత్తల ప్రశంసలు పొందారని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ కోటేశ్వరావు , ఉమా, ఇంచార్జెస్ రవీందర్ రెడ్డి ,స్రవంతి గణిత ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి ్ర, శశికళ, ప్రియాంక,శిల్ప ఇషిత పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గణితానికి సంబంధించినటువంటి వివిధ రకాల నమూనాలను ప్రదర్శించడం జరిగింది.

## మడుపల్లిలో రూ.22 కోట్లతో పనులు ప్రారంభం

**- మడుపల్లి గ్రామానికి మహర్దశ**

మధిర జనవరి 23 ప్రభాతవార్త:



మధిర మున్సిపాలిటీ కి వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరగనున్న నేపథ్యంలో మడుపల్లి గ్రామానికి మహర్దశ పట్టా బోనున్నదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామ పరిధిలోని 5 6 7 వార్డులలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు సంబంధించి విడుదలైన రూ 20 కోట్లతో చేపట్టనున్న పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు కోట్ల రూపాయలు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేయడం జరిగిందని అన్నారు. దీనిలో భాగంగానే మడుపల్లి గ్రామంలో ఇప్పటికే ఐదు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని త్వరలోనే మధిర పట్టణాన్ని మడుపల్లి గ్రామాన్ని అనుసంధానం చేస్తూ వైరా నదిపై బ్రిడ్జి నిర్మాణం తో పాటు రోడ్డు విస్తరణ సెంట్రల్ లైటింగ్ పనులను చేయించడం జరుగుతుందని ఇందుకుగాను ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని అన్నారు. మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు డిప్యూటీ సీఎం చేస్తున్న కృషికి మడుపల్లి గ్రామస్తులు అందరూ మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. మడుపల్లి గ్రామ ప్రజలుకాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పౌరులుగా మన బాధ్యతలను తప్పకుండా నిర్వర్తించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- నా భారత దేశం నా ఓటు అనే థీమ్‌తో ఓటర్ దినోత్సవం
- జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఓటర్ల ప్రతిజ్ఞ

ఖమ్మం జనవరి 23, ప్రభాతవార్త :




పౌరులుగా మన బాధ్యతలను తప్పకుండా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు నిర్వహిస్తామని, ప్రస్తుత సంవత్సర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జనవరి 23న అధికారులతో ఓటర్ ప్రతిజ్ఞ చేయిస్తున్నట్లు తెలిపారు. మన దేశంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష, పేదరికం, ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని అన్నారు.ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఒక్కరిని ముఖ్యంగా యువతను భాగస్వామ్యం చేసే దిశగా ప్రతి ఒక్కరు నిస్వార్ధంగా స్వేచ్ఛతో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించేందుకు ఈ జాతీయ ఓటరు దినోత్సవాన్ని వినియోగిస్తామని అన్నారు. ప్రస్తుత సంవత్సరం నా భారతదేశం నా ఓటు అనే థీమ్ తో జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజాస్వామ్యంలో బాధ్యత గల పౌరులుగా దేశ అభ్యున్నతిలో మన భాగస్వామ్యం ఉండాలని అన్నారు. ఎన్నికల సమయంలో మన ఓటు వేయడంతో పాటు మనకు తెలిసిన అందరిని ఓటు వేసేందుకు ప్రోత్సహించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చూడాలని అన్నారు.ఓటర్ జాబితాలో మన కుటుంబ సభ్యుల పేర్లు ఉన్నాయో లేదో చెక్ చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. గతంలో జనవరి 1 కట్ ఆఫ్ తేదీ క్రింద ఓటరు జాబితా సవరణ జరిగేదని, నేడు ఎన్నికల కమీషన్ ప్రతి మూడు నెలలకు ఒకసారి ఓటరు జాబితా సవరణ అయ్యే విధంగా మార్పు తీసుకుని వచ్చిందని చెప్పారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఉద్యోగులతో కలిసి ఓటర్ ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం...

పాల్వంచ టౌన్, జనవరి 23 ప్రభాతవార్త:

33/11 కేవీ పెద్దమ్మగుడి జగన్నాధపురం సబ్ స్టేషన్ లో మెయింటెనెన్స్ కోసం శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ తెలిపారు. కొత్త ఏబి స్విచ్ లు బిగించుట, పెయింటింగ్ పనుల దృశ్య, జగనాధపురం సబ్ స్టేషన్ పరిధిలో గల జగన్నాధపురం, సూరారం, పాండురంగాపురం, తవిసేలగుడెం, కేశవాపురం, సీతానగరం, ఇతర గ్రామాల్లో విద్యుత్ వినియోగదారులు సహకరించాలని, ఉదయం.9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుంది. కావున, వినియోగదారులు గమనించి, సహకరించగలరని కోరారు.




## లిటిల్ ఇండియన్ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

ముదిగొండ ప్రభాతవార్త:



వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని లిటిల్ ఇండియన్ పాఠశాలలో సరస్వతి దేవి పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పొదిల శివకృష్ణ పాల్గొని సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యే పునాది అని, జ్ఞానం, క్రమశిక్షణతో విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. సరస్వతి దేవి ఆశీస్సులతో విద్యార్థులు విద్యా రంగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

## హస్తం గూటికి చేరిన వారికి హస్తమే వారి నెత్తిన బస్మాసురా హస్తం అవుతుంది..

**- మాజీ మంత్రి పువ్వాడ..**

ప్రభాతవార్త ప్రతినిధి,ఖమ్మం:



పార్టీకి అండగా ఉండాల్సిన సమయంలో మోసం చేసి వెళ్ళిపోయిన వారికి ప్రజలే బుద్ధి చెపుతారని రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. బిఆర్ఎస్ విడిచి కాంగ్రెస్ పార్టీలోకి మారిన వారిని అడుగుతున్నా మీరు అధికార పార్టీలోకి పోయారు కదా మీకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఇచ్చిన హామీలు పేదలకు ఇప్పించే సత్తా ఉందా అని ప్రశ్నించారు.శుక్రవారం రాత్రి ఖమ్మం నగరం లోని 17,34 డివిజన్ లలో జరిగిన కార్యకర్తల సమావేశం లో పువ్వాడ మాట్లాడారు.నేను మంత్రిగా సమయంలో ఏంతో మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చాను.ఇప్పుడు ఈ ప్రభుత్వం ద్వారా అందరికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని డిమాండ్ చేసారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఖమ్మంలో నేను చేసిన అభివృద్దే తప్ప వేరే కొత్తగా చేసింది ఏమి లేదని ఏద్దేవా చేశారు.ఇప్పుడు ప్రభుత్వంలో మంత్రులు సింగరేణి మరియు ఇతర కాంట్రాక్టుల విషయాలలో వారే పంచాయతీలు పెట్టుకొని విమర్శలు చేసుకుంటున్నారు.ఇంకా వారు ప్రజలకు ఏమి చేస్తారని ప్రశ్నించారు.నా మీద అవాకులు చవాకులు మాట్లాడిన వారికి ప్రజలే బుద్ధి చెపుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,మాజీ మార్కెట్ చైర్మన్ గుండాల కృష్ణ,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,మాజీ గ్రంధాలయం చైర్మన్ ఖమర్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్ కార్పొరేటర్లు మాటేటి నాగేశ్వరరావు,పసుమర్తి రామ్మోహన్,జ్యోతి రెడ్డి,ముక్కాల రాజేష్,మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి,నాయకులు మెంతుల శ్రీశైలం,పల్లా రాజశేఖర్,బండి నవీన్,మందడపు రామకృష్ణ, ఖయ్యూమ్, పాలడుగు పాపారావు,ఎర్రా అప్పారావు,వసంత్,కనకం భద్రయ్య, బోజెండ్ల రామ్మోహన్,మస్తాన్,పాషా,లెలిన్ చౌదరి, షకీనా, మాటేటి కిరణ్, రాంబాబు, మహేందర్,శరత్, తదితరులు పాల్గొన్నారు.

# "వార్తా" కథనాలు బాగున్నాయి...

**- క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా వైద్యాధికారి**

**కొత్తగూడెం, జనవరి 23 (ప్రభాతవార్త):**



వార్త పత్రికలో వస్తున్న కథనాలు బాగున్నాయని, ప్రజా సమస్యల పరిష్కారంలో వార్త పత్రిక తనవంతు పాత్ర పోషిస్తుందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. వార్తాపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను శుక్రవారం ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. పత్రికా యాజమాన్యానికి, విలేకరులకు శుభాకాంక్షలు తెలిపారు. విలక్షణమైన కథనాలతో పాఠకుల మనసును దోచుకుంటుందని, ప్రస్తుతం ఖివార్తఖి పత్రికలో వస్తున్న కథనాలకు మంచి స్పందన వస్తుందని, భవిష్యత్తులో మరిన్ని మంచి మంచి కథనాలతో పత్రిక అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏవో డాక్టర్ ప్రసాద్, వార్త జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, ప్రతాప్ పాల్గొన్నారు.

# ఓటు హక్కు వజ్రాయుధం...

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

**కొత్తగూడెం, జనవరి 23 (ప్రభాతవార్త):**



ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన వజ్రాయుధమని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హత గల పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఐ డి ఓ సి కార్యాలయ సమావేశ మందిరంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు ఎంతో విలువ ఉందని, ఆ విలువను ప్రతి ఓటరు తెలుసుకొని తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఓటు హక్కుపై విస్తృత అవగాహన కల్పించడం ద్వారా సమర్థవంతమైన, బాధ్యతాయుతమైన పాలనను ఏర్పాటు చేసుకోవచ్చని అన్నారు. అధికారులు, యంత్రాంగం 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హత గల యువత ఓటరుగా నమోదు చేసుకునేలా, అలాగే తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకునేలా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ విస్తృత స్థాయిలో ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఓటర్లను ఎన్నికల ప్రక్రియలో విధిగా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న దేశవ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఓటు హక్కు కోసం గతంలో ఎన్నో త్యాగాలు, పోరాటాలు జరిగాయని, ఆ విలువను గుర్తించి అర్హత గల ప్రతినిధులను ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రతి ఓటరుపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులతో కలిసి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల నిర్వహణను పరిరక్షి స్తామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లేనినా, బీసీ సంక్షేమ శాఖ అధికారిని విజయలక్ష్మి, ఏ ఓ అనంత రామకృష్ణ ఎన్నికల సూపరింటెంట్ రంగ ప్రసాద్, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఎన్నికల సిబ్బంది నవీన్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తిని చాటిచెప్పేలా ప్రదర్శనలు ఉండాలి...

**- గణతంత్ర దినోత్సవానికి సాంస్కృతిక ప్రదర్శనల ఎంపికలు**





**కొత్తగూడెం, జనవరి 23 (ప్రభాతవార్త):** సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్ లో సోమవారం నిర్వహించే 77వ గణతంత్ర దినోత్సవ సెంట్రల్ ఫంక్షన్ వేడుకలలో ప్రదర్శించే సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించే విధంగా ఉండేలా ఎంపిక చేసేందుకు శుక్రవారమున కొత్తగూడెం చిల్డ్రన్స్ పార్క్ నందు ఎంపికలను నిర్వహించారు. ఈ ఎంపికలకు కొత్తగూడెం పట్టణంలోని గల వివిధ పాఠశాలలు, కళాశాలల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా సాంస్కృతిక ప్రదర్శనలలో పాల్గొన్నారు. ఈ ఎంపిక కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్) బి.శివకేశవ రావు డివై.పిఎంలు కే.శివ కుమార్, కే.సునిల్ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్.సుజ్ఞాన్, సేవా కోఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్ , స్కౌట్స్ గైడ్స్ మరియు వివిధ పాఠశాలల, కళాశాలల నుండి వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు చేరువలో మీసేవ కేంద్రాలు కీలక పాత్ర...

**- ప్రశంసా పత్రాలు అందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**



**కొత్తగూడెం, జనవరి 23 (ప్రభాతవార్త):** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో చేరువ కావడంలో మీసేవ కేంద్రాలు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్లో నిర్వహించిన కార్యక్రమంలో మెగా ఆధార్ క్యాంపుల ద్వారా ప్రజలకు విశేష సేవలు అందించిన మీసేవ కేంద్ర నిర్వాహకులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలవ్వాలంటే ప్రజలకు అవసరమైన ఆదాయ, కుల, జనన-మరణ ధృవీకరణ పత్రాలు, నివాస ధృవీకరణ పత్రాలు తదితర ముఖ్యమైన సర్టిఫికెట్ల జారీ ప్రక్రియ వేగవంతంగా జరగాలని అన్నారు. అలాగే విద్యార్థులకు స్కాలర్షిప్ల మంజూరు, వివిధ ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరణ, ఆధార్ సంబంధిత సేవలు వంటి అంశాల్లో మీసేవ కేంద్రాలు ప్రజలకు మొదటి సంప్రదింపు కేంద్రాలుగా పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రజలు వివిధ అవసరాల కోసం మీసేవ కేంద్రాలకు వస్తున్న నేపథ్యంలో, కేంద్ర నిర్వాహకులు పూర్తి అవగాహనతో సేవలు అందించడంతో పాటు, అవసరమైన పత్రాలు, విధానాలు, గడువులు తదితర అంశాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సేవల్లో పారదర్శకత, వేగవంతమైన సేవల అందజేత లక్ష్యంగా మీసేవ వ్యవస్థ పనిచేయాలని, ప్రజల సమస్యలను సానుకూలంగా పరిష్కరించే దిశగా నిర్వాహకులు కృషి చేయాలని అన్నారు. మెగా ఆధార్ క్యాంపుల నిర్వహణ ద్వారా వేలాది మందికి ఆధార్ నమోదు, సవరణ సేవలు అందించడం అభినందనీయమని పేర్కొంటూ, ఇదే విధంగా భవిష్యత్తులో కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ మీసేవ కేంద్ర నిర్వాహకులను కోరారు. ప్రభుత్వ-ప్రజల మధ్య వారధిగా మీసేవ కేంద్రాలు పనిచేస్తూ, సంక్షేమ పథకాల విజయవంతమైన అమలుకు తోడ్పడాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు, టి జి టి ఎస్ కృష్ణ మూర్తి, మీసేవ కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# జానపద కళాకారులకు "గుర్తింపు"...

**- గుర్తింపు కార్డులు పంపిణీ చేసిన పమ్మి రవి**

**పాల్వంచ టౌన్, జనవరి 23 (ప్రభాతవార్త):**



తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పాల్వంచలోని కొమరం భీమ్ కమిటీ హాల్ నందు జానపద కళాకారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పమ్మి రవి, గౌరవ సలహాదారులు వేముల కొండలరావు పాకాల పాటి రోశయ్య చౌదరి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గద్దర్ భాషా జిల్లా ప్రధాన కార్యదర్శి దప్పు జానకి రాము జిల్లా కోశాధికారి షేక్ ఖాసిం ల చేతుల మీదుగా కార్డులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెహబూబ్ కనకం కొమరయ్య కేలోత్ కృష్ణ మూర్తుజా నిమ్మల రాంబాబు దాన లక్ష్మి భాష పద్మా మొహన్ విజయ్ రామారావు చిట్టిబాబు భాష విజయ్ రాములు మోలా ఎల్లయ్య రమేష్ మీరా భాషా తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదిపై దాడి పట్ల ఖండన

**- తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలి**

**- ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర జాయింట్ కార్యదర్శి యెర్రా కామేష్**

**కొత్తగూడెం టౌన్, జనవరి 23 (ప్రభాతవార్త):**

సిద్దిపేటలో నిన్న న్యాయవాది అశోక్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నట్లు, తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కోర్టు లైబ్రరీ హాల్ నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... న్యాయవాదుల రక్షణచట్టం లేకపోవడం మూలంగా న్యాయవాదులపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.ఇంకా ఎంతమంది న్యాయవాదులపై దాడులు జరిగిన తర్వాత న్యాయవాదుల రక్షణ చట్టాన్ని చేస్తారని ప్రశ్నించారు??. రాష్ట్ర వ్యాప్తంగా బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారం జరుగుతున్న కీలక సమయంలో న్యాయవాదిపై కోర్టులో దాడి జరగడం హేయమన్నారు. న్యాయవాదిపై జరిగిన దాడి ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. న్యాయవాదుల రక్షణ విషయంలో తెలంగాణ బార్ ఫెడరేషన్ వారు రేపటి నుండి చేపట్టనున్న నిరహార దీక్షలకు మద్దతు ఇస్తున్నామని, ఈ దీక్షలు న్యాయవాదుల రక్షణ చట్టం అమలు అయ్యేవరకు కొనసాగించాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అంబటి రమేష్, ఎర్రపాటి కృష్ణ, ఎన్.నరసింహా చారి, వడ్లకొండ హరిప్రసాద్, గంగిరెడ్డి కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## స్మార్ట్ కిడ్జ్‌లో వైభవంగా వసంత పంచమి వేడుకలు

**- చిన్నారులకు అక్షరాభ్యాస ఉత్సవం**

ఖమ్మం విద్యా విభాగం జనవరి 23, ప్రభాతవార్త:

స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన చిన్నారులకు అక్షరాభ్యాస ఉత్సవాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. పండితులు చిన్నారులతో కలిసి సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు మంగళకరంగా నిర్వహించి అనంతరం చిన్నారులకు అక్షరాలు దిద్దించి అక్షరాభ్యాస క్రతువును జరిపారు. చిన్నారులు తల్లిదండ్రులతో కలిసి ఈ వేడుకలో పాల్గొనడంతో పాఠశాల పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ చిన్నారులకు ప్రతి సంవత్సరం వసంత పంచమి వేడుకల సందర్భంగా అక్షరాభ్యాస ఉత్సవాన్ని తమ పాఠశాలలో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.






## త్రివేణిలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

ఖమ్మం విద్యా విభాగం జనవరి 23, ప్రభాతవార్త:

ఆజాద్ హింద్ ఫౌజ్ దళపతి నేతాజీ జయంతి వేడుక ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో నిర్వహించారు. ఈ వేడుకలో నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ నివాళులర్పించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ తన జీవితాన్ని దేశ స్వాతంత్రం కోసం తృణప్రాయంగా అర్పించాలని స్వతంత్ర భారత సైన్యాన్ని నిర్మించి తద్వారా దేశ స్వాతంత్రాన్ని పొందడం కోసం ప్రయత్నం చేశారని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ



వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హార్వెస్ట్‌లో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

ఖమ్మం విద్యా విభాగం జనవరి 23, ప్రభాతవార్త:



భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రతి పౌరునిలో పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం జనవరి 25న నిర్వహించే జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్ లోఘనంగా నిర్వహించారు. జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞను విద్యార్థులు, ఉపాధ్యాయులచే హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ కరస్పాండెంట్ పి.రవిమారుత్ , ప్రిన్సిపాల్ ఆర్. పార్వతీరెడ్డి చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల, మత, ప్రాంతాలకు అతీతంగా విద్యార్థుల్లో పౌరస్పృహ, ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కుపై అవగాహన పెంపొందించేందుకు పాఠశాలలో డిబేట్ కాంపిటీషన్స్, చర్చలు, వ్యాసరచన, చిత్రలేఖనం, స్కిట్, పాటల పోటీలు వంటి విభిన్న కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలనే చైతన్యం పెంపొందుతుందని అన్నారు.

## స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్‌లో వసంత పంచమి వేడుకలు

ఖమ్మం విద్యా విభాగం జనవరి 23, ప్రభాతవార్త:

స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్‌లోవాగ్దేవత చదువులతల్లి జన్మించిన రోజు మాఘ శుద్ధ పంచమి అయిన వసంత పంచమి పర్విదినాన్ని భక్త శ్రద్ధలతో నిర్వహించారు. వసంతపంచమి సందర్భంగా స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ యందు పముఖ విద్యావేత్త, డైరెక్టర్ శ్రీ కొండా శ్రీధర్‌రావు చేతుల మీదుగా సరస్వతి అమ్మవారు సన్నిధిలో అక్షర జ్ఞానానికి బీజాలు వేస్తూ అక్షరభ్యాసం చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ.. సకల వేదాలకు, జ్ఞానానికి అధిదేవతయైన సరస్వతిదేవిని పూజించి, అమ్మ వారి దగ్గర అక్షరాభ్యాసం చేయిస్తే పిల్లలు జ్ఞానరాశులు అవుతారని అన్నారు. వాక్శుద్ధి,



మంచి ఆలోచన, ప్రతిభ, ధారణ, ప్రజ్ఞస్ఫురణ శక్తులు కలుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలకు ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిన్సిపాల్ పి.వి.ఆర్.మురళీమోహన్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన పి.డి.ఎస్.యు. 23వ మహాసభ

**- బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద ఫాసిస్టు పద్మవ్యూహాన్ని బద్దలు కొట్టండి**

**- ప్రగతిశీల సమాజ నిర్మాణానికి పోరాడండి**

**- సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య**

**- జెడ్పీ సెంటర్ నుండి భక్త రామాదాస్ కళాక్షేత్రం వరకు భారీ విద్యార్థి ర్యాలీ, బహిరంగ సభ**

ఖమ్మం టౌన్, జనవరి 23(ప్రభాతవార్త):

దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం, ఆర్.ఎస్.ఎస్. సంఘ్ పరివార్ శక్తులు కలిసి దేశానికి బిగిస్తున్న కుల మతోన్మాద ఫాసిస్ట్ పద్మవ్యూహాన్ని బద్దలు కొట్టి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి విద్యార్థి, యువతపైనే ఉన్నదని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలు ఘనంగా ప్రారంభమైనవి. ఈ సందర్భంగా జెడ్పీ సెంటర్ నుండి మయూరి సెంటర్ మీదుగా వేలాది మంది విద్యార్థులు బిగి పిడికిలి జెండాలు చేతబట్టి, జీనా హైతో మర్ నా సిఖోకదం ఫర్ లడ్ నా సికో అని గర్జిస్తూ ఖమ్మం పురవీధుల్లో భారీ విద్యార్థి ర్యాలీ నిర్వహించారు. అనంతరం భక్త రామదాసు కళక్షేత్రంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పృథ్వీ అధ్యక్షతన “విద్యార్థి బహిరంగ సభ“ జరిగింది. ఈ బహిరంగ సభలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు, పి.డి.ఎస్.యు. మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల అశోక్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ సాయిబోలా లు ముఖ్య వక్తలుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగబద్ధ సంస్థలను తన గుప్పిట్లోకి తీసుకొని ప్రజాస్వామిక వాదులను, ప్రశ్నించే గొంతులను, దేశ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 79 సంవత్సరాల స్వాతంత్ర పాలనలో ప్రభుత్వాలు పార్లమెంట్, అసెంబ్లీలో చేసిన చట్టాలు, తీసుకువచ్చిన సంస్కరణలు పేద,




మధ్యతరగతి వర్గాలకు నేటికీ ఉచితంగా నాణ్యమైన సమాన విద్య, వైద్యం అందించడంలో పూర్తిగా విఫలమైనాయని తెలిపారు. దేశంలో ప్రశ్నించే గొంతులను అర్బన్ నక్సల్స్ అనే ముద్ర వేసి, జైలు పాలు చేస్తూ, చిత్రహింసలు పెడుతూ, చివరికి ఆపరేషన్ కగార్ పేరిట అమాయక ,ఆదివాసి గిరిజనులను బూటకపు ఎన్కౌంటర్ల పేరిట హత్యలు చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. దేశంలో మతం ముసుగులో స్త్రీలపై దాడులు, అత్యాచారాలు చేసిన వారిని, బ్యాంకులను కొల్లగొట్టి ప్రజల డబ్బుతో విదేశాలకు పారిపోయిన బడా బాబులకు బిజెపి ప్రభుత్వం రక్షణ కల్పించడం సిగ్గుచేటని తీవ్రంగా దుయ్యబట్టారు. దేశంలో బిజెపి ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం 2020 ని వివిధ రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులు లేకుండానే తీసుకువచ్చి భారతీయ విద్యా రంగాన్ని పూర్తిగా కాషాయకరిస్తూ భావి భారత పౌరులను కుల, మతోన్మాదులుగా మార్చే కుట్రలకు పాల్పడుతోందన్నారు. ప్రపంచ దేశాలు అభివృద్ధిలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో దూసుకుపోతుంటే భారత విద్యార్థి ,యువత శక్తి యుక్తులను నిర్వీర్యం చేస్తూ, దేశంలో బ్రాహ్మణీయ మనువాద తిరోగమన విధానాలను పున ప్రతిష్టించే చర్యలకు ఒడిగడుతున్నారని అన్నారు. నేటి విద్యార్థి ,యువత సమాజంలో పాలకులు తీసుకు వస్తున్న దేశ వ్యతిరేక చర్యలను అడ్డుకోవాలన్నారు. విద్యార్థి అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రగతిశీల సమాజాన్ని స్థాపించుకోవాలని , ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, ఎర్ర అఖిల్ కుమార్, నరేందర్, గణేష్, సహాయ కార్యదర్శి సాయి, సురేష్, వి.వెంకటేష్, రాకేష్, కోశాధికారి మహేందర్, జే.ఎన్.యు.ఢిల్లీ పి.డి.ఎస్.యు. విద్యార్థినేత తిరుపతి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు అంగడి కుమార్, మునిగేల శివ ప్రశాంత్, బి.అజయ్, వి.కావ్య, పి.అనూష, దీక్షి త, సీతారాం, నాగరాజు, సాయి, మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

## వికాస్ స్కూల్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**- చిన్నారులకు ఆశీస్సులు అందించిన స్కూల్ కరస్పాండెంట్ లావణ్య**

ఖమ్మం విద్యా విభాగం జనవరి 23, ప్రభాతవార్త:



ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ సమీపంలో ఉన్న వికాస్ స్కూల్ లో వసంత పంచమి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. పాఠశాలలో శుక్రవారం ఈ వేడుకలు వైభవంగా నిర్వహించారు. చిన్నారులతో కలిసి స్కూల్ కరస్పాండెంట్ లావణ్య సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు మంగళకరంగా నిర్వహించి అనంతరం చిన్నారులకు అక్షరాలు దిద్దించి అక్షరాభ్యాస క్రతువును జరిపారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ లావణ్య మాట్లాడుతూ... వసంత పంచమి సందర్భంగా చిన్ననారులకు అక్షరాభ్యాసం చేయటం శుభ సూచకమని అన్నారు. చిన్నారులకు ప్రతి సంవత్సరం ఈ వేడుకల సందర్భంగా అక్షరాభ్యాస ఉత్సవాన్ని తమ



పాఠశాలలో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ వేడుకల్లో చిన్నల్లులకు తమ ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులుతల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అత్యంత భక్తిశ్రద్ధలతో గోటి తలంబ్రాలు కార్యక్రమం

పినపాక, ప్రభాతవార్త, జనవరి 23:

శ్రీరామనవమి సందర్భంగా భద్రాచల రాములవారి కళ్యాణ మహోత్సవానికి గోటితలంబ్రాల సేకరణలో భాగంగా మండల పరిధిలోని పలు ఆలయాలలో భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో గోటి తలంబ్రాలను స్వయంగా వలిచి సేకరించడం జరుగుతుంది. మల్లారం కొత్తరెడ్డిపాలెం, పినపాక రామాలయంలో గోటి తలంబ్రాలు వలిచే కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిర్వాహకులు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా గోటి తో తలంబ్రాలు వలిచి, అనంతరం పాదయాత్రగా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకునే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంతో గ్రామలలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆయా ఆలయ పూజారులు, భక్తులు గట్ల సుబ్బులు, ధనలక్ష్మి, తిరుపతమ్మ, శ్వేత, గౌతమి, తదితరులు పాల్గొన్నారు.






## ఎక్స్ లెంట్ పాఠశాలలో ఘనంగా వసంతపంచమి వేడుకలు

– చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించిన ప్రిన్సిపాల్ లెనిన్

అశ్వాపురం, ప్రభాతవార్త, జనవరి 23 :




జ్ఞానం, వాక్కు, విద్య మొదలైన శక్తులే సరస్వతి మాత అని ఎక్స్ లెంట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ లెనిన్ విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం అశ్వాపురం లోని ఎక్స్ లెంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ లెనిన్ విజయ్ కుమార్ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసంత పంచమి వేడుకల్లో పండితుల మంత్రోచ్చారణల మధ్య తల్లిదండ్రులు చిన్నారులు భక్తిశ్రద్ధలతో అక్షరాభ్యాసం నిర్వహించామని మండలంలోని అన్ని గ్రామాల నుంచి తల్లిదండ్రులు అత్యధికంగా పాల్గొన్నారని అన్నారు. కార్యక్రమానంతరం నూతనంగా చేరిన విద్యార్థినీ విద్యార్థులకు పలకలు, పుస్తకాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## క్లస్టర్లో సీఎం కప్ క్రీడలు ప్రారంభం

పినపాక ప్రభాతవార్త, జనవరి 23:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. మండల పరిధిలోని జానంపేట గ్రామంలో సర్పంచ్ పూనెం ఉమా మహేశ్వరీ, ఉపసర్పంచ్ రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి కొమరం నాగయ్య హాజరై క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత గ్రామల నుంచి పట్టణ స్థాయి వరకు క్రీడల్లో రాణించి తల్లిదండ్రులకు, పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సిఎం కప్ క్రీడలను స్థానిక యువత సద్వినియోగం చేసుకొని గ్రామ స్థాయి నుంచి మండల, నియోజకవర్గం, జిల్లా స్థాయి వరకు తమ ప్రతిభను చూపాలని తెలిపారు. క్రీడల వలన స్నేహభావం పెరుగుతుందని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు ఇవి దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు కె. విజయలక్ష్మి, ఇ బయ్యారం పీడీ బి. వీరన్న, జానంపేట వార్డు సభ్యులు పొనుగోటి చందర్ రావు, కంబ్బాకు రమేష్, వాసం కుమార్, అత్త లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేష్, గ్రామ పెద్దలు, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

– అశ్వాపురం సిఐ జి.అశోక్ రెడ్డి

అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 23:



మండలంలోని గోదావరి పరివాహక ప్రాంతం నుండి ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా ఇసుక రవాణా చేస్తే వాటి వాహనాలను సీజ్ చేసి కఠినచర్యలు తీసుకుంటామని అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి అన్నారు. గోదావరి నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని తెలుసుకొని శుక్రవారం జేసీబీ సహాయంతో చింతిర్యాల గోదావరి రేవు వద్ద ఇసుక ర్యాంపు లోకి ఇసుక రవాణా కోసం ట్రాక్టర్లు వెళ్లకుండా కందకం తవ్వించారు. ప్రజలెవరికైన ప్రభుత్వ పరమైన నిర్మాణాల కోసం ఇసుక అవసరమైతే అనుమతులు తీసుకొని పొందాలని, ఈ కందకాన్ని సంబంధిత ప్రభుత్వ శాఖల అనుమతులు పొందకుండా ఎవరైనా పూడ్చి అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నిరక్ష్యంల్లో డ్రైవింగ్ తోనే ప్రమాదాలు

– పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

– ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

– మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 23:

ఎక్కువ ప్రమాదాలు నిరక్ష్యల్ల డ్రైవింగ్ తోనే జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, అతివేగంగా డ్రైవింగ్ చేయవద్దని, నిరక్ష్యల్లగా ఉండవద్దని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు కిన్నెర కళ్యాణ మండపంలో మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రత మాసోత్సవాలు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అందరు బాగుండాలనేదే ప్రభుత్వ లక్ష్యమని ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు మంచి మార్గంలో ప్రయాణం చేయాలని, ఏ మాత్రం నిరక్ష్యల్ల చేసిన ప్రాణ నష్టం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం మణుగూరు డిఎస్పి వి. రవీంద్రారెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని మణుగూరు డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి అన్నారు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనల పాటించాలన్నారు. ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపొద్దని అన్నారు. ఎక్కువ ప్రమాదాలు అతివేగం వల్లనే జరుగుతున్నాయని, డ్రైవింగ్ చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఏ మాత్రం నిరక్ష్యల్ల అసలు చేయవద్దని అన్నారు. తొలుత రోడ్డు భద్రతపై అన్ని విభాగాల డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సిఐ పాటి నాగబాబు, ఎస్సైలు నగేష్, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 23:



అశ్వాపురం మండలంలో గొల్లగూడెం గ్రామంలో ఉప సర్పంచ్ బొల్లినేని గణేష్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నేతాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి స్వాతంత్ర్య పోరాటంలో వారు చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. స్వాతంత్రం ఎవరో ఇచ్చేది కాదు, పోరాటంతోనే సాధించుకోవాలని బలంగా నమ్మి ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించిన స్వాతంత్ర్య సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని, దేశభక్తి, ధైర్యం, పోరాట పటిమ, క్రమశిక్షణే ఆయన జీవన విధానమని, నేతాజీ చూపిన పోరాట మార్గం నేటికీ ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు రాసాల రామయ్య, రాసాల కొమరయ్య, తోట సత్యనారాయణ, పోతురాజు ముత్తయ్య, రాసాల రమేష్, దోసపాటి చింటూ, మునుకోటి ప్రమీల, జటంగి నగేష్, గజ్జి లోహిత్, డిస్ రవి, జెట్టి మధు, జక్కుల మనోజ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

– మణుగూరులో రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మించే అన్నారం-బెస్తగూడెం సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పాయం



**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 23:** అన్ని రకాల అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మణుగూరు మున్సిపాలిటీని అభివృద్ధిలో అగ్ర భాగాన నిలబెడతానని పినపాక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం నుంచి బెస్తగూడెం వరకు సుమారు రూ.2 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించబోయే సిసి రోడ్డు పనులకు, అన్నారం నుంచి కట్టు మల్లారం వరకు సుమారు రూ.10 లక్షల అంచనా వ్యయంతో నిర్మించబోయే గ్రావెల్ రోడ్డు, మణుగూరు శివాలయం వద్ద రూ. 6లక్షల వ్యయంతో నిర్మించే గ్రావెల్ రోడ్డు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు పనులకు శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం అనంతరం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ లో 22 మంది లబ్ధిదారులకు రూ , 7.80 లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ మణుగూరు పట్టణంతో పాటు పరిసర గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రజలకు సౌకర్యవంతమైన రహదారి వసతులు కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. మౌలిక వసతుల అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. మునుపెన్నడూ లేని విధంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ఐవిఎన్ ప్రసాద్, డీటీ రామారావు , టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ సైదులు, గుత్తుల హరి కృష్ణ, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలమూరి రాజు, దొబ్బలవెంకటప్పయ్య, ఎస్. గణేష్ రెడ్డి, సామా శ్రీనివాస్ రెడ్డి, మాదాడి రాజేష్ జీవి, పాతూరి వెంకన్న ఐతనబోయిన సతీష్, సిరియాల చైతన్య నాయుడు గారు, పల్లం నాగేశ్వరావు, బత్తుల శ్రీనివాస రావు, గుండారపు వేణు కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మేడారం జాతరకు సిద్ధమైన ఇల్లందు బస్టాండ్

### - భక్తులకు టీజీఎస్ ఆర్టీసీ శుభవార్త

ఇల్లందు అర్బన్, జనవరి 23, ప్రభాతవార్త:



సమ్మక్క-సారలమ్మ మహాజాతర నేపథ్యంలో మేడారానికి వెళ్లే భక్తులకు టీజీఎస్ ఆర్టీసీ శుభవార్త తెలిపింది. టీజీఎస్ ఆర్టీసీ ఖమ్మం జిల్లా మేనేజర్ ఏ. సరి రామ్ ఆదేశాల మేరకు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఖమ్మం నూతన బస్టాండ్ నుంచి ఇల్లందు, గుండాల మీదుగా మేడారానికి 10 ప్రత్యేక బస్సులు, అలాగే ఇల్లందు నుంచి గుండాల మీదుగా మేడారానికి 31 బస్సులు నడపాలని నిర్ణయించారు. ఈ ఏర్పాట్లలో భాగంగా ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ ఇల్లందు బస్టాండ్ పరిసరాల్లోని ఖాళీ స్థలాన్ని పరిశీలించి, డోజర్ సహాయంతో స్థలాన్ని శుభ్రం చేయించారు. భక్తులకు



ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా అంటువ్యాధుల నివారణ కోసం శానిటైజేషన్ చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను డిపో మేనేజర్ శివప్రసాద్ కలిసి కోరారు. అవసరాన్ని బట్టి బస్సుల సంఖ్యను మరింత పెంచేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు.

### - చార్జీ వివరాలు:

ఖమ్మం నుంచి వయా ఇల్లందు, గుండాల మీదుగా మేడారం వరకుపెద్దలకు: ..360 ఇల్లందు నుంచి గుండాల మీదుగా మేడారం వరకు పెద్దలకు: ..270ఆర్టీసీ బస్సులన్నీ సమ్మక్క-సారలమ్మ గద్దెలకు అత్యంత సమీపం వరకు వెళ్లేలా ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఇక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కింద ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కూడా అందుబాటులో ఉంటుందని ప్రకటనలో స్పష్టం చేశారు.

## జూనియర్ కళాశాలలో పేరెంట్స్ మీటింగ్

టేకులపల్లి జనవరి 23 ప్రభాతవార్త :



టేకులపల్లి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల తల్లిదండ్రులతో అధ్యాపకులు సమావేశం నిర్వహించి పిల్లల ప్రగతి నివేదికను తల్లిదండ్రులకు వ్యక్తపరిచారు కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతి కోసం నిరంతరం అధ్యాపక బృందం శ్రమిస్తుందని తెలిపారు జూనియర్ కళాశాలలో చదువుకొని ప్రగతి సాధించిన పూర్వ విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

## గ్రావిటీ స్కూల్ లో వసంత పంచమి

టేకులపల్లి జనవరి 23 ప్రభాతవార్త:



టేకులపల్లి మండల గ్రావిటీ స్కూల్ లో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బోడ పూనియా నాయక్ పాల్గొని పిల్లలతో అక్షరాభ్యాసం చేయించారు చదువుల తల్లి సరస్వతి దేవి అనుగ్రహం ఉంటే విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

టేకులపల్లి జనవరి 23 ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనయుడు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం రాత్రి టేకులపల్లి సెంటర్ లో వైభవంగా టిడిపి నాయకులు అభిమానులు జరుపుకున్నారు. సీనియర్ నాయకుడు టేకులపల్లి టిడిపి మండల కార్యదర్శి గుడిపూడి మోహన్ రావు నాయకులు అభిమానులతో కలిసి 10 కేజీల భారీ కేకును కట్ చేశారు అందరికీ కేకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. టపాసులు బాణాసంచా కాల్చి జై లోకేష్ జై టిడిపి అంటూ కేరింతల కొడుతూ ఆనందోత్సాహాలతో నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. నారా లోకేష్ పుట్టినరోజు వేడుకతో టేకులపల్లి సెంటర్ సందడి నెలకొంది. భారీగా అభిమానులు ఈ వేడుకలకు తరలివచ్చారు . ఈ కార్యక్రమంలో గుడిపూడి కృష్ణయ్య, కూచిపూడి నాగయ్య, ఏపూరి సీతయ్య, గజ్జల రామ్ శేఖర్, బొగ్గారపు అజయ్, సామినేని సతీష్, నంబూరి అనిల్, రాయల రాజేష్, నెల్లూరి శ్రీనివాస్, కాగితల వెంకటరమణాచారి, నల్లమోతు నరేష్, బి. చందు, మూడ్ కృష్ణ, బోడ హిమ సాయి, తోటకూరి సతీష్, కందుల సందీప్, వట్టం నాగేందర్, జోగా సాయి, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జూలూరుపాడు రేంజ్‌లో అటవీ జంతుగణన

జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 23:



నాలుగు ఏళ్లకు ఒకసారి జరిగే ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ ( ఏఐటీఈ ) జూలూరుపాడు అటవీ రేంజ్ ప్రాంతాల్లో ముమ్మరంగా కొనసాగుతుంది. రేంజ్ పరిధిలోని బేతాళపాడు, పాపకొల్లు, రాజారావుపేట, వినోబానగర్, సూరారం, గుండెపుడి, నల్లబండబోడు అటవీ ప్రాంతంలో శాస్త్రీయ పద్ధతిలో అటవీ అధికారులు జంతుగణన చేస్తున్నారు. మూడు రోజులపాటు మాంసాహార జంతువుల గణన అనంతరం మరో మూడు రోజులపాటు శాఖాహార జంతువుల గణన చేపట్టనున్నారు. అటవీ జంతు గణన ప్రక్రియ ఈనెల 20వ తేదీన ప్రారంభం కాగా 26న ముగియనుంది. చిరుతపులులు, ఎలుగుబంటి, నీల్ గాయి, కొండ గొర్రె, నెమళ్లు తదితర జంతువుల పాదముద్రలు, విసర్జితాలు, జంతువుల వెంట్రుకలు, గోళ్ళు, తదితరాలను అటవీ ప్రాంతాల్లో పరిశీలన చేస్తున్నారు. అడవి జంతువుల కోసం అటవీశాఖ ఆయా ప్రాంతాల ఉద్యోగులు తెల్లవారుజాము నుంచే అడవుల్లో గణన ప్రక్రియను ప్రారంభిస్తున్నారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో డిఆర్ఓ నాసూర్ బీ, సెక్షన్ ఆఫీసర్ మల్లయ్య, బీట్ ఆఫీసర్లు రేఖ, చరణ్, శరత్, విజయలక్ష్మి, రహీం పలువురు అటవీ ఉద్యోగులు జంతుగణన కార్యక్రమంలో పాల్గొంటున్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## వేతనాలు రాక సొసైటీ సిబ్బంది ఇబ్బందులు : ఇఫ్టు టీయుసిఐ

ఇల్లందు అర్బన్, జనవరి 23, ప్రభాతవార్త:



సకాలంలో వేతనాలు రాక సొసైటీలో పనిచేస్తున్న సిబ్బంది తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఇదే కారణంతో సదానంద ఆత్మహత్యకు పాల్పడ్డారని ఇఫ్టు టి యు సి ఐ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ, ఉమ్మడి జిల్లాలో 500 మంది కార్మికులు ఈ సొసైటీలో అత్యంత కీలకంగా గొడ్డు చాకిరీ చేస్తూ పనిచేస్తున్నారని అన్నారు. గత మూడు నెలలుగా వారికి వేతనాలు అందడం లేదని ఆవేదన చెందారు. కుటుంబాలు గడవక అప్పులు చేసి తెచ్చిన అప్పులు కట్టలేక మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నారని వారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నో హామీలతో ముఖ్యమంత్రి అయి కనీసం జీతాలు ఇవ్వలేనటువంటి దౌర్భాగ్య పరిస్థితిలో ఉన్నదని అన్నారు. సదానందం 30 సంవత్సరాల నుండి 7,000 జీతంతో పనిచేశారన్నారు. 2023లో జీవో నెంబర్ 44 ద్వారా రెగ్యులర్ అయ్యారని అన్నారు. కుటుంబ యజమాని చనిపోవడంతో ఆ కుటుంబం దిక్కులేనిది అయిందన్నారు. సదనందానికి ఇద్దరు కొడుకులు ఇద్దరు కొడుకులు ఉన్నారని ఈ జీతం మీదనే వారి కుటుంబాన్ని పోషిస్తున్నారని అన్నారు. సొసైటీ ఉన్నటి ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని ఆ కుటుంబంలో ఒకరికి వెంటనే ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తనకు రావాల్సిన ఇతర బెనిఫిట్స్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు దహన సంస్కారాలకు సొసైటీ నుండి 15, వేల రూపాయలు మేనేజర్, నాగరాజు సీతక్ వీరలాల్ సిబ్బంది. కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కిన్నెర నర్సయ్య సిపిఐఎంఎల్, న్యూ డెమోక్రసీ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు నాయకులు, మాజీ సర్పంచ్ సంతు మోతిలాల్, ఐఎఫ్టియు సీనియర్ రాష్ట్ర నాయకులు నాయకులు ఎండి రాసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ వినోద్‌కి ఘన సన్మానం

ఇల్లందు అర్బన్, జనవరి 23, ప్రభాతవార్త:



మాజీ పార్లమెంట్ సభ్యుడు ఉద్యమ నేత బోయినపల్లి వినోద్ కుమార్ ని టిఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఇల్లందు పట్టణం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దిండిగల రాజేందర్ టి జి బి కే ఉపాధ్యక్షులు రంగనాథ్ సార్ టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు న్యాయవాది సువర్ణపాక సత్యనారాయణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాదిగ జేఏసీ అధ్యక్షులు ఆదూరి రవి రామ్ లాల్ పాసి మామిడి సత్య ప్రకాష్ న్యాయవాది కీర్తి కార్తిక్ న్యాయవాది వాసు సీనియర్ న్యాయవాది పీ బాలకృష్ణ తదితరులు పాల్గొని ధన్యవాదాలు తెలియజేశారు.

## బ్రహ్మంగారి ఆలయంలో అక్షరాభ్యాసాలు

టేకులపల్లి జనవరి 23 ప్రభాతవార్త :

టేకులపల్లి మండల కేంద్రం లో ని బ్రహ్మంగారి ఆలయంలో వసంత పంచమి పర్వదిన సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు శ్రీ భవాని శంకర స్వామి సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో కొలువుదిరిన సరస్వతి అమ్మవారి సాక్షి గా తమ పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు.

## అసెంబ్లీలో కార్మికుల సమస్యలను చర్చిస్తా:ఎమ్మెల్యే

**దమ్మపేట, జనవరి 23 ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తా అని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. శుక్రవారం దమ్మపేట మండలం మందలపల్లి సెంటర్‌లో పారిశుధ్య



కార్మికులు పరిసరాల పరిశుభ్రతలో భాగంగా వీధులను శుభ్రం చేస్తున్న సందర్భంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చీపురు పట్టుకుని రోడ్ల వెంట చెత్తను తొలగిస్తూ శుభ్రత పనుల్లో భాగస్వాములయ్యారు. పారిశుధ్య కార్మికులు గ్రామాల పరిశుభ్రత కోసం చేస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమని తెలిపారు. ఎండా వానా తేడా లేకుండా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు కార్మికులు చేస్తున్న కృషికి ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం పారిశుధ్య కార్మికులతో కాసేపు ముచ్చటించి వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అసెంబ్లీ వేదికగా ప్రస్తావిస్తానని వారికి భరోసా కల్పించారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం

**అశ్వారావుపేట అర్బన్, జనవరి 23 ప్రభాతవార్త:**



ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని అశ్వారావుపేట మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ బి నాగరాజు ఆధ్వర్యంలో ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పేట పురపాలక కార్యాలయంలో మై ఇండియా మై ఓటు కార్యక్రమం జరిపి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ నాగరాజు మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు వేయడంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## ఏరియా ఆసుపత్రి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

**అశ్వారావుపేట రూరల్, జనవరి 23 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శుక్రవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులచేత మొక్కలు నాటించి పిల్లలకు హెల్త్ ఎడ్యుకేషన్ పై అవగాహన కల్పించారు. ఈ హెల్త్ ఎడ్యుకేషన్ లో పిల్లలకు ఆహార అలవాట్లు, వ్యక్తిగత శుభ్రత మీద పిల్లలకు అవగాహన కల్పించారు. తదుపరి పిల్లలకు స్వచ్ భారత్ మీద వ్రాత పూర్వక పరీక్షలు నిర్వహించి వారికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నర్సింగ్ ఆఫీసర్స్ దుర్గ భవాని, ఆశవర్ధిని, సీత, మంగతయమ్మ, వీరాకుమారి హైస్కూల్ ప్రధనోపాధ్యారాలు హరిత, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## రంగువారిగూడెంలో రెవెన్యూ గ్రామ సభ

**దమ్మపేట, జనవరి 23 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రంగువారిగూడెం గ్రామంలో శుక్రవారం రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హాజరై



మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన డిజిటల్ సర్వే విధానంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ గ్రామసభల ప్రధాన ఉద్దేశం అని అన్నారు. డిజిటల్ సర్వే ద్వారా భూముల వివరాలు స్పష్టంగా నమోదు అవుతాయని రైతులకు భవిష్యత్తులో భూవివాదాలు లేకుండా పారదర్శకంగా రెవెన్యూ వ్యవస్థ ఉంటుందని తెలిపారు. ప్రతి రైతు తన భూమికి సంబంధించిన వివరాలను పరిశీలించుకోవాలన్నారు. లోటుపాట్లు ఉంటే అధికారులకు తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ డిజిటల్ సర్వే విధానం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గ్రామ ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విద్యార్థుల్లో ఆలోచన విధానాన్ని పెంపొందించాలి:ఎమ్మెల్యే

**దమ్మపేట, జనవరి 23 ప్రభాతవార్త:**

విద్యార్థుల్లో దాగి ఉన్న శాస్త్రీయ ఆలోచన విధానాన్ని మరింత పెంపొందించాలని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రం దమ్మపేట సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యం ప్రత్యేకంగా నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ఎమ్మెల్యే జారె పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ శాస్త్రీయ ప్రాజెక్టులను ఆసక్తిగా పరిశీలించారు. చిన్న వయసులోనే విద్యార్థులు చూపిన సృజనాత్మకత శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని ప్రత్యేకంగా ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలన్నారు. పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ఇలాంటి సైన్స్ ఫెయిర్ కార్యక్రమాల ద్వారా ప్రయోగాత్మక జ్ఞానం సంపాదించాలన్నారు. శాస్త్ర సాంకేతిక విద్య అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని విద్యార్థుల ప్రతిభను వెలికి తీసే కార్యక్రమాలను మరింత ప్రోత్సహిస్తామన్నారు. పాఠశాల యాజమాన్యం ఈ విధమైన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి, మందలపల్లి సర్పంచ్ గుజ్జుల శ్రీనివాసరావు, దిశా కమిటీ సభ్యురాలు సొంగా ఏసుమణి, చిన్నంశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా లక్ష్మీ గణపతి హోమం

**దమ్మపేట రూరల్ జనవరి 23 ప్రభాత వార్త :**

లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పెద్ద గొల్లగూడెం పార్కలగండి వెళ్లే మార్గంలో గల విజయ గణపతి దేవాలయంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు అంకత ఉమామహేశ్వరరావు దంపతులు లక్ష్మీ ్మ గణపతి హోమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద గొల్లగూడెం పంచాయతీలోని 60 మంది వృద్ధులకు రగ్గులను పంపిణీ చేశారు. తదనంతరం అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ దారా యుగంధర్, సెక్రటరీ రాసూరి వేణుగోపాలరావు, కక్కిరాల రమేష్, పసుమర్తి రామభద్రం, దారా శ్రీనివాసరావు, పసుమర్తి వీరేశ్వర రావు, దారా మాధవరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




## రోడ్డు భద్రతపై కార్మికులకు అవగాహన

**దమ్మపేట రూరల్ జనవరి 23 ప్రభాతవార్త :**

రోడ్డు భద్రతపై అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ కార్మికులకు సీఐ



నాగరాజు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవింగ్ చేసేటప్పుడు సీటు బెల్ట్ ధరించాలని, తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలియజేశారు. జాగ్రత్తలు ప్రారంభించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. కార్యక్రమంలో దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, పామాయిల్ ఫ్యాక్టరీ మేనేజర్ నాగబాబు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ సర్వేపై ప్రజలకు అవగాహ ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జారె

**దమ్మపేట రూరల్ జనవరి 23 ప్రభాతవార్త :**

దమ్మపేట మండలం రంగువారిగూడెం గ్రామంలో రెవెన్యూ గ్రామసభను పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య



అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన డిజిటల్ సర్వే విధానంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.డిజిటల్ సర్వే ద్వారా భూముల వివరాలు స్పష్టంగా నమోదు అవుతాయని రైతులకు భవిష్యత్తులో భూవివాదాలు లేకుండా పారదర్శకంగా రెవెన్యూ వ్యవస్థ ఉంటుందని తెలిపారు. ప్రతి రైతు తన భూమికి సంబంధించిన వివరాలను జాగ్రత్తగా పరిశీలించుకోవాలన్నారు. లోటుపాట్లు ఉంటే అధికారులకు తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ డిజిటల్ సర్వే విధానం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గ్రామప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ గ్రామసభలో ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, రెవెన్యూ అధికారులు, స్థానిక సర్పంచ్ దానపు శివ, మారప్పగూడెం సర్పంచ్ పూణ్నే వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన భవనాల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా టౌన్ జనవరి 23 (ప్రభాతవార్త)

వైరా లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవతో సుమారు మూడు కోట్ల రూపాయల నిధులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేయడంతో నూతన భవనాల నిర్మాణానికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ భూమి పూజ చేశారు. జూనియర్ కళాశాల లో 18 నూతన తరగతి గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే రామదాసు నాయక్ భూమి పూజ చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ కళాశాల అధ్యాపకులు గతంలో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావడంతో ఇదే కళాశాలలో చదువుకున్న స్థానికుడైన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను ఒప్పించి అదనపు తరగతి నిర్మాణానికి మూడు కోట్ల రూపాయలు మంజూరు చేయించానని శుక్రవారం భూమి పూజ చేయడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడిందని విద్యార్థినీ విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. ప్రజా పాలనలో విద్యాభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని విద్యార్థిని విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో ఈ ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తుందని గతంలో లేనివిధంగా హాస్టల్లో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు మేస్చార్జీలు కాస్మటిక్ చార్జీలు పెంచిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహించడం సంతోషంగా ఉందని గతంలో ప్రాథమిక పాఠశాల స్థాయిలో మాత్రమే పేరెంట్స్ కమిటీలు ఉండేవని సమావేశాలు జరిగేయమని అందుకు భిన్నంగా ఈ ప్రభుత్వంలో జూనియర్ కళాశాల చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించడం ఆనందంగా ఉందని దీనివల్ల విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు ఒక చక్కటి మార్గం ఏర్పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే వారు గతంలో అనేక ఇబ్బందులు పడ్డారని తాను కూడా కటిక నేలపై పడుకుని చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. అందుకు భిన్నంగా ఇప్పుడున్న ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అనేక రకాల సౌకర్యాలు కల్పిస్తుందని కార్పొరేట్ కళాశాలల స్థాయికి ధీటుగా వైరాలో 200 కోట్ల రూపాయల ఖర్చుతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల ప్రారంభం కాబోతుందని అది వైరాకే తలమానికంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకొని జీవితంలో స్థిరపడిన పలువురు విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సన్మానించారు. ఇదే కళాశాలలో చదువుకుని డాక్టర్ గా. సివిల్ ఇంజనీర్లుగా. సాఫ్ట్వేర్ రంగాలలో స్థిరపడిన పలువురు విద్యార్థిని విద్యార్థులను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి కట్ల రంగన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సి రెడ్డి. పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు. విద్యా కమిటీ చైర్మన్ బుడిగి సునీత. పాలేటి నరసింహారావు ధర్నా రాజశేఖర్, పమ్మి అశోక్. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జిల్లా విద్యాశాఖ అధికారులు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.






# డ్రైవింగ్ చేసే ముందు కుటుంబ సభ్యులను మర్చిపోకండి

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించండి

## వైరా ఏసిపి వసుంధరా యాదవ్

తల్లాడ, జనవరి 23, ప్రభాతవార్త

డ్రైవింగ్ చేసే ముందు ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులు ఉన్నారనే విషయాన్ని గ్రహించాలని వైరా ఏసిపి వసుంధరా యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించిన అనంతరం రింగ్ రోడ్డు సెంటర్లో వైరా సీఐ వై. వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో పిల్లల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే సమయంలో హెల్మెట్ ధరించాలని, కారులో డ్రైవింగ్ చేసేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని కోరారు. ప్రధానంగా యువతీ యువకులు డ్రైవింగ్ చేసే ముందు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని కోరారు. డ్రైవింగ్ చేసే సమయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా మీతో పాటు ఎదుటి వారు కూడా కుటుంబాలకు దూరమవుతారనే విషయాన్ని కూడా గ్రహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఎన్. వెంకటకృష్ణ, వెంకటేష్, పాఠశాలల యాజమాన్యాలు, పోలీస్ సిబ్బంది, హోటల్ వ్యాపారి సరికొండ రమణమ్మ, జక్కంపూడి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

**రింగ్ రోడ్డు సెంటర్లో ఆకర్షణగా ర్యాలీ...**

రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా దాదాపు కిలోమీటర్ మేరకు విద్యార్థినీ విద్యార్థులు నినాదాలు చేసుకుంటూ రింగ్ రోడ్డుకు చేరుకున్నారు. రింగ్ రోడ్డు సెంటర్లో ర్యాలీ ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమం విజయవంతంలో ఎస్సై ఎన్. వెంకట కృష్ణ, కళాశాలల యాజమాన్యాలతో మాట్లాడి కార్యక్రమం విజయవంతంలో కీలక పాత్ర పోషించారు.




# రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా టౌన్ జనవరి 23 (ప్రభాత వార్త)

వైరా రింగ్ రోడ్డు సెంటర్ నందు రవాణా శాఖ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు రోడ్డు ప్రమాదాల నివారణకై అవగాహన కార్యక్రమాన్ని మానవహారం ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాందాస్ నాయక ప్రారంభించారు. వైరా రవాణా శాఖ అధికారి వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ రోడ్డుభద్రత అవగాహన కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని ప్రయాణించండి జీవించండి. అని నినాదంతో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని. ట్రాఫిక్ రూల్స్ అందరూ పాటిస్తే ఎటువంటి ప్రమాదాలు జరగమని ఆయన అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఆయన తెలిపారు. ప్రమాదాలు నివారిస్తే ప్రతి కుటుంబం ఆనందంగా ఉంటుందని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఏ వరప్రసాద్. వెంకన్న. పి సి సి కార్యదర్శి కట్ల రంగన్న,. మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు. మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సి రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు. పాలేటి నరసింహారావు, పమ్మి అశోక్ ధర్నా రాజశేఖర్. కట్ల సంతోష్, చెరుకూరి కిరణ్. మిట్టపల్లి నాగి. ఎడ్లపల్లి వీరయ్య పెద్దప్రోలు లక్ష్మయ్య. తదితరులు పాల్గొన్నారు.



# గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఎవరు అధైర్య పడొద్దు

# కలిసి మెలిసి పనిచేయాలి పార్టీ కోసం కృషి చేయాలి

## వైరా మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా

## ఎగరాలిమాజీ మంత్రిపువ్వాడ అజయ్ కుమార్

వైరా టౌన్ జనవరి 23 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని శుక్రవారం త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మిట్టపల్లి గార్డెన్స్ నందు బీఆర్ఎస్ సన్నాహక సమావేశం మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి మెజారిటీ స్థానాలు కైవసం చేసుకునేలాగా కృషిచేయాలని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి వైరా మున్సిపాలిటీపై బీఆర్ఎస్జెండా ఎగురవేయాలని అన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రజా పథకాలే బీఆర్ఎస్ పార్టీకి ప్రధాన బలమని ఆయన తెలిపారు. రైతుబంధు, రైతు బీమా, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, దళిత బంధు, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, 24 గంటల ఉచిత విద్యుత్, కేసీఆర్ కిట్టు, వృద్ధులకు 2000రూపాయలు, వికలాంగులకు 4000 రూపాయలు పెన్షన్ల వంటి చారిత్రాత్మక పథకాలు ప్రజల జీవితాల్లో పెనుమార్పులు తీసుకొచ్చాయని ఆయన గుర్తు చేశారు. ఈ పథకాలను ప్రజలు మర్చిపోలేరని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలను తెలియజేస్తూ ఓట్లు అడగాలని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అడగాలన్నారు. పట్టణంలో ఎటు చూసినా బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తాయి తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత వైరా లో అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేశారన్నారు. పెన్షన్లు పెంచుతామని చెప్పి, తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేసింది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరు గ్యారెంటీలు కార్డుతో ప్రజలను మోసం చేశారని ఎన్నికల్లో ప్రతి గడపగడపకు ఈ మోసాల గురించి వివరించాలని ఆయన సూచించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడుతోందని తప్పుడు కేసులతో వేధించాలని చూస్తుందని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే విచారణ పేరుతో కేటీఆర్ ను హరీష్ రావును వేధిస్తున్నారని ఆయన అన్నారు. తెలంగాణ తీసుకు వచ్చిన మహానీయుడు కేసీఆర్ అని అలాంటి వ్యక్తిని పట్టుకొని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి బూతులు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. రాబోయే రెండు సంవత్సరాల తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం రావటం ఖాయమని కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ, మాజీ శాసనసభ్యులు బానోతు చంద్రావతి, జిల్లా నాయకులు లకావత్ గిరిబాబు, బచ్చు విజయకుమార్, పగడాల నాగరాజు, వీరు నాయక్, ఎల్లంకి సత్యనారాయణ, బానోతు మంజుల, కట్టా కృష్ణ ర్జున్ రావు, వనమా విశ్వేశ్వరరావు, పోట్ల శ్రీనివాసరావు, షేక్ లాల్ అహ్మద్, పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, మాజీ కౌన్సిలర్లు మాదినేని సునీత, దారెల్లి పవిత్ర కుమారి, నాయకులు మాదినేని దుర్గాప్రసాద్, నూకల శ్రీనివాసరావు, నూకల ప్రసాదరావు, కొల్లా రాంబాబు, మిట్టపల్లి నాగేశ్వరరావు, కొణతాలపల్లి సుబ్బారావు, వజినేపల్లి చక్రవర్తి, దొంతబోయిన వెంకటేశ్వర్లు, తిరుపతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





## వార్త దిన పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మట్టా దయానంద్

**కల్లూరు, జనవరి 23, ప్రభాతవార్త:**

కల్లూరు మున్సిపల్ పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామంలో పెద్ద బోయిన నరసింహారావు గృహము నందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ వార్త నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మట్టా దయానంద్ మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలను వెలికితీసి ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా పనిచేస్తున్న వార్తా పత్రిక యాజమాన్యమునకు కల్లూరు మండల రిపోర్టర్ కాకిత రామారావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు పెద్ద పోయిన నరసింహారావు, సాయి ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాల చౌదరి, పెద్ద కోరుకొండి సర్పంచ్,దేవర నాగమణి, పేరువాంచ సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి, పెద్ద కోరుకొండి ఉపసర్పంచ్, వాడపల్లి చిన్న కాంతమ్మ, ఆళ్లకుంట నరసింహారావు, ధరావత్ మోహన్, బానోతు హథిరాం, బందెల రాధాకృష్ణ మూర్తి, తాండూ



రాములు, కిష్టంశెట్టి కొండలు, బుర్రి వీరయ్య, జక్కు కృష్ణయ్య పెద్ద బోయిన విజయ్ మాడిశెట్టి శీనువాసరావు, బంక ఎంకటి, రంగు లక్ష్మణరావు, బోగోలు కృష్ణయ్య, రాచ బంటి శీను, మొదలగువారు పాల్గొన్నారు.

## అధిష్టాన నిర్ణయమే శిరోధార్యం...

- 19వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి జయ రాణి సతీష్
- రూ.5లకే మినరల్ వాటర్
- శాంతినగర్ వాసులకు ఫ్రీజర్ బాక్స్ ఏర్పాటు
- దోబీ ఘాట్ బ్రిడ్జి పునః నిర్మాణం
- ప్రజల మద్దతు కోరుతున్న ఖమ్మంపాటి జయ రాణి సతీష్

**కల్లూరు, జనవరి 23, ప్రభాతవార్త:**

అధిష్టాన నిర్ణయమే శిరోధార్యం అని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే కౌన్సిలర్ బరిలో ఉంటానని జయరాణి సతీష్ అన్నారు. కల్లూరు మున్సిపాలిటీలోని 19 వ వార్డు నుండి అధికార పార్టీ కాంగ్రెస్ బీఫామ్ ఆశిస్తూ పోటీలో ఉన్న కౌన్సిలర్ అభ్యర్థిని ఖమ్మంపాటి జయ సతీష్ ఓటర్లకు స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని హామీగా ఇచ్చారు. తనను గెలిపిస్తే ప్రభుత్వ సహకారంతో మరియు సొంత ఖర్చులతో ప్రజల సమస్యలను పరిష్కరించి వార్డులోని ఓటర్లకు ఇచ్చిన హామీలను



తప్పకుండా నెరవేరుస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వార్డు సభ్యుల సౌకర్యార్థం ఆర్ ఓ ఆర్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయించి ఐదు రూపాయలకే 20 లీటర్ల మంచినీళ్లు అందించాలని సంకల్పించినట్లు తెలిపారు. మహిళల కోసం బ్రిడ్జి పునర్నిర్మాణంతో పాటు దోబీ ఘాటు నిర్మిస్తానని అన్నారు. కమ్యూనిటీ హాలును మోడ్రన్ కమ్యూనిటీ హాలుగా తీర్చిదిద్దుతానని అన్నారు. వార్డులోని సీసీ రోడ్ల నిర్మాణం, పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూ ప్రజల ఆరోగ్యానికి ఇబ్బంది కలగకుండా చూసుకుంటానని తెలిపారు. ఖాళీ స్థలాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను చెట్లను తొలగిస్తూ, డ్రైనేజీ శుభ్రం చేయిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. తాను ప్రస్తుతం అధికార పార్టీ కాంగ్రెస్ నుండి టికెట్ ఆశిస్తున్నట్లు తెలిపారు. అధిష్టానం అవకాశమిస్తే ప్రభుత్వపరంగా ప్రజలకు సేవ చేసుకుంటానని తెలిపారు.

## పుల్లయ్య బంజరు సిసి రోడ్‌కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి

**కల్లూరు, జనవరి 23, ప్రభాతవార్త:**

కల్లూరు మున్సిపల్ పరిధిలోని పుల్లయ్య బంజర్ 10 వ వార్డులో సీసీ రోడ్డుకు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. అలాగే రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ పుల్లయ్య బంజర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్దోబోయిన నరసింహారావు, సాయి గృహమునకు వెళ్లి తేనీటి విందు స్వీకరించి రేపు జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చూపించిన వ్యక్తిని అందరూ కలిసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పేరువంచ నూతన సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి, పెద్ద కోరుకొండి సర్పంచ్ దేవర నాగమణి, ఉప సర్పంచ్ వాడపల్లి చిన్న కాంతమ్మ, పసుమర్తి చందర్రావు, ఏఎంసీ చైర్మన్



భాగం నీరజ చౌదరి, ఆలకుంట నరసింహారావు, కిష్టం శెట్టి కొండలు జక్కు కృష్ణయ్య బందెల రాధాకృష్ణమూర్తి, బోబోలు కృష్ణయ్య,బుర్రి వీరయ్య మాడిశెట్టి చిన్న శీను,రంగు లక్ష్మణ్ రావు, అబ్బూరి శ్రీధర్ రావు, పెద్ద బోయిన వెంకటేశ్వరరావు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## పెనుబల్లి విఎం బంజర్ లింకు రోడ్డు పనులు ప్రారంభం

**పెనుబల్లి, జనవరి 23, ప్రభాతవార్త:**

పెనుబల్లి విఎం బంజర్ లింక్ రహదారిని తక్షణమే మరమ్మతులు చేపట్టి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని సింగరేణి అధికారులు సిపిఎం పోరాట ఫలితంగా శుక్రవారం పనులు ప్రారంభించారు. పెనుబల్లి వి ఎం బంజర్ లింకు రహదారి సింగరేణి బొగ్గు లారీల రవాణా కారణంగా ధ్వంసం అయింది. దీంతో రహదారి వెంబడి దుమ్ము ధూళితో ప్రజల తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. రహదారి పై బొగ్గు లారీల రవాణా వల్ల వెలువడుతున్న దుమ్ము ధూళితో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. దీంతో వారం రోజుల క్రితం సిపిఎం ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణం తక్షణం చేపట్టాలని సిపిఎం మండల కమిటీ రోడ్డుపై బైఠాయించి బొగ్గు లారీలు తిరగకుండా ధర్నా నిర్వహించారు. స్పందించిన స్పందించిన సింగరేణి



అధికారి వారం రోజుల్లో పనులు ప్రారంభిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసుకున్నారు. కాగా సింగరేణి అధికారులు శుక్రవారం నుండి రోడ్డు పనులను ప్రారంభించారు. సిపిఎం పోరాట ఫలితంగా రోడ్డు పనులు ప్రారంభం కావడంతో స్థానికులు హర్షణ వ్యక్తం చేస్తున్నారు.

## మహిళా హక్కుల సాధనకు ఐక్య ఉద్యమాలే శరణ్యం

**పెనుబల్లి, జనవరి 23, ప్రభాతవార్త:**

మహిళా హక్కుల సాధనకు ఐక్య ఉద్యమాలే శరణ్యం అని రాష్ట్ర మహిళా సంఘం నాయకురాలు మాచర్ల భారతి అన్నారు. శుక్రవారం పెనుబల్లి మండలంలోని బ్రహ్మలకుంట, తాళ్లపంట గ్రామాల్లో ఐద్వా జాతీయ మహాసభల సందర్భంగా జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా హక్కుల సాధన కోసం మహాసభలో కార్యాచరణ రూపొందించుకొని సాధించుకునేందుకు మహాసభలు దోహదపడతాయన్నారు. ఈనెల 25 నుండి 28 వరకు హైదరాబాదులో జరగనున్న ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని




పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటంలో మల్లు స్వరాజ్యం, చిట్యాల ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని పోరాడి మహిళల హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాజనేని మంగమ్మ మిట్టపల్లి నాగమణి, చిట్టెమ్మ కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.




## ఏరియా ఉపాధ్యక్షున్ని సన్మానించిన ఐఎన్టీయూసీ నాయకులు....

**సత్తుపల్లి జనవరి 23 ప్రభాతవార్త:**



ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి సత్తుపల్లి ఏరియా ఐ ఎన్ టీ యూ సి ఉపాధ్యక్షులు గా నియమి తులైన కోటేశ్వరరావు ని సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, రిజియన్ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు రజాక్, కార్పొరేట్ ఏరియా ఉపాధ్యక్షులు పీతంబరం శాలువాతో సత్కరించారు.ఐ ఎన్ టీ యూ సి యూనియన్ ను మరింత బలోపేతం చేయటం తో పాటు, కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయలనీ సూచించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతు నా పై విశ్వాసం తో ఈ యొక్క పదవి బాధ్యత లు రావటానికి కృషి చేసినటువంటి సత్తుపల్లి శాసనసభ్యురాలు డా" మట్టా రాగమయి దయానంద్ కి, అలాగే ఐ ఎన్ టీ యూ సి ప్రెసిడెంట్ డా సంజీవరెడ్డి, సెక్రటరీ జనరల్,మినిమం వెజెస్ చైర్మన్ జనక్ ప్రసాద్ కి యూనియన్ నాయకత్వం నికి కృతజ్ఞతలుతెలియజేసారు.. ఈ యొక్క కార్యక్రమం లో సెంట్రల్ సెక్రటరీలు రావి నాగేశ్వరావు,రామారావు, డి యల్ ఆర్ ఇంచార్జి మురళి కృష్ణ, బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సీతారామ రాజు,ఆర్గనైజింగ్ సెక్రటరీ మోరె సుదర్శన్,మెయిన్ హాస్పిటల్ పిట్ సెక్రటరీ మొల సురేందర్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ ఐ.వి రెడ్డి,పొట్టి కిరణ్,శ్రీధర్, ఇక్బాల్,సుదర్శన్, గాలి వెంకటేశ్వర్లు, షాట్రాక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

---

## మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు...

**ఏం సూ రు జనవరి 23 ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్ ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను మర్లపాడు లోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. లోకేష్ జన్మదిన కేకు కట్ చేసి వేడుకలు నిర్వహించారు. తెదేపా అనుబంధ రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి బొంతు భాస్కరరావు, భీమిరెడ్డి మురళి రెడ్డి, మోరంపూడి సుబ్బారావు, రవి, గాదె రమేష్, నల్లమోతు విఠల్, తోట పుల్లారావు మోరంపూడి చంద్రశేఖర్, అచ్చిన శివ నాగు, షేక్ బోలా తదితరులు పాల్గొన్నారు.

---

## ప్రజాసేవ చేయుటకు సిద్ధంగా ఉన్నా ఆశీర్వదించండి...

- కల్లూరు మున్సిపాల్ 4వ వార్డు కౌన్సిలర్‌గా ఆశావాది, పట్టబద్రుడు, బి.వెంకట రామకృష్ణ (బీటెక్ ఎలక్ట్రానిక్)

**కల్లూరు, జనవరి 23, ప్రభాతవార్త:**

కల్లూరు మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డ్ కౌన్సిలర్ స్థానం ఎస్టీ రిజర్వేషన్ అవటంతో ఖాన్ ఖాన్ పేట గ్రామానికి చెందిన ( భూక్య మంగ్య) మనవడు (ఏఎస్ఐ) భరోతు పూసి (లేట్) కుమారుడు భరోతు వెంకట రామకృష్ణ బీటెక్ ఎలక్ట్రానిక్స్ చదివి ప్రైవేట్ ఉద్యోగమునకు రాజీనామా చేసి తన పుట్టిన గ్రామానికి సేవ చేద్దామనే ఉద్దేశంతో ఈ మున్సిపల్ ఎలక్షన్ లో 4వ వార్డు సభ్యులుగా పోటీ చేయుటకు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, దయానంద్ ఆశీస్సులతో ప్రజాసేవ చేయుటకు నేను సిద్ధంగా ఉన్నానని 4వ వార్డ ఖాన్ ఖాన్ పేట మరియు ఎన్ఎస్పి వార్డు సభ్యులు ఆశీర్వదించగలరని ప్రార్థిస్తునట్లు బి.వెంకట రామకృష్ణ కోరారు.

# సాదా, సీదాగా మొక్కుబడిగా ప్రారంభమైన భక్తరామదాసు జయంతి ఉత్సవాలు

**భక్తులు, ప్రజలు లేక వెలవెలబోయిన జయంతి సభ**

**కేవలం కళాకారుల బృందంతో కొనసాగించిన కార్యక్రమాలు**

*నేలకొండపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:*
భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం నిర్మాత, పరమ భక్తాగ్రేసురుడు, ప్రముఖ వాగ్గేయకారుడు అయిభక్తరామదాసు (కంచర్ల గోపన్న) జయంతి ఉత్సవాలు రామదాసు జన్మస్థలమైన నేలకొండపల్లి లోని భక్త రామదాసు ధ్యాన మందిరం నందు శుక్రవారం అత్యంత సాదా సీదాగా, మొక్కుబడిగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర డిప్యూటీ సీఎం, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, జిల్లా స్థాయి ఉన్నతాధికారులు జయంతి ఉత్సవాలకు హాజరవుతారని నిర్వాహకులు కరపత్రాలు, మైకుల ద్వారా విస్తృతంగా ప్రసారం చేసినప్పటికీ ఎవ్వరూ హాజరు కాకపోవడం గమనార్హం. భాషా సాంస్కృతిక శాఖ, జిల్లా యంత్రాంగం, భద్రాచలం దేవస్థానం, విద్వత్ కళాపీఠం వారి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఇక్కడి భక్త రామదాసు ధ్యాన మందిరం నందు నిర్వహించనున్న ఉత్సవాలకు భక్తులు రాక వెలవెలబోయింది. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలను నిర్వహించే విషయంలో అధికారులు నిరక్ష ్యంల్ల స్పష్టంగా కనిపిస్తుంది. నిర్వాహకులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. భక్త రామదాసు జయంతి తొలి రోజు ప్రారంభ సభకు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు హాజరై జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. అంతకు ముందు ఉదయంపట్టణంలో భక్త రామదాసు చిత్రపటంతో భక్త రామదాసు విద్యుత్ కళా పీఠం, పలు స్వచ్ఛంద సంస్థలు, కళాకారులు నగర సంకీర్తన చేశారు. చిన్నారులు వేషదారణ ప్రదర్శనంలో ఆకర్షణగా నిలిచారు. ప్రతి ఏడాది జయంతి ఉత్సవాలో భక్త రామదాసు వేషధారణతో కనిపించే నేలకొండపల్లి గ్రామ పంచాయతీ కార్మికుడు పగిడి కత్తుల శ్రీను మరోసారి భక్త రామదాసు వేషధారణతో నగర సంకీర్తనలో ఆకర్షణగా కనిపించారు. వివిధ సంఘాల వారు భక్తరామదాసు విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ జయంతి ఉత్సవాల సందర్భంగా భక్త రామదాసు ధ్యాన మందిరం ఆవరణలో గోమాత పూజలు, భక్త రామదాసు కాంస్య విగ్రహంకు పాలాభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. తొలి రోజు ఉత్సవాలలో ఎక్కువ మంది కళాకారులు తప్ప ఆశించిన స్థాయిలో భక్తులు, ప్రజలు రాకపోవటంతో నిర్వహాకులు నిరాశ చెందారు. చివరకు మండల స్థాయి అధికారులు కూడ ఉత్సవాల వైపు కన్నెత్తైనా చూడకపోవటం అత్యంత బాధాకరం. తొలిరోజు వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. మొత్తం మీద కళాప్రదర్శనలతో జయంతి తొలి రోజు వేడుకలు సాదా సీదాతో సాగించారు. ఈకార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి ్మ, వివిధ సంస్థలు, సంఘాల ప్రతినిధులు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవీప్రసాద్, ఏటుకూరి వెంకట రామారావు, పచ్చ తిరుపతయ్య, పాలడుగు పూర్ణచందర్ ప్రసాద్, జెర్రిపోతుల అంజిని, డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, దోసపాటి కల్పన, రేగూరి హనుమంతరావు, పసుపులేటి శ్రీలత, రాయపూడి రోహిత్, బచ్చలకూరి నాగరాజు, సామాల కోటేశ్వరరావు, కూరాకుల ప్రమీల, ఒరుగంటి నారాయణరావు, యలమద్ది లెనిన్, కడియాల నరేష్, చిలకబత్తిని వీరబాబు, నల్లాని మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.






# రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలి..

**మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి**

*కూసుమంచి, జనవరి 23 (ప్రభాతవార్త) :*
రైతు రిజిస్ట్రేషన్ మండలంలోని ప్రతి రైతు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని రాముడు సూచించారు. కూసుమంచి మండలంలోని కూసుమంచి రైతు వేదికలో ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని శుక్రవారం ఏవో వాణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టాదారు పాస్



పుస్తకం ఉన్న ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ విధంగా నమోదు చేసుకున్న రైతులకు 11 అంకెల ఫార్మర్ ఐడి జనరేట్ అవుతుందని, భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఈ ఫార్మర్ ఐడిని ప్రామాణికంగా తీసుకుంటారని తెలియజేశారు. ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తికాని రైతులకు వచ్చే విడత పిఎం కిసాన్ నిధులు నిలిపివేయబడతాయని, కావున ఇంకా నమోదు చేసుకోని రైతులు ఎవరైనా ఉంటే వెంటనే నమోదు చేయించుకోవాలని తెలిపారు. గ్రామాలలో అందుబాటులో ఉండే రైతులు వారి క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి ద్వారా, మండలంలో వ్యవసాయ భూమి ఉండి ఇతర ప్రాంతాలలో నివాసం ఉంటున్న రైతులు వారికి దగ్గరలో గల మీసేవ ద్వారా కూడా నమోదు చేయించుకోవచ్చని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు కొరకు భూమి పాస్బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఆధార్ లింక్ అయిన మొబైల్ ను తీసుకొని వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి జానీ బాబా, రైతులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో భక్త రామదాసు విగ్రహానికి పాలాభిషేకం

*నేలకొండపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:*
భక్త రామదాసు జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం నేలకొండపల్లి టిటిడి కళ్యాణ మండపం ఆవరణలో గల భక్త రామదాసు



విగ్రహానికి వాసవి క్లబ్ భక్త రామదాసు కపుల్స్ నేలకొండపల్లి అధ్యక్షురాలు దోసపాటి కల్పపాలాభిషేకం చేశారు. అనంతరం పూలమాల వేసిభక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. ఆ తర్వాత ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రేగూరి హనుమంతరావు, నేలకొండపల్లి మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్, వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ గోళ్ళ నరసింహారావు, జోన్ చైర్మన్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, బోనగిరి రామ శేషయ్య, క్లబ్ సభ్యులు తెల్లాకుల అశోక్, కొత్త కరుణ, కొత్త నవ్య, దేవరశెట్టి స్రవంతి, దోసపాటి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# సుభాష్ చంద్రబోస్ త్యాగం మరవలేనిది

*నేలకొండపల్లి, జనవరి 23 ప్రభాతవార్త :*
స్వాతంత్ర సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ త్యాగం మరవలేనిదని నేలకొండపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడించారు. శుక్రవారం కొత్త కొత్తూరు గ్రామం నందు మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సుభాష్ చంద్రబోస్ చిత్ర పటం కు పాగర్తి సుధాకర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ చేసిన పోరాటాలను వివరించారు. సుభాష్ చంద్రబోస్ గొప్ప దేశభక్తుడన్నారు. స్వాతంత్ర పోరాట చరిత్రలో సుభాష్ చంద్రబోస్ జీవితం త్యాగం ఎప్పటికీ నిలిచిపోతుందని అన్నారు. సుభాష్ చంద్రబోస్ సేవలు దేశ ప్రజలకు స్ఫూర్తిగా నిలిచాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, నాయకులు కల్యాణం నాగేశ్వరరావు, సయ్యద్ మోహినుద్దీన్, కొండా హర్షవర్ధన్, కందరబోయిన గోపి. తొగాటి నాగాచారీ, పిట్టల సూరిబాబు పాల్గొన్నారు.



# ఘనంగా ఏపీ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు..

**కూసుమంచి ఎన్టీఆర్ సర్కిల్ లో కేక్ కట్ చేసిన నాయకులు**

*కూసుమంచి, జనవరి 23 (ప్రభాతవార్త) :*
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కూసుమంచి మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహం దగ్గర టీడీపీ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మందపల్లి కోటేశ్వరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నలగటి రామనాథం, జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ ఇంటూరి నాగరాజ్ చౌదరి, జిల్లా నాయకులు గోపి వెంకన్న, ఉపాధ్యక్షుడు శివ, తెలుగు యువత అధ్యక్షుడు ఉప్పల ఉదయ్, మండల తెలుగు రైతు అధ్యక్షుడు తుళ్లూరి భాస్కరరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గోవింద ఎల్లయ్య, జూనియర్ ఎన్టీఆర్ మండల శాఖ అధ్యక్షుడు ఐత గాని నవీన్ కుమార్, నలగాటి స్వామి, మండల పార్టీ మైనారిటీ నాయకులు షేక్ దస్తగిరి, బిసి సెల్ అధ్యక్షుడు మల్లబోయిన పిట్టయ్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఘనంగా వసంత పంచమి వేడుకలు

*నేలకొండపల్లి జనవరి 23 ప్రభాతవార్త:*
వాసవి క్లబ్ భక్త రామదాసు కపుల్స్ నేలకొండపల్లి అధ్యక్షురాలు దోసపాటి కల్పన ఆధ్వర్యంలో శుక్రవారం నేలకొండపల్లి లోని సరస్వతీ శిశు మందిర్ నందు చదువుల తల్లి సరస్వతీ మాత జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సరస్వతి మాత విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. తీర్థ ప్రసాదాలను అందజేశారు. చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అలాగే, చిన్నారులకు పలకలు, నోట్ బుక్స్, పెన్నులు, బిస్కెట్స్ స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంతో మంది విద్యార్థులకు విద్యాబోధన చేసి ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దిసరస్వతి శిశు మందిర్ ఉపాధ్యాయులు మాధవరావుకు పట్టు వస్త్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రేగూరి హనుమంతరావు, నేలకొండపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్, వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ గోళ్ళ నరసింహారావు, జోన్ చైర్మన్ డాక్టర్ నాగబండి శ్రీనివాసరావు , ప్రతినిధులు బోనగిరి రామశేషయ్య, తెల్లాకుల అశోక్, కొత్త కరుణ, దేవరశెట్టి స్రవంతి, దోసపాటి కళ్యాణి, పాల్వాయి శ్రీదేవి, ఒరుగంటి సౌజన్య పాల్గొన్నారు.



# విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత

**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**నగరంలో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా పటిష్ట చర్యలు**

**ఖమ్మం 4వ డివిజన్ అర్బన్ పి.హెచ్.సి. భవనాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం వైద్య విభాగం, జనవరి 23 (ప్రభాత వార్త )**

విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించిందని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఖమ్మం 4వ డివిజన్ బాలాజీ నగర్ లో 2 కోట్ల 43 లక్షలతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నూతన భవనాన్ని, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. రోగాలతో అనేక ఇబ్బందులతో ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలతో సిబ్బంది ప్రేమ ఆప్యాయతలతో ప్రవర్తించాలని, మన ప్రవర్తనతో రోగి సగం బాధ నయం అవుతుందని అన్నారు. ఆసుపత్రి పరిసరాలలో పచ్చని మొక్కలు పెంచాలని, ఆసుపత్రి ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వైద్య శాఖకు ప్రభుత్వం కేటాయించిన నిధులతో పాటు అవసరమైన మేర కలెక్టర్, కమీషనర్ నుంచి నిధులు తీసుకొని ఆసుపత్రి చుట్టు పక్కల పరిశుభ్రత, పారిశుధ్యం పాటించాలని అన్నారు. ఆసుపత్రి అవసరాలకు అవసరమైతే ప్రజా ప్రతినిధులు, మంత్రుల నుంచి ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయిస్తామని మంత్రి తెలిపారు. జిల్లాలో అందుబాటులో ఉన్న సిబ్బంది ప్రస్తుతం అర్బన్ హెల్త్ సెంటర్ నందు వైద్య సేవలు కోసం కేటాయించాలని,అవసరమైన నూతన పోస్టులు మంజూరు నిమిత్తం ప్రతిపాదనలు పంపితే సంబంధిత వాటిపై చర్చించి మంజూరు చేయిస్తానని అన్నారు. మంచి విద్య, వైద్య అవకాశాలతో ఖమ్మం ప్రశాంత నగరంగా అభివృద్ధి చెందాలని, విద్య, వైద్య రంగాలను రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుందని అన్నారు. 2 వేల 200 ఇందిరమ్మ ఇళ్లను ఖమ్మం నగరంలో అర్హులైన పేదలకు ఇచ్చామని త్వరలో మరో 2 వేల 500 ఇండ్లు మంజూరుకి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వానికి వీలైనంత వరకు పేద ప్రజల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేస్తుందని అన్నారు. 13 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ ప్రభుత్వం నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తుందని, పేదలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. గతంలో తాన మంత్రిగా ఉన్నప్పుడు 6000 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేశానని, వాటిలో పెండింగ్ నిర్మాణాలను కూడా పూర్తి చేసి, రోడ్డు విస్తరణ, ఇతర అభివృద్ధి కార్యక్రమాలలో నిర్వాసితుల పేదలకు కేటాయించేలా చర్యలు చేపట్టామని అన్నారు. ఖమ్మంలోనే మార్కెట్ వద్ద రోడ్డుపై నివసిస్తున్న 28 పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించి రోడ్డు విస్తరణ చేశామని మంత్రి తెలిపారు. రోడ్డు విస్తరణలో ఎక్కడైనా భవనాలు కోల్పోతే వారికి పది రెట్లు పరిహారం అందిస్తామని అన్నారు. ప్రభుత్వ ఖాళీ స్థలాలలో గుడిసెలు వేద్దామని అధికారంలో ఉన్న నాయకులు ప్రయత్నించిన అధికారులు ఒప్పుకోవద్దని మంత్రి స్పష్టం చేసారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..2 కోట్ల 43 లక్షలతో నూతనంగా నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ను నేడు మంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. డివిజన్ ప్రజలకే కాకుండా చుట్టు పక్కల ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలు ఉచితంగా అందిస్తామని అన్నారు. ప్రజలు ప్రతి చిన్న అవసరానికి ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి వెళ్లాల్సిన అవసరం లేదని, చిన్న, చిన్న జ్వరం కేసులు, రక్త పరీక్షలు వంటి సేవలు హెల్త్ సెంటర్ వద్ద తీసుకోవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. స్థానిక జనాభా పరిధిలో గర్భిణులకు సంబంధించి 100 శాతం ఏ.ఎన్.సి. చెకప్ ఇక్కడి నుంచి జరగాలని కలెక్టర్ ఆశా కార్యకర్తలను ఆదేశించారు. ఏ.ఎన్.సి. చెక్ అప్ లతో పాటు ప్రసవాలు, కొత్తగా పుట్టిన శిశువులకు టీకాలు కూడా 100 శాతం ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో జరిగేలా కృషి చేయాలని అన్నారు. వైద్య సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని అన్నారు. మంత్రి సూచనలతో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. నగరంలో అవసరమైన మేర నూతన అర్బన్ హెల్త్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రామారావు, స్థానిక కార్పొరేటర్ డి. జ్యోతి రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐటిడిఏ ఉద్యోగ ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు

**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**



**పాల్వంచ టౌన్, జనవరి 23 ప్రభాతవార్త:**

గిరిజన విద్యాభివృద్ధి కోసం ఉద్యోగ ఉపాధ్యాయులు చేస్తున్న కృషి గణనీయమని ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్ అన్నారు. శుక్రవారం ఐటిడిఏ భద్రాచలం డిప్యూట్ డైరెక్టర్ అశోక్ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. నిత్యం ఇది నిర్వహణలో మానసిక శారీరక ఒత్తిడికి గురవుతున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు మానసిక ఉల్లాసం కొరకు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసానిలో రెండు రోజుల ఆటలు పోటీలను శుక్రవారం ఐటిడిఏ భద్రాచలం ప్రాజెక్టు అధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉద్యోగ ఉపాధ్యాయులు తమ యొక్క విధి నిర్వహణలో సతమతమవుతూ నిత్యం గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధి కోసం కృషి చేస్తూ.... మానసిక శారీరక శారీరక ఒత్తిడి నుంచి బయటపడడానికి క్రీడలు ముఖ్యమని గమనించి ఈ పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. అలసి సొలసి ఉన్న ఉద్యోగస్తులకు ఇటువంటి క్రీడలు మనసుకు ఉల్లాసాన్ని ఇస్తాయని, అంతేగాక శారీరకంగా మానసిక ఒత్తిడి నుండి దూరంగా ఉండడానికి ఈ క్రీడలు దోహద పడతాయని అన్నారు. ఐటిడిఏ పిఓ గా బాధ్యతలు చేపట్టిన నుండి గిరిజన విద్యార్థుల విద్యాభ్యాసం మెరుగుపడడానికి ఎన్నో రకాల ప్రణాళికలు తయారుచేసి వారి విద్యాభివృద్ధికి పాటుపడ్డారని, అందుకు నిదర్శనం.. ఉద్యో గులను ఉత్సాపరచడం లక్ష్యంగా ఈ క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మ ం డిప్యూటీ డైరెక్టర్ ఎన్ విజయలక్ష్మి, భద్రాద్రి, ఖమ్మం ఏసిఎంఓ లు రాములు, కె.ర మేష్, ఇల్లందు వైరా ఖమ్మం ఏటిడిఓలు, స్పోర్ట్స్ ఆఫీసర్ బొల్లి గోపాలరావు, సహచర ఏ ఎస్ ఓ లు కె.వెంకట్ నారాయణ, ఎస్ నాగేశ్వరరావు, బి రాంబాబు, స్థానిక పాఠశాల హెచ్ఎం యన్ చంద్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూనెం నరసింహారావు,ఎల్ రవి, విజయ లక్ష్మి, బి నామ, నాగమణి, శారద వివిధ పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, బాల సుబ్రహ్మణ్యం, శ్రీనగేష్,ఎం వెంకటేశ్వర్లు, సున్నం రామారావు, బి మోతిలాల్, పద్దం రాంబాబు, బి .హరికృష్ణ,కల్తి వెంకటేశ్వర్లు, శిరోమణి, నాగమణిలు హెచ్ డబ్ల్యూ ఓ కబీర్, రాంబాబు, నాగరాజు, కృష్ణవేణి తార తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ మాసంలో ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, జనవరి 23 ప్రభాతవార్త:**



ఫిబ్రవరి 18వ తేదీ నుండి ప్రారంభమయ్యే పవిత్ర రంజాన్ మాసాన్ని దృష్టిలో ఉంచుకొని, జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధ్యక్షతన రంజాన్ మాసంలో చేపట్టవలసిన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని మసీదుల పరిసరాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, మసీదు ఆవరణల్లో ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించి పరిశుభ్రతను కాపాడాలని పంచాయతీ రాజ్ , మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అలాగే త్రాగునీటి సరఫరా నాణ్యతను మెరుగుపర్చేందుకు బావులు, నీటి ట్యాంకులను శుభ్రపరచి బ్లీచింగ్ పౌడర్ వినియోగించాలని సూచించారు. రంజాన్ మాసంలో ప్రార్థన సమయాలను దృష్టిలో ఉంచుకొని రెండు పూటలా త్రాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రార్థన సమయాల్లో విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రతి మసీదు పరిధిలోని లైన్‌మన్ ఫోన్ నంబర్లను మసీదు పెద్దలకు అందుబాటులో ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ప్రార్థనా మందిరాల వద్ద అత్యవసర పరిస్థితుల కోసం అంబులెన్సులు అందుబాటులో ఉండే విధంగా పర్యవేక్షణ చేపట్టాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే ప్రార్థనా మందిరాల వద్ద శాంతిభద్రతలు కాపాడేందుకు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని పోలీస్ శాఖ అధికారులకు సూచించారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పాలు తదితర నిత్యావసర వస్తువులు సరిపడా అందుబాటులో ఉండేలా డైరీ అభివృద్ధి శాఖ అధికారులతో సమన్వయం చేసి తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే జిల్లాలో ఉన్న అన్ని మసీదులు, వాటి మత పెద్దల పూర్తి వివరాలను సంబంధిత శాఖలు సమర్పించాలని కోరారు. రంజాన్ మాసం సందర్భంగా ప్రజలు అవసరమైన వస్తువులు కొనుగోలు చేయడంలో ఇబ్బందులు కలగకుండా దుకాణాలు ఎక్కువ సమయం తెరిచి ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులకు సూచించారు. ప్రశాంతమైన వాతావరణంలో, సామరస్యంతో ప్రజలందరూ ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకాంక్షి ంచారు. ఈ సమావేశంలో మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు, కార్మిక శాఖ అధికారి షర్ఫుద్దీన్, పోలీస్ శాఖ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు,జిల్లా అదనపు వైద్య అధికారి, కొత్తగూడెం పాల్వంచ ఇల్లందు మణుగూరు మున్సిపల్ కమిషనర్లు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఏన్కూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం.

ఏన్కూరు,జనవరి 23, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన ఏనుకూరులోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభు త్వ ఆదేశాల ప్రకారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.వి.ఎన్.ఏ.వాసవి దేవి అధ్యక్షతన..జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్య క్ర మంనకు ముఖ్య అతిథిగా ఏన్కూరు మండల తహసిల్దార్ శేషగిరిరావు హా జరయ్యారు.పాఠశాల ప్రాంగణంలో ఉదయం ఉపాధ్యాయులు పాల్గొని వి ద్యార్థు లందరిచే ఓటర్ల ప్రతిజ్ఞ చేయించి ప్రతి ఒక్కరూ ఓటు యొక్క విలు వను..పవిత్రముగా గౌరవించి ప్రతి ఓటరు నిర్భయంగా ఓటు వేయాలని పి లుపునిచ్చా రు.ఓటర్ల దినోత్సవ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వ్యాస రచన..వక్తృత్వ..రంగవల్లి ముగ్గులు పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల తహసీల్దారు శేషగిరిరావు మాట్లాడుతూ..ప్రజాస్వామ్యంలో ఓటుకు కీలకమని18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క వ్యక్తి ఓటరుగా నమోదు చేసు కోవడం వలన నచ్చిననాయకుడిని ఎన్నుకోవడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.ఓటుహక్కు వినియోగించుకోకపోతే ప్రజాస్వామ్యానికి చే టు చేసినట్లు అవుతుందన్నారు.అర్హులందరూ ఓటర్లుగా దరఖాస్తు చేసుకోవ డమే కాకుండా స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకునేలా విద్యార్థు లు ఇరుగు పొరుగు వారికి అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఓటర్ల దినోత్సవం ప్రజాస్వా మ్యానికి పునాది.పౌరబాధ్యతకు పిలుపు..ప్రజా స్వామ్యం అంటే ఎన్నికలు మాత్రమే కాదు ఓటు వేయడము ప్రజాస్వామ్య మని భావించడం ఒక అపోహ..ఓటు అనేది పౌరుడి హక్కుమాత్రమే కాదు.. బాధ్యత..జాగ్రత్త..చైతన్యం కలిగిన రాజకీయ చర్య ఈ సత్యాన్ని ప్రజలకు గుర్తుచేయడానికి ప్రతి సంవత్సరం ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటాంమని ఆయన అన్నారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.వి.ఎన్.ఏ వాసవి దేవి మాట్లాడుతూ..విద్యార్థి దశ నుంచే ఓటు హక్కు పై..ఓటరు వి వపై అవగాహన కలిగి ఉండటం చాలా అవసరమన్నారు.మీ ఓటే..మీలు స్వ రం..మీ భవిష్యత్తుకు నాంది అని..ఎలాంటి ప్రలోభాలకు లొంగక ప్రతి ఎన్నిక లలో నిర్భయంగా ఓటు వేయాలని ఆమె సూచించారు.ప్రాథమిక స్థాయిలోనే ఓటు హక్కు విలువను తెలుసుకోవడం ఎంతో ముఖ్యం అని విద్యార్థులకు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాఘవరావు,శ్రీధర్,పుల్ల య్య,కస్తూరిబాయి,శంకర్ రావు,చంద్రప్రకాష్, వర్జీనియ,సులోచన, శ్రీరామ్ మూర్తి,రాంబాబు,నర్సింహారావు సీఆర్ పీ కృష్ణ ప్రసాద్,భవజీ,తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన విద్యను అందివ్వడమే లక్ష్యం

### విద్యార్థుల ఉన్నతే ప్రధాన ఎజెండా

### కార్పొరేట్ స్థాయికి దీటుగా ప్రభుత్వ కళాశాలలు

### కళాశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి

కారేపల్లి జనవరి 23 ప్రభాతవార్త

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందివ్వడమే తమ ప్రధాన లక్ష ్యం అని విద్యార్థుల ఉన్నతే ప్రధాన ఎజెండా అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎన్ విజయ కుమారి అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఇంటర్ బోర్డు ఆదేశాలు మేరకు శుక్రవారం పేరెంట్స్ కమిటీ స్పోర్ట్స్ డే కళాశాల వార్షికోత్సవ కార్యక్రమాలను కళాశాల ప్రిన్సిపల్ ఎన్ విజయకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిధులు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులను కల్పించడంతోపాటు విద్యార్థులకు వివిధ రకాల ఎంట్రెన్స్ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కళాశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థానాలు పొందారని వారిని మార్గదర్శకంగా తీసుకొని విద్యార్థులు తమ భవిష్యత్తును నిర్ణయించుక వాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకొని పిల్లలు తాము ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షి ంచారు. గురువులను తల్లిదండ్రులను గౌరవిస్తేనే సమాజం గుర్తిస్తుందని తెలిపారు. విద్యార్థులకు విద్య విషయంలో కళాశాల సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలుపుతూ ప్రత్యేక తరగతుల ద్వారా బోధిస్తున్నట్టు తెలిపారు.విద్యార్థుల భవితను నిర్ణయించే ఇంటర్లో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తేనే ఉన్నత స్థానానికి విద్యార్థులు చేరుకో గలుగుతారని అన్నారు. ఇటీవలే వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సహకారంతో కళాశాలకు అభివృద్ధి పనులు తీసుకొచ్చి కొంతమేర పూర్తయ్యాయన్నారు. మిగతా నిధులు విడుదల చేస్తే విద్యార్థులకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు సమకూర్తాయన్నారు. ఇతర మండలాల నుంచి విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశం పొంది మంచిగా రాణిస్తున్నారని పేర్కొన్నారు. వార్షికోత్సవ సందర్భంగా కళాశాల స్థలదాత నేదునూరి నరేష్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వివిధ రకాల ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన డాన్స్ నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు శ్యామ్ ఇల్లందు కళాశాల ప్రిన్సిపాల్ లలిత కళాశాల అధ్యాపకురాలు సంధ్యారాణి నేదునూరి నరేష్ కుమ్మరి కుంట్ల నాగేశ్వరరావు కారేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి శ్రీనివాసరావు ఎస్ఎంసి అధ్యక్షురాలు జయమ్మ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



## సమ్మక్క సారక్క జాతర వద్ద మహా అన్నదానం

కారేపల్లి: జనవరి 23 ప్రభాతవార్త

కారేపల్లి మండలం మాణిక్యారం ఎర్రబోడు కోయ గుంపు సమ్మక్క సారక్క తల్లుల వద్ద జరుగుతున్న జాతర సందర్భంగా శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎర్రబోడు, మాణిక్యారం సర్పంచులు ఈసాల అలివేలు మంగ నాగేశ్వరరావు ,భూక్యా పద్మా వాచ్యా లు, కాంగ్రెస్ నాయకులతో కలసి అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తుల పాలిటి కొంగు బంగారమైన సమ్మక్క సారలమ్మ దేవతల జాతర సందర్భంగా భక్తులకు తమ చేతుల మీదుగా అన్నప్రసాదాన్ని ప్రారంభించడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. భక్తులందరినీ ఆ తల్లులు ఎల్లవేళలా కాపాడాలని, సుఖశాంతులతో ఉంచాలని ప్రార్థించామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ సొసైటీ చైర్మన్ లు దుగ్గినేని శ్రీనివాసరావు, ఈసాల నాగేశ్వరరావు, కిసాన్ కేత్ మండలాధ్యక్షుడు కడియాల సుధాకర్, ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు, బానోత్ రామ్మూర్తి నాయక్, ధారావత్ బద్దూలాల్ ,మాణిక్యారం, ఎర్రబోడు గ్రామ శాఖ అధ్యక్షులు చాగంటి వెంకటేశ్వర్లు (చిన్న), చల్ల నాగేష్ ,మాజీ సర్పంచ్ భూక్య సైదా, మాణిక్యారం మాజీ ఉపసర్పంచ్ భూక్య చాందిని ,అడప పుల్లారావు, ధారావత్ వీరన్న, జేత్రా నాయక్, యాలాద్రి, ప్రముఖ వ్యాపారవేత్త కాటేపల్లి నవీన్, బిఆర్ఎస్ నాయకులు బత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ అభివృద్ధి యే లక్ష్యం..

### సర్పంచ్ రాఘవులు

కారేపల్లి జనవరి 23 ప్రభాతవార్త

గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రధాన లక్ష ్యమని పంచాయతీ శివారు గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడమే లక్ష ్యంగా పని చేస్తానని



గుట్ట కింద గుంపు గ్రామ సర్పంచ్ఉండం రాఘవులు అన్నారు. గ్రామపంచాయతీలో జరుగుతున్న పనులను శుక్రవారం పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తున్న తరుణంలో గ్రామ సమీపంలో ఉన్న సమ్మక్క సారలమ్మ దిమ్మెల వద్ద మట్టి తోలించి జాతరకు ఏర్పాట్లను చేసామన్నార.. అలాగే బురదమయంగా ఉన్న రోడ్లను సిసి రోడ్లుగా మార్చి గ్రామస్తులు తనపై ఉంచిన నమ్మకమును నెరవేరుస్తూ వారికి భరోసాను కల్పించారు. అలాగే ఏ సమస్య ఉన్న గ్రామ అభివృద్ధి కోసం పరిష్కరిస్తానని మంచి పాలన అందించి గ్రామానికి మంచి పేరు తీసుకువస్తానని తెలిపారు.

## జాతరను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

### స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు

### నృత్యం చేసిన రాములు నాయక్

కారేపల్లి జనవరి 23 ప్రభాతవార్త

సింగరేణి,మండలపరిధిలోని ఎర్ర బోడు గ్రామం నందు నిర్వహించిన సమ్మక్క సారక్క జాతరను శుక్రవారం వైరా మాజీ శాసనసభ్యులు లావుడియారాములు నాయక్ . పూజారులు మేళతాళాలతో స్వాగతం



పలికారు. అనంతరం పూజారులతో కోయ నృత్యం చేశారువైరా నియోజకవర్గ ప్రజలు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆ వనదేవతలను గద్దెల వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ముందుగా సీనియర్ నాయకులు ఆడప పుల్లారావు నివాసంలో తేనీటి విందు స్వీకరించారు..ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు భూక్యా పద్మా ,ఈసాల అలివేలు మంగ,మాజీ సొసైటీ చైర్మన్ ఈసాల నాగేశ్వరావు, మాజీ సర్పంచులు కురసం సత్యనారాయణ, భూక్యా సైదా నాయకులు అజ్మీర వీరన్న, భూక్యా రామ్ కిషోర్, వాంకుడోత్ విజయ్, ఈదర కోటేశ్వరరావు, కాటేపల్లి నవీన్ ,ఈదర చలపతి,చాందిని, భూక్యా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

### టీజిబి మేనేజర్ విద్యాసాగర్

కొణిజర్ల జనవరి 23 ప్రభాత వార్త :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సబ్సిడీ ద్వారా అందిస్తోన్న రుణాలను ఖాతాదారులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొణిజర్ల టీజిబి మేనేజర్ విద్యాసాగర్ అన్నారు.ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా మండలంలోని లింగగూడెం గ్రామంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పీఎం సూర్యఘర్ పథకం ఎంతో ఉపయోగం అన్నారు.. రైతులు, మహిళా సంఘాలు, నిరుద్యోగులకు ప్రత్యేక రాయితీలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా బ్యాంక్ అందించే పథకాలపై కళాజాత బృందాలు ఇచ్చిన ప్రదర్శనలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్లు కే బార్గవ్ సాయి కృష్ణ,కిషోర్, సిబ్బంది, డ్వాక్రా సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

## పాడి రైతులు ఆర్థికస్వాలంభన సాధించాలిఏఎంసీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి

*నేలకొండపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:*

పాడి రైతులు ఆర్థిక స్వాలంభన సాధించాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. శుక్రవారం కొత్తకొత్తూరు గ్రామం నందు గోపామిత్ర ఆధ్వర్యంలో ఉచిత



పశు వైద్య శిభిరంను విజయవంతంగా నిర్వహించారు. ఈ శిభిరంలో 34 పశువులకు గర్భకోశ వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. 52 లేగ దూడలకు నట్టల నివారణ మందును త్రాగించారు. 15 పశువులకు సాధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ పాడి పరిశ్రమ అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో గోపాలమిత్ర ద్వారా రైతుల ఇంటి వద్దకు పశు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. పాడి ద్వారా పాల దిగుబడితో రైతులు ఆర్థికంగా నిలబడాలని చెప్పారు. గోపాలమిత్ర వైద్య గోపాలమిత్ర వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ సాహిత్య, కొత్త కొత్తూరు గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, వార్డు సభ్యులు బొల్లగాని వెంకటరామారావు, రావెళ్ల జ్యోతిబస్సు, కోటేశ్వరరావు, అయోధ్య, రామయ్య, వల్లాల కృష్ణ, చంద్రం, ప్రణీత్, నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి రవి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచిలో ముమ్మరంగా పారిశుధ్య పనులు.

*.కూసుమంచి, జనవరి 23 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండల కేంద్రంలో పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గత 2 సంవత్సరాలుగా పాలకవర్గం లేకపోవడంతో గ్రామంలో ఉన్న ప్రధాన రహదారులు, అంతర్గత రహదారుల వెంబడి ఉన్న సైడ్ కాలువలు మట్టితో, మురుగుతో నిండి ఉండటం వలన గత



పంచాయతీ ఎన్నికల్లో గ్రామ ప్రజలు ప్రధాన సమస్యగా చూయించడం జరిగింది. ఆ సమస్యను దృష్టిలో ఉంచుకొని కొత్తగా ఎన్నికైన సర్పంచ్ కొండ కృష్ణవేణి, పాలకవర్గ సభ్యులు శుక్రవారం సైడ్ కాలవలల్లో మట్టి, మురుగు చెత్తను తొలగించే పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణవేణి పనులను పరిశీలించి, మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు సుపరిపాలన అందించడమే కారవ్యం గా పనిచేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండ కృష్ణవేణి, ఉప సర్పంచ్ చెన్ను వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి రాళ్లబండి నీరజ, వార్డు సభ్యులు కొక్కిరేణి రామనాథం, మంద నవ్య, చెరుకుపల్లి వీరయ్య, అంతోటి వెంకన్న గ్రామపంచాయతీ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## ఐటెం నెం ఈ దేశ నిర్మాతలు విద్యార్థులే

## మాక్ ఎలక్షన్లో ఎచ్ఏం రంగా వెంకట్రావు

*ఖమ్మం రూరల్:జనవరి 23 (ప్రభాతవార్త) :*

భారత దేశ నిర్మాతలు నేటి విద్యార్థులేనని గోళ్లపాడు పాఠశాల ఎచ్ఎం రంగా వెంకట్రావు పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం గ్రామీణ మండలంలోని గోళ్ళపాడు ,పోలేపల్లి హైస్కూల్ లో శుక్రవారం మాక్ ఎలక్షన్ నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులు అందరూ ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. విద్యార్థులు ఓటు వేసి ఓటరు చైతన్యాన్ని చాటారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగా వెంకట్రావు మాక్ ఎలక్షన్ ను ప్రారంభించి మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యత ను వివరించారు. భవిష్యత్ భారత దేశాన్ని నిర్మించే వారు విద్యార్థులేనని.. అందుకే విద్యార్థి దశలోనే ఓటు హక్కు గురించి తెలుసు కోవాలని వివరించారు. ప్రజాస్వామ్యం లో ఓటుకు ఉన్న విలువ దేనికి లేదన్నారు.అ ఓటు ను సక్రమమైన పద్ధతిలో వినియోగించు కోవాలని అన్నారు.తద్వారా మంచి నాయకులను ఎన్నుకోవాలని అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జోగ్గూడెం నర్సరీలో బ్యాగ్ ఫిల్లింగ్ పనులను ప్రారంభించిన సర్పంచ్, ఉప సర్పంచ్

*కామేపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామంలో ఈజీఎస్ నర్సరీలో బ్యాగ్ ఫిల్లింగ్ పనుల ను సర్పంచ్ భూక్య సైదమ్మ లక్ష్మణ్, ఉప సర్పంచ్ జరపల



అనిత గణేష్, ఏపీవో అద్దంకి శ్రీరాణి, పంచాయతీ కార్యదర్శి వత్సవాయి రవికుమార్,ఈసీ దామాల వెంకటేశ్వర్లు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మొక్కల పెంపకం,బ్యాగ్ ఫిలింగ్ పనులపై ఏపీవో అవగాహన క ల్పించారు.నర్సరీలో ప్రభుత్వం నిర్దేశించిన మొక్కలను బాధ్యతగా పెంచి వాటిని సంరక్షి స్తామని తద్వారా పంచాయతీలో పచ్చదనాన్ని పెంపొందించి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తా మని సర్పంచ్ సైదమ్మ,ఉప సర్పంచ్ అనిత ఈ సందర్భంగా స్పష్టం చేశారు.పంచాయతీలో పచ్చదనానికి అధిక ప్రా ధాన్యతను ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ కుమార్,ఫీల్డ్ అసిస్టెంట్ చంద్యా, గ్రామ పెద్దలు జర్పల పుల్ సింగ్ నాయక్,ఉదయ్,గ్రామ పంచాయతీ సిబ్బంది జర్ప ల హేమ్లా, తిలక్, బాలాజీ,మేట్ జె.చరణ్ రాజ్, వనసేవక్ బద్రి,గ్రామ పెద్దలు పాల్గొ న్నారు.

## ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధం

## తాసిల్దార్ సిహెచ్ సుధాకర్

*కామేపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:*

ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్, ఎస్సై పి.శ్రీకాం త్, ఎంఈఓ జి.వెంకట్ అన్నారు.జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన కామేపల్లిలో శుక్రవా రం అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు,ఉపాధ్యాయులు, గ్రామస్తులు, ఓటర్లు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు, బ్యానర్లు చేతబట్టి పెద్ద పెట్టున నినాదా లు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఓటర్లతో నిర్వహించిన అవగాహన కార్యక్రమం అనంతరం ప్రతిజ్ఞ,మానవహా రం నిర్వహించారు.ఖినా భారతదేశం నా ఓటుఖి అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధ మని పేర్కొన్నారు.18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల హెచ్ఎం ఏ.శైల, మండల పరిషత్ సూపరిండెంట్ తన్నీరు నరేందర్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్లు విజయ భాస్కర్, విజయ, జి పి ఓ లు, తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది,పోలీ సులు పాల్గొని నోటు వద్దని... ఓటు ముద్దు అని నినదించడం జరిగింది.



## మద్దులపల్లి లో గోపాలమిత్ర పశువైద్య శిబిరం

### విజయవంతం గర్భకోశ వ్యాధులు ఉన్న పశువులకు చికిత్స రైతులకు మందులు పంపిణీ

*కామేపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామం లో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఖమ్మం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన గో పాలమిత్ర పశువైద్య



శిబిరం విజయవం తం అయింది.ముచ్చర్ల పశువైద్యాధికారి డాక్టర్ గోపికృష్ణ సారథ్యంలో సిబ్బంది ఈ సందర్భంగా చూడు కట్టని,ఎదకు రాని, గర్భకోశ వ్యాధులు ఉన్న పశువులకు చికి త్స నిర్వహించారు.వాటికి అవసరమైన మందులను రైతులకు స్థానిక సర్పంచ్పడిగ నాగమణి చేతుల మీదుగా పంపి ణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పడి గ నాగమణి,గోపాల మిత్ర సూపర్వైజర్ వెంకటేష్,గోపాలమిత్ర మల్లయ్య, రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ : ఎస్సై కరుణాకర్

*ఇనుగుర్తి, జనవరి 23,ప్రభాతవా*

బ్రిటిషర్లను గడగడలాడించిన నేతాజీ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎస్సై గంగారపు కరుణాకర్ శుక్రవారం గ్రామ సర్పంచి తమ్మడపల్లి కుమార్, సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న తదితరులతో కలిసి నేతాజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ చరిత్రలో చంద్రబోస్ అసాధారణ పోరాట యోధుడని కొనియాడారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. స్వతహాగా ఆర్మీ ని ఏర్పా టు చేసి పరాయి దేశస్తులపై పోరాటం చేసిన ధీరుడు నేతాజీ అని స్మరించు కున్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు వేముల శ్రీనువాస్ గౌడ్, చిన్నాల పరశురాములు, నదునూరి ప్రశాంత్ దిశ సభ్యులు గుజ్జునూరి బాబురావు వివిధ పార్టీల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు కూరెల్లి సతీష్, గందు నాగన్న గౌడ్, గంజి రాజేందర్ రెడ్డి, చిన్నాల కట్టయ్య యాదవ్, గుండ్రపల్లి శ్రీనివాస్, పప్పుల వెంకన్న(టీచర్)డా.వెంకటేశ్వర్లు, బూర రజిని, దుంపల సందీప్, గుండ్రపల్లి శ్రీనివాస్, చైతన్య, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ హైస్కూల్ లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

*ఇనుగుర్తి, జనవరి 23, ప్రభాతవార్త:*

మాఘశుద్ధ పంచమి శుక్రవారం వసంత పంచమి పురస్కరించుకుని మండల కేంద్రం ఇనుగుర్తిలోని విజ్ఞాన్ హైస్కూల్లో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ముందుగా చదువులతల్లి సరస్వతి దేవికి బ్రాహ్మణోత్తమునిచే ప్రిన్సిపాల్ గంజి అర్చన రెడ్డి స్కూల్ టీచర్స్ తో కలిసి పూజలు చేయించారు. అనంతరం చిన్నారులకు విద్యా భ్యాస శ్రీకారం చేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. చదువంటే భయం కాదు మీ భవిష్యత్తుకు మార్గం చూపే వెలుగు అని చెప్పా రు. విజ్ఞాన్ హైస్కూల్లో ప్లేవే పద్ధతిలో బోధించడం వల్ల విద్యార్థులు సులబ ంగా, ఉత్సాహంగా, కచ్చితత్వంతో నేర్చుకుంటున్నారని అందుకే తల్లిద ండ్రులు విద్యార్థులు ఆకర్షించబడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు



## తల్లిదండ్రుల సహకారమే విద్యార్థుల విజయానికి బలం.

**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో**

**విద్యార్థులు..తల్లిదండ్రులు..అధ్యాపకుల తో ప్రత్యేక సమావేశం.**

**తల్లిదండ్రుల ప్రమేయంతోనే విద్యార్థులకు మంచి చదువులు.**

**ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మీట కోటి సింహాచలం.**

ఏన్కూరు, జనవరి 23, ప్రభాతవార్త :

తల్లిదండ్రుల సహకారమే విద్యార్థుల విజయానికి బలమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం అన్నారు.ఇంటర్మీడియట్ విద్యా డైరెక్టర్ శ్రీ కృష్ణ ఆదిత్య ఐఎఎస్ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన ఏనుకూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విద్యార్థులు..తల్లిదండ్రులు..అధ్యాపకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులు..విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపాల్..అధ్యాపకులు వారికి తగు సూచనలు చేశారు.విద్యార్థుల మార్కుల వివరాలు..హాజరు గురించి విద్యార్థులకు తల్లిదండ్రులకు తెలియజేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం మాట్లాడుతూ..ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అమలు జరుగుతున్న విద్యా సంస్కరణలు..డిజిటల్ బోర్డ్స్..జేఈమెయిన్స్..నీట్..ఎంసెట్..తదితర తరగతులు గురించి విద్యార్థుల సౌకర్యాలు గురించి ఆయన వివరించారు.వచ్చే నెలలో జరుగబోయే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సమాయత్తం చేయడంలో విద్యార్థుల తల్లిదండ్రుల పాత్రను వివరించారు.ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించడానికి అధ్యాపకులతో..పాటు తల్లిదండ్రులు..అధ్యాపకుల సహకారం ఎంతో ముఖ్యమైందని..విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా విద్యార్థులను ప్రతిరోజు కళాశాలకు పంపించే విధంగా కృషి చేయాలని తల్లిదండ్రులకు ఆ యన తెలిపారు.తరగతి గదిలో చదివే ప్రతి విద్యార్థి పట్ల వారి తల్లిదండ్రులు ప్రమేయం తప్పకుండా ఉండాలని..విద్యార్థుల చదువు..అలవాట్లను ఎప్పటి కప్పుడు వారు గమనించాలని ఆయన అన్నారు.నేటి సమాజంలో పిల్లలు చె డు వ్యసనాలతో పక్కదారి పడుతూ..వారి విలువైన సమయాన్ని వృధాచేసు కుంటూ..వారి అందమైన జీవితాన్ని చేజేతులా నాశనం చేసుకుంటున్నారని కాబట్టి వారిని ఏ క్రమ మార్గంలో పెట్టడానికి తల్లిదండ్రులుగా..అతి గారాభం చేయకుండా చెడు దారిన పోకుండా..మీమీ కష్టాలను వారికి గుర్తు చేస్తూ..వా రి కోసం కొంత సమయాన్ని కేటాయిస్తూ..నిరంతరం శ్రద్ధ.. నిఘా ఉంచాలని ఆయన సూచించారు.అంతే కాకుండా కళాశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని..ఎంతో అనుభవం కలిగిన అధ్యాపకులు బోధన చేస్తున్నారని.. వారి సే వలు మీరు వినియోగించుకోవాలంటే క్రమం తప్పకు ండా కళాశాలలకు మీ యొక్క పిల్లలను పంపాలని..అప్పుడప్పుడు కళాశాలకు వచ్చి విద్యార్థులు బోధన..సామర్థ్యాలను ఆరా తీయాలని ఆయన సూచిం చారు.తల్లి దండ్రులుగా మీరు పిల్లలపై ఎలాంటి బాధ్యతను భారంగా భావించకూడదని మీరు మేము కలిసి సమిష్టిగా పక్కదారి పడుతున్న పిల్లలను చైతన్య వంతం చేద్దామని ఆయన తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తు ..అభివృద్ధి..ఉన్నత స్థాయిలో ఎదగడానికి తల్లిదండ్రుల ప్రోత్సా హం ఎంతో కీలకం మని..పిల్లలకు క్రమశిక్ష ణతో కూడిన చదువు అలవాటు చేస్తేనే వారు విజయాన్ని సాధిస్తారని..వి ద్యార్థుల లోపల ప్రతిభను వెలికి తీయడంలో తల్లిదండ్రుల పరిరక్షణ చాలా అవసరమని. .ఇలాంటి సమావే శాలు విద్యార్థుల అభివృద్ధి దిశగా ముందడు గు వేయడానికి దోహదం చేస్తాయి అంటూ ఈ సమావేశం ద్వారా విద్యార్థుల చదువు లేని ప్రగతి.. ఎదుర్కొంటున్న సవాళ్లు..భవిష్యత్తుకు అవకా శాలపై త ల్లిదండ్రులకు అవగాహన ఆయన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అ ధ్యాపకులు సుందర్,కృష్ణప్రసాద్,బాబూలాల్,రామారావు,వెంక టేశ్వరరావు, విజయలక్ష్మి కృ,నరసింహారావు,రమాదేవి,కిషోర్ బాబు,రాజన్న, సాంబశివరావు, నవీన్ కుమార్,లైబ్రరియన్ శ్రీమతి కవిత,జూనియర్ అసిస్టెంట్ లావణ్య,ఆ ఫీస్ సుబార్డినేట్ సుహాసిని,మరియు విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.




## ఫార్మర్ రిజిస్ట్రీలో తెలంగాణ రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లా ముందంజ

**వ్యవసాయ రంగ అభివృద్ధిలోనూ స్ఫూర్తిదాయకం ఫార్మర్ రిజిస్ట్రీ**

**తో రైతులకు ప్రయోజనాలు**

**ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి**

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ధనసరి పుల్లయ్య**

కామేపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:

ఫార్మర్ రిజిస్ట్రీ లో తెలంగాణ రాష్ట్రంలోనేఖమ్మం జిల్లా ముందంజలో ఉందని జి ల్లా వ్యవసాయ శాఖ అధికారి ధనసరి పుల్లయ్య అన్నారు.కామేపల్లి రైతు వేదిక లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియపై శుక్రవారం నిర్వహించిన రైతుల అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.వ్యవసాయ రంగ అభివృద్ధిలోనూ జిల్లా అగ్రభాగాన నిలిచిందని స్పష్టం చేశారు.ఫార్మర్ రిజిస్ట్రీ తో రైతులకు అనేక ప్రయో జనాలు కలుగుతాయి అన్నారు.ఈ నేప థ్యంలో ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని కోరారు.ఫార్మ ర్ రిజిస్ట్రీపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కోరారు.జిల్లాలో 3,40,072 మంది పట్టాదారు రైతులు ఉన్నారని వారిలో ఇప్పటివరకు 2,11,044 మంది మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించు కున్నారని తెలిపారు.ఇంకనూ 1,29,020 మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించు కోవలసి ఉన్నదని తెలిపారు.జిల్లాలో 62 శాతం ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ పూర్తయిం దని వెల్లడించారు.తొలుత కామేపల్లి రైతు వేదిక లో రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారులు ఆన్లైన్లో నమోదు చేస్తున్న ఫా ర్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను ఆయన పరిశీలిం చారు.వ్యవసాయ విస్తరణ అధికారులు ఆన్లైన్ నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు.ఫార్మర్ రిజిస్ట్రీ వలన లభించే ప్రయోజనాలను వివరిం చారు.కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే పథకాలు లబ్ది పొందాలంటే " ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్లో" 11 అంకెల రైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరి.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సూచన మేరకు భూభారతి పోర్టల్ లో భూమి ఉన్న ప్రతి రైతు వారి ఆధార్ కా ర్డు, పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ లిం క్ అయిన ఫోనుతో మీ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణాధికారులను సంప్ర దించి ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ లో రైతు గుర్తింపు సంఖ్య (ఫార్మర్ ఐడెంటిటీ నెంబర్ )కొరకు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.కేంద్ర ప్రభుత్వ పథకాలు పీఎం కిసాన్, ప్రధానమంత్రి ఫసల్ బీమా, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, భారత ఆహార భద్రత మిషన్ ఇలాంటి మరెన్నో పథకాలు రైతులకు అందాలంటే రైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరని అన్నా రు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి,కామేపల్లి క్ల స్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి పి. వేదిత,రైతులు దీవెల రంగయ్య, నాగేష్,జరపల బాల్య,జరపల ఊద్య,బాలాజీ, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.



## జోగ్గూడెం నర్సరీలో బ్యాగ్ ఫిల్లింగ్ పనులను ప్రారంభించిన సర్పంచ్, ఉప సర్పంచ్

కామేపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామంలో ఈజీఎస్ నర్సరీలో బ్యాగ్ ఫిల్లింగ్ పనుల ను సర్పంచ్ భూక్య సైదమ్మ లక్ష్మణ్, ఉప సర్పంచ్ జరపల అనిత గణేష్, ఏపీవో అద్దంకి శ్రీరాణి, పంచాయతీ కార్యదర్శి వత్స వాయి రవికుమార్,ఈసీ దామాల వెంకటేశ్వర్లు శుక్రవారం ప్రారంభించారు. ఈ



సందర్భంగా మొక్కల పెంపకం,బ్యాగ్ ఫిలింగ్ పనులపై ఏపీవో అవగాహన క ల్పించారు.నర్సరీలో ప్రభుత్వం నిర్దేశించిన మొక్కలను బాధ్యతగా పెంచి వాటిని సంరక్షి స్తామని తద్వారా పంచాయతీలో పచ్చదనాన్ని పెంపొందించి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తా మని సర్పంచ్ సైదమ్మ,ఉప సర్పంచ్ అనిత ఈ సందర్భంగా స్పష్టం చేశారు.పంచాయతీలో పచ్చదనానికి అధిక ప్రా ధాన్యతను ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ కుమార్,ఫీల్డ్ అసిస్టెంట్ చంద్యా, గ్రామ పెద్దలు జర్పల పుల్ సింగ్ నాయక్,ఉదయ్,గ్రామ పంచాయతీ సిబ్బంది జర్ప ల హేమ్లా, తిలక్, బాలాజీ,మేట్ జె.చరణ్ రాజ్, వనసేవక్ బద్రి,గ్రామ పెద్దలు పాల్గొ న్నారు.

## మద్దులపల్లి లో గోపాలమిత్ర పశువైద్య శిబిరం

**విజయవంతం గర్భకోశ వ్యాధులు ఉన్న పశువులకు**

**చికిత్స రైతులకు మందులు పంపిణీ**

కామేపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామం లో జిల్లా పశు గణాభివృద్ధి



సంస్థ ఖమ్మం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన గో పాలమిత్ర పశువైద్య శిబిరం విజయవం తం అయింది.ముచ్చర్ల పశువైద్యాధికారి డాక్టర్ గోపికృష్ణ సారథ్యంలో సిబ్బంది ఈ సందర్భంగా చూడు కట్టని,ఎదకు రాని, గర్భకోశ వ్యాధులు ఉన్న పశువులకు చికి త్స నిర్వహించారు.వాటికి అవసరమైన మందులను రైతులకు స్థానిక సర్పంచ్‌పడిగ నాగమణి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పడి గ నాగమణి,గోపాల మిత్ర సూపర్వైజర్ వెంకటేష్,గోపాలమిత్ర మల్లయ్య, రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**యువ కెరటం, తెలుగుజాతి ఆశా జ్యోతి లోకేష్ పుచ్చకాయల**

**సత్యనారాయణ, మల్లెంపాటి అప్పారావు భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ**

**చేసిన తెలుగు తమ్ముళ్లు వేడుకలను ప్రారంభించిన కామేపల్లి సర్పంచ్**

**అజ్మీర బుల్లి హరినాయక్**

కామేపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఏపీ సీఎం నారా చంద్రబాబు నా యుడు తనయుడు,మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు.యువ కెరటం,తెలుగు జాతి ఆశా జ్యోతి నారా లోకేష్ జన్మదిన వేడుకలను తెలుగు దేశం లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు సహకా రంతో మండల పార్టీ అధ్యక్షులు పుచ్చకా యల సత్యనారాయణ,అజ్మీర హరినా యక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించా రు.వేడుకలను పురస్కరించుకొని 15 కేజీ ల కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశా రు.కామేపల్లి పంచాయతీ సర్పంచ్ అజ్మీ ర బుల్లి హరి నాయక్ కేక్ కట్ చేసి వేడు కలను ప్రారంభించారు.ఆనందంగా ఒకరి కొకరు స్వీట్లు తినిపించుకున్నారు.అనంత రం ఉత్సాహంగా బాణచంచాలు కాల్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మం డల పార్టీ అధ్యక్షులు పుచ్చకాయల సత్య నారాయణ పాల్గొని మాట్లాడుతూ నారా లోకేష్ యువ కెరటం, తెలుగుజాతి ఆశా జ్యోతి అని అన్నారు.పండుగ వాతావర ణంలో నిర్వహించిన ఈ వేడుకలలో ప్రధా న కార్యదర్శి ఎల్లంకి నవీన్,పుచ్చకాయల రామకృష్ణ, వీరారెడ్డి, బత్తుల నరసింహారా వు,కొమ్మినేని సత్యనారాయణ,గ్రామ శాఖ అధ్యక్షులు,వార్డు మెంబర్ దేవేండ్ల రాం బాబు,తెలుగు యువత మండల నాయ కులు దమ్మాలపాటి వెంకటేష్,గ్రామ నా యకులు గొర్రెపాటి రామయ్య,గొర్రె నాగ తదితరులు పాల్గొన్నారు.



## గుండె సంబంధిత జబ్బులను నిర్లక్ష్యం చేయరాదు

– ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ పేర్ల హర్ష తేజ

– విశ్రాంత పోలీసు అధికారులకు ఉచిత గుండె వైద్య శిబిరం

ఖమ్మం వైద్య విభాగం, జనవరి 23(ప్రభాతవార్త):





గుండె సంబంధిత జబ్బులను నిరక్ష్యం చేయరాదని, సత్వర చికిత్స చేయించుకుంటే మరణాలను జయించవచ్చుని, ఇటీవల విశ్రాంత ఎస్సై జయకర్ బాబు గుండెపోటుతో మరణించిన సంఘటన ఇందుకు ఉదాహరణ అని గుండె వైద్య నిపుణులు డా. పేర్ల హర్ష తేజ అన్నారు. విశ్రాంత పోలీసు అధికారుల సంఘం ఆధ్వర్యంలో స్తంభాద్రి ఆసుపత్రిలో శుక్రవారం గుండె సంబంధిత ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.రాధాకృష్ణమూర్తి రుద్ర వెంకటనారాయణలు మాట్లాడుతూ గుండె సంబంధిత ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడంవల్ల ఇప్పటివరకు ముగ్గురు విశ్రాంత పోలీసు అధికారులకు బైపాస్ సర్జరీ చేయించడం జరిగిందని వారు ఆకస్మిక మృత్యువు నుంచి బయటపడినారని అందుకు సహకరించిన డాక్టర్ పేర్ల హర్ష తేజకు కృతజ్ఞతలు తెలిపి ఆయనకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అదనపు ఎస్పి ఎస్ వి ప్రతాపరెడ్డి, టి.చక్రధర్ రావు, అప్పారావు బాబురావు, దామోదర్ రావు, సైదయ్య, సోలమన్ రాజు పాల్గొన్నారు.

## మహిళా బార్ రూమ్‌కి లక్ష రూపాయలు విరాళం చేసిన మందడపు దివ్య

ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:



శుక్రువారంస్థానిక ఖమ్మం జిల్లా కోర్ట్ ఆవరణలో ప్రస్తుతం ఉన్న మహిళా బార్ రూమ్ కి అనుసంధానంగా న్యాయవాదుల సొంత వ్యయంతో, హైకోర్ట్ వారి అనుమతితో నిర్మిస్తున్న అదనపు మహిళా బార్ రూమ్ కు స్థానిక న్యాయవాది కుమారి మందడపు దివ్య తన తల్లిగారైన శ్రీమతి మందడపు ధనలక్ష్మి జ్ఞాపకార్ధం ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వర రావు ని కలిసి ఈ మొత్తాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి గద్దల దిలీప్ కుమార్, కార్యవర్గ సభ్యులు సీనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు దివ్వను న్యాయవాదులు ప్రసంసించారు.

## శతాబ్ది స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలకు సిపిఐ పునరంకితం

– మున్సిపల్ ఎన్నికల్లో కలిసొచ్చే పార్టీలతో సిపిఐ పొత్తు

– ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

– కార్పొరేట్ల కోసమే మోది పాలన – హేమంతరావు

ఖమ్మంటౌన్, ప్రభాతవార్త :




సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ పార్టీ శ్రేణుల్లో గొప్ప పోరాట స్ఫూర్తిని నింపిందని, ఆ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజా ఉద్యమాలకు పునరంకితం కావాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. దేశం ప్రస్తుతం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, దేశ సంపద కొద్దిమంది కార్పొరేట్ల చేతుల్లో బంధీగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఖమ్మం పట్టణంలోని గిరిప్రసాద్ భవన్‌లో తోట రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో హేమంతరావు మాట్లాడారు. ఈ నెల 18న శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని తెలిపారు. అదే సమయంలో జాతీయ స్థాయి సమావేశాల్లో ఆమోదించిన తీర్మానాల అమలుకు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. వామపక్షాల పోరాట ఫలితంగా అమల్లోకి వచ్చిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించేందుకు గ్రామస్థాయి నుంచి ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని హేమంతరావు స్పష్టం చేశారు. త్వరలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కలిసొచ్చే పార్టీలతో కలిసి పనిచేస్తామని, తమ బలానికి అనుగుణంగా పోటీ చేస్తామని తెలిపారు. ఈ విషయంలో పార్టీ స్థాయిలో సమావేశాలు నిర్వహించి తగు నిర్ణయాలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని రాజకీయ పార్టీలు తమను సంప్రదిస్తున్నాయని, స్థానిక పరిస్థితులు, బలాబలాలను బట్టి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. ఫిబ్రవరి 12న జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పార్టీ యంత్రాంగమంతా ప్రచారంలో పాల్గొనాలని హేమంతరావు పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని కోరారు. మోడీ పాలన దేశ ప్రజల కోసం కాకుండా కార్పొరేట్ల కోసమే కొనసాగుతోందని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డితో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు. శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభ, ప్రదర్శనలతో పాటు అనుబంధ కార్యక్రమాలను జయప్రదం చేసిన నాయకులు, కార్యకర్తలకు సమావేశం ధన్యవాదాలు తెలిపింది.

## ఖమ్మంలో ఘనంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

ఖమ్మం అర్బన్, జనవరి 23(ప్రభాతవార్త):



తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ అన్న ఎన్టీఆర్ మనవడు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి దంపతుల కుమారుడు ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలు ఖమ్మం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయం వద్ద గల రామాలయంలో లోకేష్ బాబు పేరు మీద అర్చన చేయించి పూజలు నిర్వహించారు. అనంతరం కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అభిమానుల మధ్యన లోకేష్ కు ఘనంగా కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచారు. కార్యక్రమానికి వచ్చిన నారా నందమూరి అభిమానులకు టిడిపి నాయకులకు కార్యకర్తలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ తెలుగుదేశంపార్టీ రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, హడ్ హక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్, గుత్తా సీతయ్య, నాయకులు వనమా వాసు, మందడపు సుధాకర్, మంద వెంకట నారాయణ, నల్లమల శ్రీనివాస్, మీగడ రామారావు, పెనుగొండ ఉపేందర్, రాజేశ్వరి, తాడిశెట్టి స్వాతి, కామ అనిత, లావణ్య, ఝాన్సీ, మందపల్లి కోటేశ్వరరావు, కూచిపూడి జై, కన్నేటి పృధ్వీ, నున్నా నవీన్, గుండెపిన్నీ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొని యువ నేత నారా లోకేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రణాళికంగా విద్యను అభ్యసించాలి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు తల్లిదండ్రులతో సమావేశం దుమ్ముగూడెం . ప్రభాతవార్త విద్యార్థులు ఒక ప్రణాళికంగా విద్యను అభ్యసిస్తే వచ్చే పరీక్షల్లో ఉత్తమమైన ఫలితాలు సాధించవచ్చని దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి అన్నారు కళాశాలలో విద్యార్థులు తల్లిదండ్రులు అధ్యాపకులతో ఒక సమావేశాన్ని నిర్వహించారు ఇంటర్ విద్య శాఖ కమిషనర్ కృష్ణ ఆదిత్య మేరకు ఈ సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరు అవ్వాలని వచ్చే పరీక్షలకు ఇప్పటినుండే ఒక ప్రణాళికంగా సిద్ధంగా ఉండాలన్నారు ఈ సందర్భంగా గతంలో చదివిన పూర్వ విద్యార్థులు తల్లిదండ్రులను సన్మానించారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పలువురు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా బ్రిలియంట్‌లో సామూహిక అక్షరాభ్యాస వేడుకలు

**సారపాక, ప్రభాత వార్త:** సారపాక లోని స్థానిక బ్రిలియంట్ విద్యాసంస్థల నందు సామూహిక అక్షరాభ్యాస వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బి.ఎన్.ఆర్ స్వర్ణకుమారి దంపతులు వసంత పంచమి ని పురస్కరించుకొని సరస్వతి అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉన్న సరస్వతి అమ్మవారికి వేద పండితుల సమక్షంలో అభిషేక అర్చనలు నిర్వహించి పట్టువస్త్రాలను సమర్పించి అమ్మవారిని పూలతో అలంకరించారు. ఈ అక్షరాభ్యాస కార్యక్రమానికి పరిసర ప్రాంతాల నుండి దాదాపు 36 మంది దంపతులు తన చిన్నారులతో పూజలో పాల్గొన్నారు అనంతరం బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ చిన్నారులకు అక్షరాభ్యాసాన్ని గావించారు అక్షరాభ్యాసం చేయించుకున్నటువంటి మహిళలకు బ్రిలియంట్ యాజమాన్యం వారు కుంకుమ తాంబూలాలను అందించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది పైగా భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ సందర్భంగా డాక్టర్ బి.ఎన్.ఆర్ మాట్లాడుతూ వాగ్దేవి అయిన సరస్వతి మాత పుట్టినరోజును ఇంత ఘనంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉంది పిల్లలపైఆ సరస్వతీమాత కృపా కరుణ ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల యాజమాన్యం, తల్లిదండ్రులు చిన్నారులు, భక్తులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## తరతరాల అణచివేతను, పేదరికంని కూకటి వేళ్ళతో లేపగలిగే శక్తి విద్యకు మాత్రమే

- ఇన్చార్జి ప్రిన్సిపాల్ సత్యేంద్ర కుమార్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

తరతరాల అనిచివేత ను, పేదరికాన్ని కూకటివేళ్లతో లేపగలిగే శక్తి విద్యకు మాత్రమే ఉంటుందని ఇన్చార్జి ప్రిన్సిపల్ సత్యేంద్ర కుమార్ అన్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంచార్జి ప్రిన్సిపాల్ అధ్యక్షతన శుక్రవారం తల్లిదండ్రుల తో సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు, క్రమశిక్షణ, విలువల సమాహారమే విద్య అని, చదువు వలన జీవితాన్ని నడిపించగలిగిన నాలెడ్జ్, క్రమశిక్షణ వలన సంస్కారం, విలువల వలన మానవత్వం పరిమలించగలదని అన్నారు. సమాజం లోని మూఢనమ్మకాలను, తార తమ్యాలను విద్యమాత్రమే రూపుమాపగలదని అన్నారు. విద్యలోఉపాధ్యాయులు మార్గదర్శకులు, తల్లిదండ్రులు ప్రోత్సహకులు, విద్యార్థులు శ్రద్ధతో కృషి చేసే సాధకులు అని గుర్తు చేస్తారు. ఉదాహరణగా, ఒక రైతు పొలంలో విత్తనాలు వేసినట్లయితే విత్తనం ఉన్న సూర్య కాంతి లేకపోతే మొలకెత్తదు, నీరు లేకపోతే మొక్క పెరగదు, రైతు శ్రద్ధ లేకపోతే పంట రాదు. అలాగే విద్యార్థి కృషి విత్తనం, ఉపాధ్యాయులు బోధన సూర్యకాంతి, తల్లిదండ్రుల సహకారం నీరు. ఈ మూడు శక్తులు సమన్వయం తో పనిచేస్తే విద్యార్థికి సంపూర్ణ విద్యను అందించగలం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో అధ్యాపక బృందం, అధ్యాపకే తర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ





దుమ్ముగూడెం ప్రభాతవార్త: జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని పలు పాఠశాలలో ఓటర్ ప్రతిజ్ఞను విద్యార్థులతో చేయించారు మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో ఉన్న సూది రెడ్డి నాగిరెడ్డి ఆది లక్ష్మమ్మ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులు ఓటర్ ప్రతిజ్ఞ చేశారు అలాగే నారాయణరావుపేట ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు ఓటరు ప్రతిజ్ఞను చేశారు మండలంలోని వివిధ పాఠశాలల చదువుతున్న విద్యార్థులకు ఓటు యొక్క విలువను ఉపాధ్యాయులు తెలిపారు మండల పరిధిలోని పర్ణశాల దంతెనం పలు గ్రామ పంచాయతీ కార్యాలయాలవద్ద ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువురు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సర్పంచులు కార్యదర్శులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాకర్లలో సీఎం కప్ పాఠశాలల క్రీడా పోటీలు నిర్వహణ



జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 23 :

మండల పరిధిలోని కాకర్ల గ్రామంలో సీఎం కప్ పాఠశాలల క్రీడా పోటీల్లో భాగంగా మూడవ రోజు జూలూరుపాడు క్లస్టర్ స్థాయిలో వ్యవసాయ రైతు వేదిక వేదిక ప్రాంగణంలో వాలీబాల్ పోటీలను శుక్రవారం నిర్వహించారు. కస్టర్ స్థాయిలో నిర్వహించిన పాఠశాలల క్రీడా పోటీలకు దాదాపు 40 మందికి పైగా క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామపంచాయతీ సర్పంచ్ బానోతు బుల్లి, ఉప సర్పంచ్ రాచబండి కోటేశ్వరరావు హాజరయ్యారు. వీరితోపాటు ఎంఈఓ జుంకీలాల్, ఎంపీవో తులసిరాం, పీఈటి యుగేంద్ర, కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్, జిడుగు రాఘవ, చెరుకుమల్లి నవీన్ కుమార్, పాతర్లపాటి వెంకయ్య, బానోతు దశరథ్, బానోతు శ్రీను, రాధాకృష్ణ, లాలయ్య, రాజేశేఖర్, కొండలరావు, కంపసాటి వెంకటనారాయణ, ముక్తేశ్వరరావు, రాము, రమేష్, త్రినేష్, వెంకటేష్, వెంకట కృష్ణ, నాగరాజు, రాము యువకులు పాల్గొన్నారు.

## విద్యాభ్యాసానికి శుభారంభం..

### - ములకలపల్లి శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో వైభవంగా అక్షరాభ్యాస మహోత్సవం



ములకలపల్లి, జనవరి 23 ప్రభాతవార్త :

విద్యకు అధిదేవత అయిన సరస్వతి దేవి జన్మదినం వసంత పంచమిని పురస్కరించుకొని ములకలపల్లి మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చారణల మధ్య చిన్నారులకు విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టారు.కార్యక్రమంలో భాగంగా సురేష్ పండితులు సరస్వతి మాత హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. పిల్లలు విద్యారంగంలో రాణించాలని, జ్ఞానవంతులుగా ఎదగాలని ఆకాంక్షి స్తూ పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు భక్తిశ్రద్ధలతో హోమంలో పాల్గొన్నారు.ఈ అక్షరాభ్యాస కార్యక్రమానికి ములకలపల్లి పరిసర ప్రాంతాల నుంచి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అంగన్‌వాడీ కేంద్రాల నుంచి వచ్చిన చిన్నారులు పలకా-బలపం పట్టుకుని ఓంకార నాదాన్ని రాయడంతో పాఠశాల ప్రాంగణం కోలాహలంగా మారింది.ఈ సందర్భంగా పాఠశాల కమిటీ బాధ్యులు మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలతో కూడిన విలువల విద్యను అందించడమే శిశు మందిర్ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షులు నరసింహారావు, కార్యదర్శి తాండ్ర ప్రభాకర్ రావు, కోశాధికారి గాడి తిరుపతి రెడ్డి, కమిటీ సభ్యులు పువ్వాలా శ్రీనివాస్, ప్రధానాచార్యులు మడకం కమల కుమారి ఆచార్యులు కళ్యాణి, శ్రేయ, అంజలి, సంధ్య, కృష్ణకుమారి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాధపురంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు



ములకలపల్లి, జనవరి 23 ప్రభాతవార్త :

ములకలపల్లి మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.గ్రామ సెంటర్‌లోని పార్టీ దిమ్మ వద్ద నాయకులు, కార్యకర్తలు లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. లోకేష్ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, రాష్ట్ర అభివృద్ధిలో ఆయన కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షిస్తూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోమల దుర్గాప్రసాద్, బజ్జూరి వెంకటేశ్వరావు, తోట పవన్, కనకం వెంకటేశ్వర్లు,కీసరి శీను, లగడపాటి భాస్కర్, మధు, సుమన్, బట్టు శంకర్, కంటే రామకృష్ణ, కందుకూరి వెంకటేశ్వర్లు, కంటే శేషు, కనకం ముత్తయ్య, పలగాని వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

### - కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

### - ఎమ్మార్సీ భవనం, సిసి రోడ్లు నిర్మాణాలను ప్రారంభించిన జారే



అన్నపురెడ్డిపల్లి, జనవరి 23, ప్రభాతవార్త:

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో అశ్వరావుపేట నియోజకవర్గం శాసనసభ్యుడు జారే ఆదినారాయణ.శుక్రవారం పర్యటించారు.పలు ప్రభుత్వ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.ప్రభుత్వ వ్యయం 31 లక్షలు రూపాయలతో నిర్మించిన అన్నపురెడ్డిపల్లి మండల విద్య వనరుల కేంద్రంను ప్రారంభించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో 15 లక్షలు రూపాయలతో నిర్మించబోయే సైన్స్ ల్యాబ్‌కు శంకుస్థాపన చేశారు.11 లక్షలు 30 వేలు రూపాయలు వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు.తెలంగాణా ట్రైబల్ వెల్ఫేర్ బాలికల కళాశాల్లో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కళాశాల పరిరక్షణతో విద్యార్థినిల భద్రతకు కాంపౌండ్ వాల్ నిర్మాణం అవసరమని పేర్కొన్నారు. రైతు వేదికలో 8 లక్షలు 20 వేలు రూపాయలు విలువైన వ్యవసాయ పనిముట్లను రైతులకు పంపిణీ చేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను సంబంధిత లబ్ధిదారులకు అందజేశారు.పెంట్లం గ్రామంలోని గ్రావెల్ రోడ్ల పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులున్నారు.

## ఆసుపత్రిని సందర్శించిన జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మధు వరుణ్

జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 23:



స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ ( ఎన్ సి డి ) ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మధు వరుణ్ శుక్రవారం సందర్శించారు. ఎన్ సి డి ప్రోగ్రాంలో భాగంగా దీర్ఘకాలికంగా ఉండే వ్యాధుల నివారణ మరియు నియంత్రణ కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాల గురించి స్థానిక వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లును వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంలు, ఆశాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఎన్ సి డి ప్రోగ్రాం గురించి వివరించారు. అనంతరం జూలూరుపాడు ఎస్సీ కాలనీలో వైద్య సిబ్బంది చేపడుతున్న డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. పడమట నరసాపురం గ్రామంలో గత మూడు రోజులుగా జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా పీహెచ్సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. శిబిరం ద్వారా జాతరకు వచ్చిన భక్తులకు అందుతున్న వైద్య సేవలు గురించి ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లుతో పాటు ఆర్ బి ఎస్ కె వైద్యాధికారి డాక్టర్ మనోజ్, హెల్త్ సూపర్వైజర్ రత్న కుమార్, ఏఎన్ఎంలు, ఆశాలు ఉన్నారు.

## పాఠశాల భద్రతపై విద్యార్థుల ఆందోళన..

### - ప్రహరీ గోడ నిర్మించాలని సర్పంచ్‌కు వినతి

ములకలపల్లి, జనవరి 23 ప్రభాతవార్త :



ములకలపల్లి మండలం పొగళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించి, పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించాలని కోరుతూ నెహ్రూ బాలసభ సభ్యులు శుక్రవారం స్థానిక సర్పంచ్ మడకం రవికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో ప్రహరీ గోడ లేకపోవడంతో ఆకతాయిలు స్వేచ్ఛగా లోపలికి వస్తూ ఆవరణను అపరిశుభ్రం చేస్తున్నారని, ఇది భద్రతకు ముప్పుగా మారిందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వర్షాకాలంలో వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాక్టర్లు పాఠశాల మైదానం గుండా వెళ్లడం వల్ల ఆటస్థలం పూర్తిగా ధ్వంసం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా పాఠశాల మైదానం మధ్యలో వ్యవసాయ విద్యుత్ స్తంభం ఉండటం వల్ల విద్యార్థులు ఆటలు ఆడుకునే సమయంలో ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఉందని తెలిపారు. అలాగే పాఠశాలలో నిర్మించిన మరుగుదొడ్లు వినియోగంలో లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.విద్యార్థుల వినతికి స్పందించిన సర్పంచ్ మడకం రవి, పాఠశాల సమస్యలను తక్షణమే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల భద్రత, చదువు కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## అతిథి అధ్యాపకులకు దరఖాస్తు ఆహ్వానం

లక్షీ మ్మదేవిపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:

స్థానిక రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులకు తాత్కాలిక ప్రతిపాదిక నియామకం చేపట్టేందుకు గాను అతిథి అధ్యాపకుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి. పద్మ ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఖాళీగా ఉన్న కంప్యూటర్ పోస్ట్ కు(1) సంబంధించి అతిథి అధ్యాపకుల నియామకం కోసం అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పీజీ లో 55 శాతం మార్కులు ఎస్టీ, ఎస్సీ దివ్యాంగులు 50 మార్కులు కలిగి ఉండాలని నెట్, సెట్, పీహెచ్డీ అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు, ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ పూర్తి బయోడేటా తో పాటు జిరాక్స్ సర్టిఫికెట్స్ ను జతచేసిన అప్లికేషన్స్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారము సాయంత్రము 4 గంటలకు సమర్పించగలరని తెలిపారు.

# ఐఎంఏలో విజ్ఞాన సదస్సు

**- పాల్గొన్న ఆలిండియా జనరల్ సెక్రటరీ భీమిశెట్టి మార్కండేయులు**

**కొత్తగూడెం టౌన్, జనవరి 23 ప్రభాతవార్త:**

స్థానిక కొత్తగూడెం ఐఎంఏ హాల్లో భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య(లియాఫి) విజ్ఞాన సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆలిండియా జనరల్ సెక్రటరీ భీమిశెట్టి మార్కండేయులు, పుసులూరి రమేష్ బాబు, ఉపాధ్యక్షులు లియాఫి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భీమిశెట్టి మార్కండేయులు మాట్లాడుతూ... భారతీయ జీవిత భీమా సంస్థ 1 సెప్టెంబర్, 1956 న ఆవిర్భావించి దేశంలోనే అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థలలో ఒకటిగా ఉండి పాలసీదారులకు మెరుగైన సేవలందిస్తూ సుమారు 43 లక్షల కోట్ల జీవిత నిధిని కలిగి ఉన్న ఏకైక భీమా రంగ సంస్థ ఎల్ఐసి మాత్రమే అని గర్వంగా చెప్పుకోవచ్చు అని అన్నారు. ఇటువంటి సంస్థ లో 13 లక్షల మంది ఏజెంట్ల తో ఎల్ఐసీ పటిష్టమై ఉందన్నారు. అక్టోబర్ 2 1964న భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య గా (లియాఫి) ఆవిర్భావించి దేశంలోనే లక్షలాది మంది ఏజెంట్లతో విస్తరించి అటు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఏకైక స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన యూనియన్ లియాఫి మాత్రమేనని గర్వంగా చెప్పుకోవచ్చును . ఏజెంట్ల సమస్యల పట్ల పరిష్కార దిశగా పోరాడి సాధించుకునే ఏకైక యూనియన్ మన సమాఖ్య మాత్రమేనని అన్నారు. దేశంలోని 8 జోన్లలో విస్తరించి ముఖ్యంగా మన బోన్ లో 11 డివిజన్లో




పటిష్టవంతమైన న్యాయపత్వాన్ని లియాఫి కలిగి ఉన్నదన్నారు. జాతీయ నాయకత్వం గళ మెత్తటం వలన ఎవరూ ఊహించని విధంగా పాలసీలపై జీఎస్టీ రద్దు సాధించుకోవడం జరిగింది. మిగతా సమస్యలపై యాజమాన్యం ఆలోచనలో పడడం మన ఏజెంట్లకు శుభ పరిణామాలు అని అన్నారు. సమస్యలపై ఏజెంట్లు ఐక్యంగా ఉండి పోరాడినప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయని, అందుకే అందరం కలిసికట్టుగా ఉండవలసిన పరిస్థితిలు ఆసన్నమైనవిని, అలాగే మన సమస్యలు పరిష్కారం కొరకు నిరంతరం తమ సంఘము పోరాటం చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలూరు సత్యనారాయణ, కన్వీనర్ రెహమాన్, కో కన్వీనర్ పెద్దిరెడ్డి. గోపికృష్ణ, ధారా రమేష్, మాదాస శ్రీనివాస్ ,ఆకుల. వీరస్వామి మిడతనపల్లి .శ్రీనివాస్ శివనాదుల. జగన్, కొత్తగూడెం ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ సుమన్ ,అసిస్టెంట్ మేనేజర్ శైలజ రెడ్డి, ఆఫీస్ స్టాఫ్, ఎల్ఐసి ఏజెంట్లు పాల్గొన్నారు.

# ఎంపీ ని కలిసిన రాజేష్ నాయక్

**కొత్తగూడెం టౌన్, జనవరి 23 ప్రభాతవార్త:**

రాజ్యసభ సభ్యురాలు, మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరిని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన పసుపులేటి వీరబాబు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందించారు. ప్ర భ ు త్వం చేసిన జి.ఓ. ట్రైబల్ వెల్ఫేర్ జి .ఓ .ఎం ఎస్ .నం .18, తేది: 1607 2024, ట్రైబల్ అడ్వైజర్ కమిటీ ద్వారాగా ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వం తక్షణమే బైబల్ అడ్వైజర్ కమిటి తీర్మానం చేసి 100 శాతం రిజర్వేషన్లు



అనులు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో నోటిఫికేషన్ ప్రకటనలో, ఆర్టికల్ 244(1) అనుసరించి ఏజెన్సీ ప్రాంతంలో 100 శాతం ఉద్యోగాలను స్థానిక గిరిజన అభ్యర్థులతోనే భర్తీ. చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిన నేపథ్యంలో ఏజెన్సీ డిఎస్సీ , జనరల్ డిఎస్సీ రెండు రకాల నోటిఫికేషన్ ప్రకటించాలని అన్నారు.

# ప్రజాశాంతి భద్రతలకు ముప్పు వాటిల్లకుండా నిషేధాజ్ఞలు జారీ

**లక్షీ ్మదేవిపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్షీ ్మదేవిపల్లి మండల పరిధిలోని రెగళ్ల గ్రామం, చతకొండ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ప్రజా శాంతి భద్రతలకు ముప్పు వాటిల్లే పరిస్థితులు ఏర్పడుతున్న నేపథ్యంలో, లక్షీ ్మదేవిపల్లి మండల కార్యనిర్వాహక మేజిస్ట్రేట్ , తహసీల్దార్ జి. శిరీష సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ ప్రకారం నిషేధాజ్ఞలు జారీ చేసినట్లు తెలిపారు. రెగళ్ల గ్రామానికి సమీపంలోని ఉన్న రైల్వే లైన్ ప్రాంతం (సర్వే నంబర్లు 17, 50) చతకొండ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉండగా, అనుమతి లేకుండా మతపరమైన సమావేశాలు నిర్వహించేందుకు కొన్ని సంఘాలు ప్రయత్నాలు చేస్తున్నట్లు పోలీసు అధికారులు నివేదించారు. ఈ నేపథ్యంలో బంజారా, కోయా వర్గాల మధ్య ఉద్రిక్తతలు తలెత్తే అవకాశముందని, ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగే పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో రెగళ్ల గ్రామం మరియు చతకొండ (వి) పరిధిలోని సర్వే నంబర్లు 17, 50 ప్రాంతాల్లో నిషేధాజ్ఞలు అమలు చేయాలని నిర్ణయించబడింది.



**- నిషేధాజ్ఞల ముఖ్యాంశాలు:**

నలుగురికి మించి ప్రజలు గుమికూడరాదు కర్రలు, కత్తులు, ఇతర ప్రమాదకర ఆయుధాలు మోసుకెళ్లడం నిషేధం. ప్రజా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఏ చర్యకైనా అనుమతి లేదు. ఈ నిషేధాజ్ఞలు 2401 2026 నుండి తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు అమల్లో ఉంటాయి. నిబంధనల అమలును పోలీస్ శాఖ ద్వారా కఠినంగా అమలు చేయబడుతుంది. ప్రజలు సహకరించి శాంతి భద్రతలను కాపాడాలని జిల్లా యంత్రాంగం విజ్ఞప్తి చేస్తోంది.

# అనుబోస్‌లో డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్, కౌంటింగ్ కేంద్రాలు...

**- ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

**కొత్తగూడెం, జనవరి 23 ప్రభాతవార్త:**

రానున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా పాల్వంచ పట్టణంలో ఉన్న అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు కోసం ఎంపిక చేసిన గదులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు అనుగుణంగా గదుల ఏర్పాటు, స్థల వినియోగం, అంతర్గత ఏర్పాట్లు, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై సంబంధిత అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రతి విభాగానికి కేటాయించే గదులను స్పష్టంగా గుర్తించి, నిర్వహణలో ఎలాంటి




అవాంతరాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ ప్రక్రియలు క్రమబద్ధంగా జరిగేలా స్థల ఏర్పాట్లు ఉండాలని, కౌంటింగ్ నిర్వహణకు అనువైన విధంగా సరిపడ స్థలం, వెలుతురు, గాలి ప్రసరణ కల్పించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ సుజాత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శేషగిరిభవన్‌లో పివికే5 ఇంక్లైన్ పిట్ కమిటీ సమావేశం

**కొత్తగూడెం టౌన్, జనవరి 23 ప్రభాతవార్త:**



స్థానిక శేషగిరిభవన్ లో పివికే5 ఇంక్లైన్ పిట్ కమిటీ సమావేశం శుక్రవారం రాత్రి జరిగింది. ఈ సమావేశం లో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... సీపీఐ పార్టీ మద్దతుతో ఏఐటీయూసీ కార్మికుల కొరకు అనేక పోరాటాలు చేసిందని అనాటి నుంచి నేటి వరకు కార్మికుల హక్కుల కోసం కోట్లాడుతూ కార్మికుల ప్రయోజనాలు కాపాడుతున్నామని తెలిపారు. మెడికల్ బోర్డు కొరకు అసెంబ్లీ సాక్షి గా ప్రభుత్వాన్ని నిలదీసి అడిగానని కార్మికుల సొంతింటి కలను నిజం చేయడానికి ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తున్నాని సింగరేణి కార్మికుల ఇన్కమ్ ట్యాక్స్ పేర్బ్ యాజమాన్యమే భరించాలని ఒత్తిడి తీసుకొస్తున్నమాని కార్మిక వర్గ పోరాటాలు చేసి దానిని మనం సాధించాలని సమావేశం లో కార్మికులకు పిలుపునిచ్చారు. సింగరేణిలో ఏటికేడు పెర్మనెంట్ కార్మికులను తగ్గిస్తూ నూతన ఉద్యోగాలు కల్పించకుండా అవుట్సోర్సింగ్ చేస్తున్నారని దీనిని కచ్చితంగా అడ్డుకుని తీరుతామని అన్నారు.కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా వారి శ్రమను దోపిడీ చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల రాబోయే రోజుల్లో సింగరేణి సంస్థ తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి పోనున్నందని కావున సంస్థ భవిష్యత్తు కోసం ఎర్రజెండా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగే పోరాటాలకు ముందుండాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్, కేంద్రఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, సహాయ కార్యదర్శి గట్టయ్య,సందేబోయిన శ్రీనివాస్, మధు కృష్ణ,శ్రీనివాస్ కమల్,భుక్య రమేష్, సాయి పవన్, కుమారరావు, వెంకటరమణ, రమేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందిస్తా

**- కళ్యాణ లక్షి ్మషాదిముబారక్ పథకాలు కొండంత అండ**

**- 232 లబ్ధిదారులకు రూ.2.32కోట్ల ఆర్థిక సహాయం**

**- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, జనవరి 23 ప్రభాతవార్త:**

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందిస్తామని, పథకాల అమలులో ఎలాంటి వివక్ష ఉండబోదని, పారదర్శకంగా పథకాలు అమలు చేస్తున్నామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన 232 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 2.32 కోట్ల విలువైన కళ్యాణ లక్షి ్మ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గతంలో ఎన్నడూ లేని విధంగా ఒకే దఫాలో ఇంత పెద్ద సంఖ్యలో లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఆడపిల్ల పెళ్లి చేసేటప్పుడు పేద తల్లిదండ్రులు అప్పుల పాలు కాకుండా ప్రభుత్వం అందిస్తున్న రూ. 1,00,116 ఆర్థిక సాయం కొండంత అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి తాము నిరంతరం కృషి చేస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూసే బాధ్యత తమపై ఉందని స్పష్టం చేశారు. కేవలం ఒక్క రోజులోనే ఐదు మండలాల ప్రజలకు ఇంత భారీ స్థాయిలో నిధులు విడుదల కావడం నియోజకవర్గ చరిత్రలో ఒక రికార్డు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ కమిషనర్ సుజాత, తహసీల్దార్లు పుల్లయ్య, శిరీష, కృష్ణ, కృష్ణప్రసాద్, సిపిఐ నాయకులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, యూసుఫ్, తోట రాజు, మాచర్ల శ్రీనివాస్, పొదిలి శ్రీనివాస్, మూడు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

